సమావేశము – IV
వాల్యూము – II
నెం. 5

వెల : రూ. 19-00
22 మార్చి, 2016
మంగళవారము,
(శక సం. 1937,
చైత్రం – 2)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సభా కార్యక్రమం : | | |
| | అ) ప్రకటన | ... | 17 |
| | ఆ) ప్రత్యేక ప్రస్తావన | ... | 17 |
| | ఇ) వాయిదా తీర్మాన తిరస్కరణ | ... | 18 |
| III. | లఘు చర్చ: | ... | 18 |
| | రాష్ట్రంలో నెలకొన్న అనావృష్టి పరిస్థితుల గురించి. | | |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము - పదవ రోజు)

## మంగళవారం, మార్చి 22, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 1295(61)

**I. ప్రశ్నోత్తరాలు**

**ఉస్మానియా, గాంధీ మరియు నీలోఫర్ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల మెరుగుదల**

ప్రశ్న నెం.1295 (61)

సర్వ శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, సయ్యద్ అమినుల్ హసన్ జాఫ్రీ, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ ఆసుపత్రులలో ప్రస్తుతం ఉన్న రోగులను చూడడానికి తగినన్ని మౌలిక సదుపాయాలు, డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, పడకల సంఖ్య లేని విషయం కూడా వాస్తవమేనా;

ఆ) ఈ ఆసుపత్రులలో చాలా పరికరాలు పనిచేయడం లేని విషయం, అనేక డాక్టరు పదవులు, పారా మెడికల్ సిబ్బంది పదవులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా? అయితే వాటి వివరాలు ఏమిటి;

ఇ) ఈ ఆసుపత్రులలో రోగులకు ప్రాథమిక వైద్య సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( డా. సి. లక్ష్మా రెడ్డి):- అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఈ ఆసుపత్రులలో 126 డాక్టరు పదవులు, 318 పారా మెడికల్ పదవులు ఖాళీగా ఉన్నాయి.

ఇ) రోగులకు మౌలిక సదుపాయాలను వైద్య సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంది.

SRI SYED ALTAF HYDER RAZVI (Assembly Constituency): Chairman Sir, this is a very important subject as far as the Government Hospitals in the State are concerned. Sir, whether it is Osmania Hospital, Gandhi Hospital or Neiloufer Hospital, all these hospitals lack the facilities, the medical equipment which is required. Especially in Osmania Hospital, even the diagnosis process is difficult for the patients who come there. We are told that many machines don't work and at times people have to wait altogether for three to four days for just to get an MRI done. This is a very sad state of affairs at these hospitals. It is not just now, I am not talking about now that the Telangana Government has come. It is there over the years. Since decades it is happening.

It is high time we do something about these hospitals because medical care, medical equipment, etc., which are required for good hospital have to be there. What I would like to ask the Hon'ble Health Minister through you Sir, how much budget was allocated for the year 2014-15 for these particular hospitals. During the year 2014-15 nothing has been spent basically on all these Hospitals. I would like to know through you Sir, now that the health care has become so expensive for the poor, they cannot afford to go to the corporate hospitals, even though corporate hospitals have to provide specific number of beds in each hospital for BPL families. But, they don't do that.

So, Government has to come hard on this side also and at the same time try to improve the facilities and the standards in the existing Government Hospitals. It is fine that the Government has come forward to establish state level additional two hospitals in and around the City of Hyderabad and I support the proposal of the Government and I appreciate them.

عثمانیہ دواخانہ کو توڑ کر بنانے کی بات کی گئی۔ کبھی عثمانیہ دواخانہ کو restore نہیں کیا گیا، کبھی بھی properly maintain نہیں کیا گیا۔ اندر جا کر دیکھیں تو اتنی بری حالت ہے کہ اچھا خاصا آدمی بیمار ہو جائے گا۔ آپ اس میں کتنا بجٹ دیں گے اور آپ اس سال کیا کیا کریں گے؟ اور آپ نے جو deficiencies بتائیں ہیں، جو ڈاکٹرس کی کمی ہے، para medical posts vacant ہیں، وہ بھی آپ کو fill کرنا ہے، infrastructure کو ٹھیک کرنا ہے تو آپ یہ تمام چیزیں کیسے کریں گے، اور اس میں کتنا بجٹ دیں گے؟ اور specific time programme ہے آپ یہ کیسے کریں گے یہ میں حکومت سے جاننا چاہتا ہوں، شکریہ۔

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): یہ اچھی بات ہے کہ منسٹر صاحب نے اپنی بات کو admit کیا کہ inadequate facilities ہیں ان سرکاری دواخانوں میں۔ Beds, Doctors and para medical staff کی ضرورت ہے، اس کو جو اعتراف کیا ہے منسٹر صاحب نے، I welcome that. The point is, یہ تین دواخانے جو بنائے گئے ہیں، اس سے ہٹ کر شہر کے جتنے بھی teaching hospitals ہیں، ہر ایک دواخانہ کا bed strength کیا ہے؟ اور staff کا strength کیا ہے؟ اور staff strength کے لئے آپ کے پاس norms کیا ہیں، اور اس طریقے سے ڈاکٹرس کے ساتھ ساتھ آپ کو جو para medical staff کے لئے بھی norms کیا ہیں؟ اور ان norms کے مطابق یہاں پر کتنی کمی ہے؟ اور دوسری چیز یہ ہے کہ جب آپ کو medical equipment ان دواخانوں میں ہیں، ان کے maintenance کے لئے کوئی بھی AMC contract نہیں دیتے ہیں تو ان دواخانوں میں یہ ہو رہا ہے کہ آپ کو medical equipment جو بھی ہے وہ کام نہیں کرتا ہے۔ اس کے بارے میں No Sir بولتے ہیں، میں سمجھتا ہوں کہ وہ اتنا صحیح نہیں ہے۔ اور تیسری چیز یہ ہے کہ 2014-15 and 2015-16 کے بجٹ میں آپ کو عثمانیہ دواخانہ اور گاندھی ہاسپٹل کے لئے 100,100 کروڑ اور نیلوفر ہاسپٹل کے لئے اسی طریقے سے آپ کو پورے teaching hospitals کے لئے حیدرآباد کے تقریباً 650 crores کا allocation کیا گیا تھا۔ اور اس کے اندر میں یہ سمجھتا ہوں کہ صرف نیلوفر ہاسپٹل چھوڑ کر آپ کو گاندھی ہاسپٹل اور عثمانیہ ہاسپٹل کے اندر ایک روپیہ بھی خرچ نہیں کیا گیا۔ ان دو سالوں میں آپ کو 200,200 کروڑ روپے دئے گئے، اس میں ایک بھی پیسہ خرچ نہیں کیا گیا۔ اور تیسری چیز یہ ہے کہ عثمانیہ دواخانہ کی جو heritage building ہے، اس کو گرانے کی بات کی گئی، اس کے بعد اس پر controversy ہوئی، اس کے بعد Intach کی بھی رپورٹ آئی جس میں stability کی clearly بات کی گئی ہے تو میں منسٹر صاحب سے specific assurance چاہتا ہوں کہ آپ heritage building کو کیسے protect کریں گے؟ عثمانیہ دواخانہ 25-26 ایکڑ کا complex ہے، اس کے اندر جو بلڈنگ ہے، یہ بلڈنگ تین ایکڑ کے اوپر بھی نہیں ہے تو آپ کے پاس بہت ساری جگہ خالی ہے یا دوسری جگہ ہے وہاں پر آپ وہاں پر نئے buildings اچھے سے اچھے بنا سکتے ہیں، اور اس کے ساتھ ساتھ آپ اس heritage building کی بھی حفاظت کر سکتے ہیں۔ شکریہ۔

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు - హైదరాబాద్): అధ్యక్షా, Osmania Hospital is one of the reputed hospitals established in the City of Hyderabad. కాలేయ మార్పిడి చికిత్స ఉస్మానియా ఆసుపత్రిలో చేస్తారు. So, we have excellent doctors and very good staff there. ప్రైవేటు ఆసుపత్రులలో కాలేయ మార్పిడి చేయడానికి రూ.40లక్షల నుండి రూ.50లక్షల వరకు ఖర్చవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో కాలేయ మార్పిడి చికిత్స రూ.10లక్షలకే చేస్తారు. ప్రక్క రాష్ట్రమైన కడపకు సంబంధించిన షరీఫ్ అనే వ్యక్తి హైదరాబాద్‌లోని పాత బస్తీలో ఉంటున్నాడు. గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకొచ్చి రూ.10లక్షలతో అతనికి కాలేయ మార్పిడి చికిత్స చేయించి అన్ని రకాలుగా ఆదుకోవడం జరిగింది. వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఉస్మానియా ఆసుపత్రికి మంచి పేరు ఉంది. కానీ, అందులో 1,168 పడకలు ఉన్నప్పటికీ దాదాపు 1600–1700 మంది రోగులకు ట్రీట్‌మెంట్ చేయడం జరుగుతోంది. అందుకు తగ్గట్లుగా ప్రపోర్షనేట్‌గా నర్సింగ్ స్టాఫ్ మాత్రం లేరు. దాంతో రోగులకు చాలా ఇబ్బంది అవుతోంది.

ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క పుట్టిన రోజు సందర్భంగా నేను ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. అక్కడ ఒక నర్స్ ఐదు మంది రోగులను చూడాల్సిన చోట, ఇరవై మంది రోగులను చూడడం జరుగుతోంది. దానివల్ల క్వాలిటీ తగ్గిపోతుంది. ముఖ్యంగా ఐసియులో ఒక నర్స్ ఒక రోగిని చూసుకోవాలి. కానీ, 7–8 మంది రోగులను చూసుకోవలసి వస్తోంది. అలాగే ఉస్మానియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ మల్టీ యాక్టివిటీస్ చేస్తుంటారంట. వాళ్లు సమావేశాలకి వెళ్లాలి, క్లాసెస్ తీసుకోవాలి, ఆపరేషన్స్ చేయాలి, అడ్మినిస్ట్రేషన్ చూసుకోవాలి మళ్లీ ప్రైవేట్‌గా ప్రాక్టీస్ చేసుకోవాలి.

నిమ్స్ ఆసుపత్రిలోనైతే, proportionate administration is different and clinical services are entirely different. అలా కాకుండా ఉస్మానియా ఆసుపత్రిలోని సూపరింటెండెంట్స్ అన్ని పనులు చేయాలంటే తట్టుకోలేక పోతున్నారు. దయచేసి ఆ రెండు విషయాల గురించి ఆలోచన చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ (శాసన సభ నియోజకవర్గం): అధ్యక్షా, 126 డాక్టర్లు, 318 పారా మెడికల్ డాక్టర్ల కొరత ఉందని గౌరవ మంత్రివర్యులు సమర్పించిన సమాధానంలోనే చెప్పారు. ఈ ఖాళీలన్నీ ప్రభుత్వం ఎప్పటివరకు భర్తీ చేస్తుంది? ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ఉంటుందా, ఉండదా అనే విషయంలో తెలంగాణ ప్రజలు అయోమయంలో ఉన్నారు. కొన్ని సార్లు ఉంటుందని, కొన్నిసార్లు ఉండదని, కొన్నిసార్లు కొత్త బ్లాకు నిర్మిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అసలు ప్రభుత్వం ఏమి చేయదలచుకున్నదనే విషయాన్ని హౌజ్‌లో క్లియర్ చేయాలని కోరుతున్నాను.

గత సంవత్సరం రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులకి కేటాయించిన బడ్జెట్ రూ.600కోట్లకు గాను, కేవలం 11శాతం నిధులను మాత్రమే ఖర్చు చేశారు. దీనిద్వారా వైద్యాన్ని ఎంత నిర్లక్ష్యం చేశారో తెలుస్తుంది. గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌లో ఖర్చు కానటువంటి నిధులను ఈ సంవత్సరానికి ఏమైనా క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నారా? ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌లో ఎంత శాతం నిధులు ఖర్చు చేస్తారో తెలియజేస్తూ, ప్రత్యేకంగా ఉస్మానియా ఆసుపత్రి విషయంలో ఏమి చేయదలచుకున్నారో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, ఈ హెల్త్ అంశం చాలా ప్రాముఖ్యమైనది. కాబట్టి దానిమీద ప్రభుత్వం దృష్టిపెట్టి ఈ శాఖను పూర్తిగా అభివృద్ధి చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. నిన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ హెల్త్ అంశం మీద సమయం తీసుకొని ప్రత్యేకంగా చర్చిద్దామని శాసనసభలో తెలియజేయడం జరిగింది. ఇందులో అందరి సలహాలు-సూచనలు కూడా తీసుకుందామని అన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పుడు ఉన్నటువంటి హెరిటేజ్ భవనాన్ని అలాగే ఉంచుతూ, ప్రక్కన ఉన్నటువంటి స్థలంలో రెండు పెద్ద అధునాతన టవర్లు నిర్మించి పూర్తి స్థాయిలో దానిని మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా చేయడానికి ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి సంబంధించిన భవన నిర్మాణ ప్రణాళికలు తయారవుతున్నాయి. తొందరలోనే వాటికి శంకుస్థాపన కూడా చేయడం జరుగుతుంది. ఇప్పుడున్నటువంటి హెరిటేజ్ భవనంలో రోగులు ఉండడానికి పనికి రాదని ఇన్‌టాక్ వారు నివేదికను ఇవ్వడం జరిగింది. కాబట్టి, దానిని అలాగే ఉంచుతూ administrative buildingగా గానీ, museumగా గానీ చేయాలని ఆలోచిస్తున్నాము.

పోస్టుల విషయానికి వస్తే, చాలా సంవత్సరాలుగా డాక్టర్ల నియామకాలు జరుగలేదు. ఉద్యోగుల విభజనలో కమల్‌నాథన్ కమిటీ తుది నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఉద్యోగుల భర్తీ కొంత ఆలస్యమైన మాట వాస్తవమే. ఖాళీలుగా ఉన్నటువంటి మొత్తం పోస్టులను తొందరలోనే భర్తీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించి చూస్తే, ఒక్క ఉస్మానియా ఆసుపత్రిలోనే కాకుండా తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోకి latest, updated equipment కొనడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఏ ఒక్క రోగి కూడా ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్‌కి వెళ్లకుండా, అన్ని పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేసే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులను తయారు చేయడం జరుగుతుంది. దీనికి కొంత సమయం పడుతుంది.

గౌరవ సభ్యులు యం.ఎస్. ప్రభాకర్ రావు గారు చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉస్మానియా ఆసుపత్రిలో ఇప్పటికే నలుగురికి లివర్ మార్పిడీలు చేసి వారికి ప్రాణం పోయడం జరిగింది. ఇటీవల Auto transplantation of liver అనే ఒక అరుదైన సర్జరీని మొత్తం దేశంలోనే మొదటిసారి ఉస్మానియా ఆసుపత్రి డాక్టర్లు చేయడం జరిగింది. అలాగే ఇటీవల జడ్చర్లలో ఒక రోగికి బ్రెయిన్ డెడ్ అయిన సందర్భంలో అతని కుటుంబాన్ని ఒప్పించి అతని లివర్‌ని నయా పైసా ఖర్చు లేకుండా ఒక బీద రోగికి అమర్చడం జరిగింది.

నిమ్స్ ఆసుపత్రిలో కూడా ఈ మధ్యనే గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు గతంలో ప్రభుత్వ ఆసుపత్రులను గమనించే ఉంటారు, అయితే ఈ

మధ్యకాలంలో ప్రభుత్వ ఆసుపత్రులు మారిన విధానాన్ని కూడా దయచేసి సభ్యులు గమనించాలి. అప్పటికీ, ఇప్పటికీ కొంత మార్పు వచ్చింది. ఇంకా కూడా మార్పు తీసుకువస్తాము. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓవర్ లోడ్ ఉన్నటువంటి మాట మాత్రం వాస్తవం. ఉస్మానియా ఆసుపత్రిలో 1168 పడకలు ఉంటే, ఎప్పటికీ 1600 నుండి 1800దాకా రోగులు ఉంటున్నారు. అంతమంది రోగులు వచ్చినప్పుడు క్రింద అక్కడా, ఇక్కడా ఉండాల్సిన పరిస్థితి వస్తోంది. అందుగురించి హైదరాబాద్ నలుమూలలా నాలుగు కొత్త ఆసుపత్రులు ఏర్పాటు చేస్తే ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు కొంత లోడ్ తగ్గుతుందనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు నాలుగు కొత్త ఆసుపత్రులను ప్రకటించడం జరిగింది.

వైద్య రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే ఒక Model Health systemగా తయారు చేయడానికి అన్ని రకాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. తొందరలోనే దాని ఫలితాలు కూడా మనందరం చూడబోతున్నాము.

### రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సాహకాలు

ప్రశ్న నెం. 1198 (12)

సర్వ శ్రీ టి. భానుప్రసాద్ రావు, వి. భూపాల్ రెడ్డి, సంకూరి రాజు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి కోసం ప్రభుత్వం కొన్ని రాయితీలను, ప్రోత్సాహకాలను ప్రకటించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు రాయితీలు, ప్రోత్సాహకాల వివరాలేమిటి?

గౌరవ సమాచార సాంకేతిక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- అ) అవునండీ. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి కోసం ప్రభుత్వం 05.01.2016 తేదీ గల మున్సిపల్ పరిపాలన శాఖ, జి.ఓ.ఎంఎస్. నెం. 7,8,9,10 లలో అనేక ప్రోత్సాహకాలను, రాయితీలను ప్రకటించింది.

ఆ) నాలా ఛార్జీల తగ్గింపు, నీటి వనరుల పొడవునా బఫర్ స్ట్రిప్ నిబంధనను హేతుబద్ధీకరించడం, రైల్వేలు/ రక్షణ శాఖ అధికారుల నుండి ఎన్ఓసీల కోసం పట్టుబట్టడాన్ని విరమింప చేయడం, కెబిఆర్ పార్క్ చుట్టూ ఎత్తు ఆంక్షల తొలగింపు, రోడ్డు వెడల్పు కేసులలో చక్కని రాయితీలను ఇవ్వడం, షెల్టరు రుసుం చెల్లింపుపై గృహ నిర్మాణ ప్రాజెక్టులలో ఎల్ఐజి/ఇడబ్ల్యుఎస్ యూనిట్ల కోసం పట్టుబట్టడాన్ని విరమింపజేయడం, భవన నిర్మాణ అనుమతుల చెల్లుబాటు కాలపరిమితిని పెంచడం, నగర స్థాయి మౌలిక సదుపాయ ప్రభావ రుసుం, ప్రత్యేక ప్రభావ రుసుంలను క్రమబద్ధీకరించడం/తగ్గించడం; లే-అవుట్లలో ఎల్ఐజి/ఇడబ్ల్యుఎస్ ప్లాట్ల కోసం నిబంధనను ఐచ్ఛికం చేయడం, గృహ నిర్మాణ ప్రాజెక్టులలో సౌకర్యాల కల్పన ప్రాంతం శాతాన్ని హేతుబద్ధీకరించడం.

శ్రీ టి. భానుప్రసాదరావు (స్థానిక సంస్థలు, కరీంనగర్): అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువగా జీవనోపాధిని కల్పించే రంగం రియల్ ఎస్టేట్ రంగం. గౌరవ మంత్రి గారు చెప్పినట్లు చాలా మార్పులు చేసినప్పటికీ, ఆ రంగం కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల కొంత ఊరట లభించింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో చాలా కాలంగా వాణిజ్య స్థలాలు మొత్తం unoccupiedగా ఉన్నాయని దేశ వ్యాప్తంగా ప్రచారం జరుగుతున్న సందర్భంలో, ఈ మధ్యకాలంలో ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాల వల్ల వాణిజ్య స్థలాల కొరత ఏర్పడిన విషయం వాస్తవమేనా అని మీ ద్వారా అడుగుతున్నాను.

అదేవిధంగా జీఓనెం.33 ప్రకారంగా లే అవుట్‌కి గానీ, గ్రూప్ హౌసింగ్ స్కీమ్ అనుమతుల కొరకు గానీ అప్లై చేసినప్పుడు master plan implementation charges క్రింద లే అవుట్‌కైతే 5 శాతం, గ్రూప్ హౌసింగ్‌కి అయితే 3 శాతం కలెక్ట్ చేస్తున్నారు.

10.20 ఉ. అయితే ఆ లేఔట్ కొరకు వెళ్లినటువంటి అభ్యర్థి దగ్గరనుండి 5% of the landను HMDA తీసుకునే పరిస్థితి ఉంది. ఆ 5% land registration charges కాకుండా, 1.5% చొప్పున టాక్స్ కూడా వసూలు చేయడం జరుగుతున్నది. GO 33లో క్లారిటీ లేనటువంటి అంశము ఏమిటంటే 10 Acres total gross area మీద ఛార్జ్ చేయాలా, లేక net plotted area మీద ఛార్జ్ చేయాలా అనేదాని పైన స్పష్టత ఇవ్వవలసి ఉంది. అయితే ప్రస్తుతం HMDA వారు ఛార్జ్ చేస్తున్న విధానం ఏమిటంటే gross area మీదనే కాకుండా, net area మీద కూడా market value ప్రకారం ఛార్జ్ చేయడం జరుగుతున్నది. అందువల్ల 3% ఛార్జ్ కట్టవలసిన చోట 7.5% అవుతున్నది.

2014-16 మధ్య కాలంలో మనం చూసినట్లయితే కేవలం వేళ్లమీద లెక్క పెట్టదగినంతమంది మాత్రమే అనుమతులు పొందడం జరిగింది. కోట్లాది రూపాయలు కట్టవలసి వస్తుందని ఎవరూ ముందుకు రావడం లేదు. HMDA దగ్గర కుప్పలుకుప్పలుగా ఫైల్స్ పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవమా, కాదా అన్నది మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. దాని మీద క్లారిటీ ఇచ్చి, gross areaను మాత్రమే తీసుకున్నట్లయితే, పది ఎకరాలు ఉన్న కేసులను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, Square yardsను మాత్రమే తీసుకున్నట్లయితే, దానిని convert చేసి, అందుకు అనుగుణంగా ఛార్జ్ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు ఛార్జ్ తీసుకున్న కొద్ది రోజులలోనే మున్సిపల్ శాఖలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారు. క్లారిటీ లేని జీఓలు చాలా ఉన్నాయి. వాటిని ఎవరికి తోచినట్లు వారికి అన్వయించుకునే విధంగా కాకుండా, ఏ వ్యక్తికైనా ఒకే విధంగా ఉండేలా మార్పు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి(స్థానిక సంస్థలు - మెదక్) ః అధ్యక్షా, నాకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఒకటి, రెండు చిన్న విషయాలు మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. ఒక సర్వే నెంబర్‌లో పర్మిషన్ ఇచ్చి, అదే సర్వే నెంబర్‌లో కొంత స్థలం మిగిలిపోయి ఉన్నప్పుడు, మళ్లీ అతను పర్మిషన్‌కు అప్లై చేసుకుంటే ఇది వీలుపడదు అని చెప్పడం భావ్యం కాదు అని నా అభిప్రాయం. ఎందుకంటే అతను అదే సర్వే నెంబర్‌లో, గతంలో ఒకసారి అనుమతి పొంది బిల్డింగు కట్టుకున్నాడు. ఒక మామూలు వ్యక్తి 200 గజాలు, 150 గజాలు కొనుక్కున్నప్పుడు, అతను కొన్ని సాంకేతిక విషయాలు తెలుసుకునే అవకాశం లేదు కనుక, ఇంతకుముందు ఎలాగూ పర్మిషన్ పొంది ఉన్నాడు కనుక, అటువంటి వాటిని కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

పఠాన్‌చెరు ప్రాంతంలో Agriculture to Non-Agricultureగా భూమిని మార్చుకోవడం గురించి కూడా కొంత ఆలోచన చేయవలసి ఉంది. ఆ రోజుల్లో వ్యవసాయదారుడు అవన్నీ చూసుకోలేదు. కాబట్టి conversion విధానాన్ని కొంత సులభతరం చేసి, రైతులకు మేలు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరావు(పట్టభద్రుల నియోజకవర్గం-మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) ః అధ్యక్షా, ఈ రియల్ ఎస్టేట్‌కి సంబంధించి, పార్లమెంట్‌లో మొన్న ఒక బిల్లు పాస్ కావడం కూడా జరిగింది. మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేకూర్చే విధంగా ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. HMDA పరిధిలో ఉన్నటువంటి స్థలాలకు Gram Panchayat వారు Lay-outsకి బిల్డింగ్ పర్మిషన్ ఇవ్వడం జరిగింది. తరువాత వారు మళ్లీ HMDA నుండి కూడా పర్మిషన్ తీసుకోవాలని అంటున్నారు. చాలామంది ఇళ్లు కట్టుకున్నవారు, కాలనీల వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఒకసారి Gram Panchayat నుండి అనుమతి పొందిన తరువాత, మరల HMDA నుండి re-approval తీసుకోవడం అవసరమా, కాదా, అనే విషయంలో క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ భానుప్రసాదరావుగారు చెప్పినట్లు హైదరాబాద్‌లో స్థిరాస్థి రంగం వేగంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వం నాలుగు రకాల నిర్మాణ రంగ సంస్థల అసోసియేషన్‌తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం గౌరవ ముఖ్యమంత్రిగారి స్థాయిలోనే జరిగింది. గతంలో

మందగించిన ప్రగతిని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో కొన్ని మార్పులు,చేర్పులు చేయడం జరిగింది. వారి వైపు నుండి ఒక నలబై రకాల సలహాలు, సూచనలు, విజ్ఞప్తులు చేయడం జరిగింది. ఆ నలబైలో ముప్పై ఒకటిని ఆమోదించాము. ఆ ప్రకారంగా GO Ms.No. 7, 8, 9 and 10 ఇవ్వడం జరిగింది. అందువల్ల హైదరాబాద్‌లో స్థిరాస్థి రంగం వేగంగా అభివృద్ధి చెందడం జరుగుతున్నది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత విప్లవాత్మకమైన పారిశ్రామిక విధానం ప్రకటించడం, అలాగే ఐటి రంగంలో ప్రోత్సాహకాలు ప్రకటించడం వలన మొత్తం భారతదేశంలోనే హైదరాబాద్ నగరం, JLL India అనే ఒక ప్రైవేట్ సంస్థ రూపొందించిన నివేదిక ప్రకారం, Office space absorption విషయంలో 67% వృద్ధి రేటు సాధించినట్లు చెప్పబడింది. భారతదేశంలోనే ఇది నెం.1 అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

ప్రస్తుతం మన నగరంలో 32 మిలియన్ల Office space నిర్మాణంలో ఉంది. అలాగే 6 మిలియన్ల రిటైల్ స్పేస్ కూడా నిర్మాణంలో ఉంది. తద్వారా domestic consumption కొరకు గాని, కమర్షియల్ లేదా రెసిడెన్షియల్ స్పేస్ కొరకు పెద్ద ఎత్తున వినియోగంలోకి రాబోతున్నది. ఈ రోజు మన హైదరాబాద్ ఉత్తమ జీవన ప్రమాణాలు కలిగిన నగరంగా కూడా ఎంపికయిందని తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. మన దగ్గర స్థిరాస్థి రంగం మరింత వృద్ధిలోకి వచ్చే అవకాశం ఉంది. అందుకు ఊతమిచ్చే విధంగా ఈ రోజు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది.

గౌరవ సభ్యులు శ్రీ భానుప్రసాదరావుగారు మాట్లాడుతూ GO No.33లో క్లారిటీ లేదని చెబుతూ, మాస్టర్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్ చార్జెస్ గురించి కూడా అడిగారు. మాస్టర్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్‌లో రెండు రకాల విధానాలు ఉన్నాయి.

1. మొత్తం site area మీద 5% ఛార్జ్ చేయడం గాని,

2. Net area మీద 3% ఛార్జ్ చేయడం గాని ప్రస్తుతం అమలులో ఉన్న రెండు విధానాలు. Net area అంటే రోడ్లుగాని, ఓపెన్ స్పేసెస్‌ను తొలగించి, తరువాత మిగిలిన ఏరియా మీద 3%, లేదంటే total site area మీదనయితే 5% ప్రసుతం ఛార్జ్ చేయడం జరుగుతున్నది.

గతంలో జరిగిన సమావేశంలో ఈ డిమాండు గురించి కూడా ప్రస్తావించడం జరిగింది. కాని అప్పటికే ప్రభుత్వం 40లో 30 డిమాండ్లకు ఒప్పుకుంది కాబట్టి, దానివల్ల HMDA revenues కూడా దాని వలన affect అయ్యే అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రతిపాదనను అంగీకరించడం జరగలేదని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను. అలాగే వారు HMDAలో పెండింగ్ ఫైల్స్ చాలా ఉన్నాయని చెప్పారు. కాని అది నిజం కాదు. కేవలం change of land use కి సంబంధించి కొన్ని పెండింగ్ ఉన్నాయి. అక్కడ ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేయాలని, వాటిని కూడా streamline చేసే ఆలోచనలో ఉన్నాము. Change of land use విషయంలో ప్రభుత్వం చాలా నిబద్ధతతో ఉంది. పరిశ్రమల విషయంలో TS iPass ద్వారా, ఎవరైనా పరిశ్రములు పెట్టడానికి ముందుకు వచ్చిన సందర్భాలలో, ఉపాధి అవకాశాలు పెరుగుతాయనే ఆలోచనతో, అటువంటి వారికి మాత్రం change of land use క్రింద అనుమతులు మంజూరు చేయడం జరుగుతుంది. మిగిలిన దరఖాస్తులు మొత్తం abeyanceలో పెట్టి, ఒకసారి వాటినన్నిటినీ సమీక్షించి, streamline చేసి, ముందుకు పోయే ఆలోచనలో ఉన్నాము.

గౌరవసభ్యులు శ్రీ భూపాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఒక సర్వే నెంబర్‌లో ఒకసారి పర్మిషన్ తీసుకున్న తరువాత రెండవసారి అనుమతి పొందడం గురించి అడిగారు. ఒక వేళ అలాంటి specific cases ఉన్నట్లయితే వాటిని తప్పకుండా పరిశీలిస్తాము. కొన్ని సందర్భాలలో అలా జరగడానికి ఆస్కారం ఉంది. అక్కడ ప్రత్యేకమైన పరిస్థితులు ఏమైనా ఉన్నాయేమో నాకు తెలియదు.

గౌరవ సభ్యులు శ్రీ రామచంద్రరావుగారు రెండు విషయాలు ప్రస్తావించారు. ఒకటి HMDA limitsలో గతంలో గ్రామ పంచాయతీ పర్మిషన్ పొందిన తరువాత, మళ్లీ HMDA ద్వారా అనుమతి పొందవలసి ఉంటుందా అని అడిగారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఆ విషయంలో కూడా సమూలంగా మార్పులు చేసాము. HMDA పరిధిలో ఉండే గ్రామ పంచాయతీలు గతంలో చాలా విచ్చలవిడిగా, విశృంఖలంగా అనుమతులు జారీ చేయడం వల్ల, ఈ రోజు నిజాంపేట, మణికొండ వంటి ప్రాంతాలలో, మరికొన్ని ఇతర

ప్రాంతాలలో చాలా ఇబ్బందికర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. గ్రామ పంచాయతీ వాళ్లు ఆ రోజుల్లో మాస్టర్ ప్లాన్‌గాని, పార్కింగ్ స్థలం గాని లేకుండా బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారు. దానిని streamline చేస్తూ, ఇప్పుడు కొత్తగా చేసిన విధానం ఏమిటంటే HMDA పరిధిలో ఉండే ప్రాంతాలకు డైరెక్టుగా HMDA నే భవనాల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరుగుతుంది. రెవెన్యూ మాత్రం ఎంత రావాలో అంత, డైరెక్టుగా గ్రామపంచాయతీలకు వెళుతుంది. బిల్డింగ్ పర్మిషన్‌గాని, లేఔట్ పర్మిషన్‌గాని, ఖచ్చితంగా HMDA ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే ఇవ్వడం జరుగుతుంది. ఒక regulated growth ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ నిబంధన పెట్టడం జరిగింది.

అలాగే వారు మరొక ముఖ్యమైన అంశం కూడా లేవనెత్తారు. పార్లమెంటులో మధ్యతరగతి ప్రజల యొక్క ప్రయోజనాలను పరిరక్షించడానికి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. నిర్మాణ రంగసంస్థలను కట్టడి చేయడానికి మేము వారికి గట్టిగా చెప్పి ఉన్నాము. మీరు అడిగిన వెంటనే ఇన్ని రాయితీలను ఇచ్చాము. 40 డిమాండ్లు పెడితే, 31 ఒప్పుకున్నాము. మీరు కూడా అదే పద్ధతిలో ప్రభుత్వానికి సహకరించాలి. ఎక్కడున్నా deviate చేసినా, ప్రజలను ఇబ్బంది పెట్టినా, ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందనే మాటను వారికి గట్టిగా, బహిరంగ సమావేశంలోనే చెప్పాము. పార్లమెంటులో ఆమోదించిన బిల్లుకు సంబంధించి పూర్తి వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా అందలేదు. ప్రభుత్వం మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలు కాపాడడానికి కట్టుబడి ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**ఔషధ ధరల నియంత్రణ ఉత్తర్వు (డి.పి.సి.ఓ.) అమలు**

ప్రశ్న నెం.1065 (62)

శ్రీ సబావత్ రాములునాయక్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వైద్య & ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) రాష్ట్రంలో ఔషధ ధర నియంత్రణ ఆదేశం డి.పి.సి.ఓ. ద్వారా నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు అత్యవసర ఔషధాలను విక్రయిస్తున్నారన్న విషయం వాస్తవమేనా ;

బి) అయితే, ఈ విషయంలో తీసుకున్న క్రమబద్ధీకరణ చర్యలేమిటి; ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలేమిటి ?

గౌరవ వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):- ఎ) అవునండీ.

బి) 2013 ఔషధ ధర నియంత్రణ ఆదేశం డి.పి.సి.ఓ. క్రింద దాడులు, తనిఖీలను క్రమంగా చేపట్టడమవుతుంది. దీని ఫలితంగా అపరాధులు/తయారీదారులపై 135 కేసులను నమోదు చేయడమైనది. 135 కేసులలో 95 కేసులు విచారణలో ఉన్నాయి. 38 కేసులు వివిధ కోర్టులలో విచారణలో ఉన్నాయి. 2 కేసులను దోషిగా నిర్ణయించి, ఒకరోజు కారాగారముతో చెరో రూ.30,000/-ల జరిమాన విధించడమయినది.

శ్రీ సబావత్ రాములునాయక్(నామినేటెడ్): అధ్యక్షా, మెడికల్ షాపుల్లో అమ్మే మందులకి ఫలానా రేటు అంటూ లేదు. వాళ్ల ఇష్టానుసారంగా ధరలు వసూలుచేస్తుంటారు. మంత్రిగారు 135 కేసులు బుక్ చేయడం జరిగిందని చెప్పారు. 95 విచారణలో ఉన్నాయని, 38 కేసులు వివిధ కోర్టుల్లో ఉన్నాయని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్‌కార్యాలయానికి మనం ఏదైనా కంప్లయింట్ చేస్తే, వారికి మనం గిరాకి ఇచ్చినట్లు అవుతున్నది. ఫలానా కంపెనీ మీద చర్య తీసుకోవలసిందని మనం ఫిర్యాదు చేస్తే, వారు వెళ్లి, మనం ఇచ్చిన కంప్లయింట్ గురించి చెప్పి, బేరాలు మాట్లాడుకుంటారు. ఒక్కొక్క ఇన్‌స్పెక్టర్‌కి ఎన్నిమెడికల్ షాపులుంటాయి, వాటిని వారు వారానికి ఒక్కసారైనా తనిఖీ చేస్తున్నారా, లేకపోతే మనం ఇచ్చిన కంప్లయింట్‌ను పట్టుకెళ్లి నీ మీద కంప్లయింట్‌వచ్చింది, నా వాటా సంగతి ఏమిటి అని బేరాలు మాట్లాడుకుంటున్నారు. ఇప్పుడు 138 మంది మీద కేసులు పెట్టామని చెబుతున్నారు. తనిఖీ చేసే అధికారులు కరెక్టుగా ఉన్నారా? మెడికల్ షాపుల్లో నిర్ణీత ధరలకే మందులు అమ్ముతున్నారా, అక్రమంగా డబ్బు వసూలుచేసే వారిపైన కేసులు పెట్టారా అనే విషయాలు తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం.ఎస్. ప్రభాకర రావు: అధ్యక్షా, జనరిక్ & కమర్షియల్ డ్రగ్స్ అని రెండు రకాల మందులు

అవుతుంటారు. ఈ జనరిక్ డ్రగ్స్‌ను ప్రోత్సహించవలసిందిగా మనం గతంలో కూడా చర్చించడం జరిగింది. జనరిక్ డ్రగ్స్ అదే క్వాలిటీతో, తక్కువ ధరకు మనకు దొరుకుతున్నప్పుడు, వాటిని మనం ఎందుకు ప్రోత్సహించకూడదు? విదేశాల్లో discard అయిన మందులను ఇక్కడికి దిగుమతి చేసుకుని, ఆ raw materialతో మందులు తయారుచేసి, ఇక్కడ విక్రయించడం జరుగుతున్నది. అది ఎంత వరకు వాస్తవం? డ్రగ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ అటువంటి వారిని నియంత్రించడం జరుగుతుందా? అదే విధంగా మన దగ్గర తయారయ్యే మందుల క్వాలిటీని నిర్ధారించడానికి క్వాలిటీ ల్యాబ్స్ ఏమైనా ఉన్నాయా అనే విషయం కూడా తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఒక్కొక్కసారి మనం క్యాప్సూల్ ఓపెన్ చేస్తే, అందులో మందే కనిపించదు. empty capsules వస్తున్నాయి. ఇది లైఫ్‌కి సంబంధించినది. వినియోగదారులను మోసం చేస్తున్నారు. డాక్టర్లు రాసే ప్రిస్క్రిప్షన్ అర్థం కాకుండా, పిచ్చిగా రాసేస్తుంటారు. మెడికల్ షాపువాళ్లు ఒక మందుకి బదులు మరొక మందు ఇస్తున్నారు. దీనివల్ల లక్షమంది జబ్బున పడినట్లు మొన్న ఒక రోజు పేపర్లో కూడా వార్త వచ్చింది. అందుకని ఒక చట్టం తీసుకువచ్చి, ఈ ప్రిస్క్రిప్షన్స్ అన్ని capital lettersలోనే రాసి, పేషెంట్స్‌కి, మెడికల్ షాపువాళ్లకి క్లియర్‌గా అర్థమయ్యే విధంగా రాస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రాములునాయక్‌గారు అడిగిన ప్రశ్న ఏమిటంటే మెడికల్ షాపులు MRP రేటు ప్రకారం మందులు అమ్మడం గురించి. కంపెనీలు ఫిక్స్ చేసిన MRP రేటు ప్రకారం వారు మందులు అమ్మాలి. ఎక్కువ రేటుకి అమ్మిన వారి మీద కేసులు బుక్ చేయడం జరుగుతుంది. గతంలో కంటే, మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత Drugs Controlling Authority చాలా సమర్థవంతంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. మొన్న గ్లాక్సో స్మిత్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ వారి మీద కేసు రిజిస్టర్ చేసి, కోర్టు ద్వారా రూ.54.00 కోట్లు రికవరీ చేయించడం జరిగింది.

గౌరవ సభ్యులు ప్రభాకర్‌గారు జనరిక్ మెడిసిన్స్‌ను ఎంకరేజ్ చేయాలని చెప్పిన మాట వాస్తవం. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఆ మందుల విషయంలో కొన్ని అపోహలు ఉన్నందున, కొంత చర్చ కూడా జరిగితే బాగుంటుంది. ఈ విషయంలో త్వరలోనే ఒక పాలసీ నిర్ణయం తీసుకుని, రాష్ట్రం అంతటా జనరిక్ మెడిసిన్స్‌ను ప్రవేశపెట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

**10.40 ఉ.** శ్రీ సబావత్ రాములు నాయక్: నేను ట్రేడ్ యూనియన్ లీడర్‌ని. అనేక కర్మాగారాలకు అధ్యక్షుడిని. డ్రగ్ కంట్రోల్ అధికారులు సంవత్సరానికి ఎన్ని సార్లు ఫార్మాస్యూటికల్ కంపెనీకి వెళ్లి విచారణ చేస్తున్నారు? అక్కడ ఏ మందులు అయితే తయారవుతున్నాయో తెలుసుకోవడానికి ప్రతి 2 నెలలకో, 3 నెలలకో వెళ్లి విచారణ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, మందులు తయారు చేసే చోట రెగ్యులర్‌గా పరీక్షలు చేయడం జరుగుతుంది. గతంలో కలకత్తా వెళ్లి పరీక్షలు చేయవలసి వచ్చేది. కాని ఇప్పుడు దక్షిణ భారతదేశంలో మొదలు పెట్టడం జరిగింది. ప్రస్తుతం ఈ పద్ధతి అమలులో ఉంది.

## రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమం

ప్రశ్న నెం. 1320(14)

సర్వశ్రీ సంకూరి రాజు, కర్నె ప్రభాకర్, వి. భూపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్ట్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయం వాస్తవమేనా;

ఆ) జర్నలిస్ట్‌లకు ఆరోగ్య కార్డులు, గుర్తింపు కార్డులను ప్రభుత్వం సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ) రాష్ట్రంలోని జర్నలిస్ట్‌లకు రెండు పడక గదుల గృహాలు, ఫ్లాట్లను సమకూర్చాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ) అయితే, సదరు ఉద్దేశం నిమిత్తం గుర్తించిన ప్రదేశాల వివరాలేమిటి;

ఊ) జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపట్టాలనుకుంటున్న ఇతర సంక్షేమ చర్యలు ఏమిటి?

గౌరవ పంచాయితీరాజ్, ఐటీ శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) అవునండీ.

ఈ) ఉద్దేశం నిమిత్తం భూమిని గుర్తించడం పురోగతిలో ఉంది.

ఉ) ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమ కోసం చేపట్టిన వివిధ సంక్షేమ చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ నిధి: ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమ నిధి నిమిత్తం కార్పస్ నిధిని ప్రకటించింది. ప్రాథమికంగా 2014 – 15 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీకి రూ. 10 కోట్లను విడుదల చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా రూ. 10 కోట్లను మంజూరు చేసి, దానిపై వచ్చిన వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం వినియోగించడమవుతుంది. హైదరాబాద్‌లోని టి.ఎస్.పి.ఎ. ఛైర్మన్ అధ్యక్షతన గల ఒక కమిటీ జర్నలిస్టులకు చేసే పథకాలను పర్యవేక్షిస్తుంది.

2. ఆరోగ్య కార్డులు: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరికి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కార్డులను ప్రకటించింది. ఈ పథకం జర్నలిస్టులకు రాష్ట్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో నగదు రహిత వైద్య చికిత్సను అందిస్తుంది. వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పొందడానికి అర్హులైన కుటుంబ సభ్యులు ఆధారపడిన తల్లిదండ్రులు, పురుష జర్నలిస్ట్ విషయంలో చట్ట ప్రకారం వివాహం చేసుకున్న భార్య, మహిళా జర్నలిస్టుల విషయంలో భర్త, పూర్తిగా ఆధారపడిన చట్టబద్ధమైన పిల్లలు, దత్తత తీసుకున్న పిల్లలు చేరి ఉంటారు.

3. సాంఘిక భద్రతా పథకం: రూ. 5 లక్షలు ప్రమాద బీమా వర్తింపుతో తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న జర్నలిస్ట్‌లకు సాంఘిక భద్రత పథకాన్ని ప్రవేశపెట్టి, అమలుకోసం మార్గదర్శకాలను జారీ చేసింది. పథకం క్రింద వర్తింపు అయ్యే లబ్ధిదారుని కోసం రూ.5 లక్షల ప్రమాద బీమా ప్రీమియం పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.

4. గుర్తింపు కార్డులు: ప్రభుత్వ సమాచారాన్ని పొందడానికి జర్నలిస్టులకు వీలు కల్పించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రభుత్వం గుర్తింపు కార్డులను జారీ చేసింది.

5. ఉచిత బస్‌పాస్‌లు: రాష్ట్ర, జిల్లా స్థాయిలో గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు ఒక చోటనుండి మరొక చోటకు సులభంగా వెళ్లి, సమాచారాన్ని సేకరించడానికి వారికి ఉచిత బస్ పాస్‌లను జారీ చేయడమయింది.

6. రాయితీ రైల్వే పాసులు: దేశంలో ఎక్కడికైనా ప్రయాణం చేయడానికి వీలుగా ఐ & పి ఆర్ శాఖచే గుర్తింపు పొందిన జర్నలిస్టులకు దక్షిణ మధ్య రైల్వే 50 శాతం రాయితీతో రైల్వే పాసులను జారీ చేస్తున్నది.

7. వసతి: గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు క్రొత్త ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రాయితీ ధరపై వసతి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతున్నది.

శ్రీ సంకూరి రాజు (స్థానిక సంస్థలు - రంగారెడ్డి) : సకల జనులను సంతృప్తి పరుస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయులు ప్రధాన పాత్రను నిర్వహించారు. ఆనాడు అడుగడుగునా వారి సహకారాన్ని అందించిన పాత్రికేయులకు ప్రభుత్వం సహకారాన్ని అందించడం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తుంది.

శ్రీ వి. భూపాల్ రెడ్డి: అధ్యక్షా, ఉద్యోగులకు ఫ్రెండ్లీ ప్రభుత్వంగా సాగుతుంది ఈ ప్రభుత్వం. రెండు పడక గదుల ఇళ్ల గురించి కొంచెం వివరాలు అడగదలుచుకున్నాను. జిల్లాల్లో ఉన్న వారికి ఇది వర్తిస్తుందా? లేదా? రేషన్ కార్డులు కూడా అందరికి అందడం లేదు, కొందరికి మాత్రమే అందుతున్నాయి. అందరికి ఈ రేషన్ కార్డులు అందితే ఇంకామంచిగా కొనసాగుతుంది ఈ ప్రభుత్వం. ఈ రెండింటి మీద స్పష్టత ఇస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను.

శ్రీ యస్. రామచంద్ర రావు: తెలంగాణ విభజన జరగకముందు పాత్రికేయులు హౌజింగ్ సొసైటీలో ఇళ్ల గురించి రూ.2 లక్షలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వారు ఇచ్చిన రూ.2 లక్షలు తిరిగి ఇస్తారా? ఇవ్వరా? కొంతమందికి వాపస్ ఇవ్వడం జరిగిందని అంటున్నారు. ఇవ్వని వారి పరిస్థితి ఏమిటి? వాటి గురించి కొంచెం వివరిస్తారా?

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: మంత్రిగారు పాత్రికేయుల గురించి చెప్పారు. ఉద్యోగస్తుల హెల్త్ కార్డు విషయంలో ఏ కార్పోరేట్ హాస్పిటల్స్ వాళ్లు అంగీకరించడం లేదు. దాని గురించి స్పష్టత ఇవ్వగలరు. రెండవది డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వాళ్లకి వర్తిస్తుందా? జిల్లాల్లో గాని, రాష్ట్రంలో గాని, పాత్రికేయులకు కొంతమందికి జీతాలు ఎక్కువగా ఉంటాయి వాళ్లకి ఈ పథకం వర్తిస్తుందా? ఎందుకంటే అందరికి ఈ పథకం క్రింద అర్హులు అంటే కలెక్టర్ ఆఫీస్‌కు వెళితే వారు ఈ పథకానికి మీరు అర్హులు కారు అంటున్నారు. ఇంకా వీరికి లోన్స్ రూపంలో రెండు లేదా మూడు శాతం వడ్డీతో ఇప్పించ గలుగుతారా? అదే విధంగా రామచంద్రరావుగారు అన్నట్టు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు బషీరాబాగ్‌లో భూములు ఇచ్చాము అన్నారు, అదే విధంగా MLAల భూముల గురించి స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాం.

శ్రీ కె. తారక రామారావు: భూపాల్ రెడ్డిగారు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో స్పష్టత అడిగారు. ఈ బడ్జెట్‌లో రూ.10 కోట్లను పాత్రికేయుల ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించడం జరిగింది. రెండవది ఇది కేవలం హైదరాబాద్‌లోనే ఇస్తారా? జిల్లాల్లో కూడా ఇస్తారా? అని అడిగారు దీనికి సమాధానంగా జిల్లాల్లో ఉండే పాత్రికేయులకు కూడా వర్తిస్తుంది. Accreditation Cardsను ఒక్క హైదరాబాద్‌లోనే 2,655 మంజూరు చేయడం జరిగింది. అదే రకంగా జిల్లాలో 11,831 కార్డ్స్‌ను మంజూరు చేయడం జరిగింది. దీని వల్ల చాలా మంది పాత్రికేయులు కవరేజిలోకి వచ్చారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారి గురించి కూడా సానుకూలంగా ప్రభుత్వం స్పందిస్తుందని తెలుపుతున్నాను. హౌజింగ్ సొసైటీ గురించి చెప్పాలంటే గతంలో ఎవరైతే రూ.2 లక్షలు కట్టారో వారికి రిఫండ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఇప్పుడు ఎక్కడైతే స్థల సేకరణ చేస్తున్నామో అక్కడ వారికి ఇళ్లను మంజూరు చేస్తాము.

హెల్త్ కార్డుల విషయంలో కార్పోరేట్ హాస్పిటల్స్ వారితో చర్చలు జరిపి రాబోయే రెండు నెలలలోగా ఈ సమస్యను పరిష్కరిస్తామని చెబుతున్నాను. షబ్బీర్ ఆలీగారు ఒక విలువైన సూచన చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పాత్రికేయులకు ఈ పథకం ద్వారా ఇండ్లను కేటాయించండి, మిగతావారికి ఏదైనా లోన్ రూపంలో ఏర్పాటు చేయమన్నారు తప్పకుండా దీనిని పరిగణనలోనికి తీసుకొని దానియొక్క విధి, విధానాలను తొందరలోనే తెలియజేస్తాను.

## హైదరాబాద్‌లోని పేట్ల బురుజు ప్రసూతి ఆసుపత్రిలో నూతన బ్లాకుల నిర్మాణం

ప్రశ్న నెం. 1268(2)

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్, ఎం.ఎల్.సి.:-గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) స్థాయిని పెంచడం, అభివృద్ధి నిమిత్తం హైదరాబాదు, పేట్లబుర్జులోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి ఏదైనా భూమిని కేటాయించడమైందా ;

ఆ) రోగులకు వసతి కల్పించేందుకు క్రొత్త బ్లాకులను నిర్మించాలని ప్రతిపాదించడమయిందా ;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవ వైద్య,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( డా. సి. లక్ష్మారెడ్డి):- అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) రూ. 16.5 కోట్ల మొత్తంతో 1,18,104 చదరపు అడుగుల ప్రాంతంలో 4వ, 5వ అంతస్తులలో రోగుల కోసం రెండు కొత్తవార్డులను, ప్రస్తుత భవనంలో పరిపాలన విభాగం, ఆడిటోరియంలను నిర్మించడమయింది.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: ఏషియా ఖండంలోనే అతి పెద్ద హాస్పటల్ పేట్లబుర్జులోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, నయాపూల్, హైదరాబాద్‌లో ఉంది. నిజాం కాలంలో ఈ కార్పోరేట్ హాస్పిటల్స్ లేనప్పుడు అందరూ judgikhana ఆసుపత్రికి వెళ్లేవారు. నేను ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా హైదరాబాద్‌లో ఉన్నప్పుడు భూమి ఎక్కువగా కావాలన్నప్పుడు పేట్ల బుర్జు ప్రక్కన ఉన్న 8 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందని మాకు వచ్చిన సమాచారం ప్రకారం చెబుతున్నాను. ఆ భూమిలో 452 పడకలు గల ఆసుపత్రిని నిర్మించడం

జరిగింది. ఈనాడు అది చాలా ప్రఖ్యాతిగాంచింది. ఎప్పుడూ కూడా 1050 పేషెంట్స్ ఎదురుచూస్తూ ఉంటారు. ఇక్కడ సమస్య ఏమిటంటే డెలివరీ సమయంలో పేషెంట్‌తో పాటూ ఆమె భర్త లేదా అత్త, తల్లి ఎవరో ఒకరూ వస్తారు. వారికి ఉండడానికి ఎలాంటి సదుపాయాలు లేవు. నేను చెప్పేది ఏమంటే మొత్తం 1200 మంది పేషెంట్స్ ఉంటారు. వారికి సంబంధించి ఒక బ్లాక్ కట్టి వారికి 12 గంటలు లేదా 24 గంటలు ఉండే అవకాశం కల్పించాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.సి.లక్ష్మారెడ్డి: పాత నయాపూల్ మెటర్నిటీ హాస్పటల్ దానిని judgikhana ఆసుపత్రి అని అంటారు. షబ్బీర్ ఆలీ గారు చెప్పినట్టుగా దీనికి 8 ఎకరాలు కాదు కేవలం 4.5 ఎకరాలు మాత్రమే కేటాయించడం జరిగింది. స్థలం సరిపోవడం లేదు కాబట్టి ప్రక్కన ఉన్న పోలీస్ టాస్క్‌ఫోర్స్ వాళ్ల 2 ఎకరాల భూమిని అడగడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా డీ.జి.పి. గారితో మాట్లాడడం జరిగింది. దానిలో అదనపు సదుపాయాలను కల్పించడం జరుగుతుంది. దానితోపాటు పాత భవనం మీద నాలుగైదు అదనపు అంతస్తుల నిర్మాణం చేయడం జరిగింది. దీనివల్ల 200 పడకలు పెరగడం జరిగింది. నేను ఈ మధ్య కాలంలో దానిని చూడడానికి వెళ్లడం జరిగింది. అప్పుడు ఇంకా ఏం సౌకర్యాలు కావాలో చూసి పాతవాటికి అదనంగా కొన్ని డయాగ్నసిస్ సౌకర్యాలను ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది. ఒకే రూమ్‌లో ముగ్గురు, నలుగురు పేషెంట్స్ డెలివరీ కావడం జరుగుతుంది. అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ నామ్స్ ప్రకారం ఒక్కొక్క పేషంట్ ఒక్కో రూమ్‌లో డెలివరీ కావడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ హాస్పటల్‌ను పూర్తిగా అభివృద్ధి చేయడానికి ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

పైన తెలిపినట్టుగా అక్కడ కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. ఆ పాత మిషన్స్ స్థానంలో డిజిటల్ మిషన్స్‌ను కొనుగోలు చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ పరికరాల కొనుగోలు విషయంలో రేట్ కాంట్రాక్ట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి మంచి నాణ్యతగల పరికరాలను కొనుగోలు చెయ్యాలని ఒక కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే రూ.20 కోట్లు పరికరాల కొనుగోలు కోసం కేటాయించడం జరిగింది. సూపరింటెండెంట్ దగ్గర కొన్ని అధికారాలు లేక కొన్ని పనులు జరగడం లేదు. ఒక రూపాయి ఖర్చు పెట్టాలన్నా ఆ సూపరింటెండెంట్ పై ఆఫీస్‌కు రాయాలి, పర్మిషన్స్ రావాలి, కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ సూపరింటెండెంట్‌కు మొత్తం అధికారాలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిని తొందరలోనే అమలు చేసి బాధ్యతను సూపరింటెండెంట్‌కు ఇచ్చి, బడ్జెట్ ఉన్నా దానిని ఖర్చు పెట్టడానికి ఉన్న కొన్ని ఇబ్బందులను అధిగమించడానికి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

**11.00 ఉ.** ప్రైవేటు పాడి రైతులకు ప్రోత్సాహకాలు

ప్రశ్న నెం.1247(28)

సర్వశ్రీ నారదాసు లక్ష్మణరావు, వి. భూపాల్ రెడ్డి, సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన వ్యవసాయ, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ, పశువైద్య విశ్వవిద్యాలయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో పాడిపరిశ్రమ ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి;

ఇ) విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారులు లీటరుకి రూ. 4ల ప్రోత్సాహకాన్ని పొందుతున్న విషయం వాస్తవమేనా;

ఈ) అయితే ఇతర డెయిరీల పాల ఉత్పత్తిదారులకు కూడా అట్టి ప్రోత్సాహకాన్ని విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవ వ్యవసాయ, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ, పశువైద్య విశ్వవిద్యాలయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి):- అ) రాష్ట్రంలో పాడి పరిశ్రమ సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశిత ప్రాంతాలను అధ్యయనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం

గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమ శాఖామంత్రి అధ్యక్షతన మంత్రి మండలి ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఆ) పశు సంవర్థక శాఖ లీటరుకు రూ.4ల పాల ప్రోత్సాహక పథకం మరియు సునందిని దూడల పెంపక కార్యక్రమం, కృత్రిమ గర్భ ధారణ, పాడిపశువుల పశుగ్రాసం కోసం మహిళా స్వయం సహాయక బృందాలకు(ఎస్‌హెచ్‌జి) రుణం, పాడి రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు, ఫుట్ అండ్ మౌత్ వ్యాధిని నియంత్రించడానికి పాడి పశువులకు టీకాలు వేయించడం వంటి ఇతర పథకాలను అమలు పరుస్తున్నది.

ఇ) అవునండీ.

ఈ) మంత్రి మండలి ఉప సంఘం నివేదిక ప్రాతిపదికన గౌరవనీయులైన పశు సంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి గారి అధ్యక్షతన మంత్రి మండలి ఉప సంఘానికి ఈ సమస్యను కూడా అప్పగించడమైంది. మంత్రి మండలి త్వరలో సముచిత నిర్ణయాలను తీసుకుంటుంది.

శ్రీ నారదాసు లక్ష్మణరావు(స్థానిక సంస్థలు - కరీంనగర్): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడంతోబాటు, వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పాడిపరిశ్రమను కూడా ప్రోత్సహించాలని సంకల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం. పాడిపరిశ్రమతోబాటు చేపలు, మేకలు మరియు గొర్రెల పెంపకం, కోళ్ల పరిశ్రమలను కూడా ప్రోత్సహిస్తే, వ్యవసాయం మీద పూర్తిగా ఆధారపడిన రైతులకు వీటి వల్ల లాభం చేకూరి, వారి ఆర్థిక పరిస్థితులు మెరుగయ్యే అవకాశం ఉంది కాబట్టి ఈ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించే అవకాశం ఉన్నదా? దయచేసి తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరమైనది. దాణాపై ఇస్తున్న 50శాతం సబ్సిడీని 70శాతానికి పెంచాలని మా కోరిక. మరి డిపార్టుమెంటులో పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో తెలియదు. ఇప్పుడిస్తున్న సబ్సిడీ తృప్తికరంగానే ఉన్నా ఇంకా కొంచెం పెంచితే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

శ్రీ సభావత్ రాములు నాయక్ : అధ్యక్షా, లీటరుకి రూ. 4/- పెంచాలని గౌరవ ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు. అయితే దీని వల్ల నేడు పెద్ద రైతులు ఎక్కువగా లబ్ధి పొందుతున్నారు. సన్నకారు, చిన్న కారు రైతులకు బాగా ఇబ్బంది ఉంది. పెద్ద రైతులకు ప్రయోజనం చేకూరడంతో ఇంకా ప్రభుత్వం మీద భారం పడే అవకాశం ఉంటుంది, ఆవిషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు నారదాసు లక్ష్మణరావు గారు మాట్లాడుతూ - పాడిపరిశ్రమతోబాటు ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తారా అని అడిగారు. తప్పనిసరిగా ప్రోత్సహిస్తాం. గొర్రెల పెంపకందార్లకు గొర్రెలు ఇచ్చే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాం. పాడి గేదెల కొనుగోలుకు స్త్రీ నిధి ద్వారా గౌరవ పంచాయతీరాజ్ మంత్రిగారి శాఖలో ఉన్న రూ.150కోట్లను 2015-16కి ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నాం. ఆ కార్యక్రమం జరుగుతోంది. చేపల పెంపకాన్ని కూడా ప్రోత్సహిస్తున్నాం. భూపాల్ రెడ్డిగారు దాణాకి సబ్సిడీ గురించి అడిగారు. అసలు ఇప్పటి వరకు పాడిగేదెలకు సబ్సిడీ దాణా లేదు. రైతులే సొంతంగా కొనుగోలు చేయవలసి వచ్చేది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఎవరైతే స్త్రీ నిధి ద్వారా ఋణాలు తీసుకొని పాడిగేదెలు కొంటున్నారో, అటువంటి వాళ్లకోసం ఆరు మాసాల కోసం రూ.6వేల దాణా తీసుకుంటే అందులో 50శాతం అంటే రూ.3,000/- సబ్సిడీ ప్రభుత్వం నుంచి ఇస్తున్నాం, మిగిలిన రూ.3,000/- రైతులు భరిస్తారు.

రాములు నాయక్‌గారు లీటరుకి రూ. 4/- చొప్పున ఇచ్చే ఇన్సెంటివ్ గురించి అడిగారు. గత 14సంవత్సరాలుగా ఈ ఇన్సెంటివ్‌ని రైతులు అడుగుతున్నారు. కానీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. టిఆర్‌యస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, పాడి రైతులందరూ నాదగ్గరికి

వస్తే వాళ్లని ముఖ్యమంత్రిగారి దగ్గరికి తీసుకెళ్లి ఇంటర్వ్యూ ఇప్పించాను. అన్నీ విన్న తర్వాత ముఖ్యమంత్రిగారు నవంబర్ ఒకటో తేదీ నుంచి లీటరుకి రూ. 4/- ఇవ్వడానికి అంగీకరించారు. రూ. 4/- ఇన్‌సెంటివ్ కంటె ముందు తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద రైతుల నుంచి పాల సేకరణ లక్ష లీటర్లు మాత్రమే ఉండేది. లీటరుకి నాలుగు రూపాయలు పెంచిన తర్వాత ఒక దశలో అది ఆరు లక్షల లీటర్లకు పోయింది. యావరేజ్‌గా సంవత్సరం పొడవునా నాలుగు లక్షల లీటర్ల పాలు ప్రతిరోజూ వస్తోంది. దానికి కావలసిన ఇన్సెంటివ్ పేమెంటు చేస్తున్నాం. చిన్నకారు, సన్నకారు రైతులను ప్రోత్సహించే కార్యక్రమం ఇది. మొత్తం 86,000 మంది రైతులు పాల ఉత్పత్తి చేస్తుంటే, అందులో 95శాతం మంది 25లీటర్లు పర్ డే ఉత్పత్తి చేసే వాళ్లున్నారు. 25లీటర్లకి మించి పాలు ఉత్పత్తి చేస్తున్న వాళ్లు కేవలం రెండు శాతం మంది మాత్రమే ఉన్నారు. ఇంకా దీన్ని ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రిగారు నా అధ్యక్షతన – పవర్ మినిస్టర్ జగదీష్ రెడ్డి గారు, ఆర్థిక శాఖామాత్యులు రాజేందర్ గారు, ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి గారితో క్యాబినెట్ సబ్‌కమిటీ వేశారు. పూర్తిగా స్టడీ చేసి డెయిరీని ఎలా అభివృద్ధి చేసుకోవాలో ఆలోచిస్తున్నాం. ఒకసారి మీటింగు కూడా జరిగింది. కర్ణాటక, గుజరాత్ వంటి ఇతర రాష్ట్రాలలో కమిటీపరంగా పర్యటించి, వాళ్ల పనితీరును బేరీజు వేసుకొని రాష్ట్రంలో పాడిపరిశ్రమని ఎంకరేజ్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**నిజాం చక్కెర కర్మాగారం పునఃప్రారంభం**

ప్రశ్న నెం. 1051(63)

సర్వశ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మహ్మద్ ఆలీ షబ్బీర్, ఎం.రంగారెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన పరిశ్రమల శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రస్తుతం నిజాం డెక్కన్ చక్కెర లిమిటెడ్ అనబడే నిజాం షుగర్ ఫ్యాక్టరీని శాశ్వతంగా మూసివేసిన విషయం వాస్తవమేనా;

ఆ) రాష్ట్రంలోని మూసివేసిన అనేక యూనిట్లను తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం ప్రకటించిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలనే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

గౌరవ పరిశ్రమలు, చేనేత, జౌళీ మరియు చక్కెర శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, డిసెంబరు, 2015న ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ (యన్‌డియస్‌యల్) lay-off ప్రకటించింది. నష్టాలు వస్తున్నాయని 2000సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం దాదాపు రూ.300కోట్ల పైన విలువైన ఆస్తిని రూ.36కోట్లకు యన్‌డియస్‌యల్‌కి/ ప్రైవేటు వ్యక్తులకు ముట్టజెప్పారు. ఈ ఫ్యాక్టరీలో 150మంది పర్మనెంట్ ఉద్యోగులు, 200కి పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, చాలా మంది డిపెండెంట్స్ పని చేస్తున్నారు. టిఆర్‌యస్ ఎన్నికల ప్రణాళికలో .. ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని మా పార్టీ భావిస్తోంది అని చెప్పారు. పునరుద్ధరిస్తామనే హామీ ఇచ్చారు. టిఆర్‌యస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానంలో – minimum inspection, maximum facilitation పేరుతో కొన్ని కొత్త కార్యక్రమాలు చేస్తున్నారు. కానీ పాత వాటి విషయంలో ఈ ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభిస్తోందని ఆన్ రికార్డు చెప్పడానికి నేను వెనకాడడం లేదు. అనేక అంశాలున్నాయి, మూలిగే పరిశ్రమలపై ఆస్తి పన్ను వేయడం, పన్నుల హేతుబద్ధీకరణ జరగకపోవడం వంటివి ఉన్నాయి. టియస్-ఐపాస్‌ను minimum inspection, maximum facilitation అనే మూల సూత్రంతో అమలు చేస్తున్నారు. సంతోషం, మేము కూడా స్వాగతిస్తాం, రాష్ట్రం అభివృద్ధి చెందాలి.

కానీ, మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆజంజాహీ మిల్స్, ఆల్విన్, ప్రాగాటూల్స్, హెచ్‌యంటి, ఐడిపియల్, హెచ్‌సియల్, యఫ్‌సిఐ గురించి ప్రస్తావించారు. యుపిఏ టైములో యఫ్‌సిఐకి సంబంధించి కొంత ప్రోగ్రెస్ జరిగింది. పాతబడ్డ, మూతపడ్డ పరిశ్రమలు పునరుద్ధరించాలన్నది పెద్ద కార్యక్రమం. కానీ నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి రైతు నోట్లో మట్టి కొడుతూ, ప్రైవేటు వ్యక్తులు అనేక ఇబ్బందులు కలిగిస్తూ, దాన్ని అప్పుల పాలు చేసి లేఆఫ్ ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వమే దాన్ని నడిపించాలనే డిమాండు ఉంది. ఎప్పటిలోగా ఓపెన్ చేస్తారు? చేస్తామనే హామీ ఉంది. దాని స్టేజ్ ఏమిటి? కేవలం లేదండీ, ఆ ఆలోచన లేదు అని సమాధానం చెప్పకుండా సీరియస్‌గా తీసుకొని స్పెసిఫిక్‌గా చెప్పండి. నిజాం టైములో పారిశ్రామిక ప్రగతి పేరుతో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారు, అందులో ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ఒకటి. ఇది చాలా చారిత్రాత్మకమైన ఫ్యాక్టరీ, ఎన్నో లాభాలు తెచ్చిన ఫ్యాక్టరీ ఆ లాభాలతో ప్రక్క రాష్ట్రాలలో చక్కెర మిల్లులు పెట్టిన పరిస్థితి ఉంది. కామధేనువు లాంటి ఫ్యాక్టరీ నేడు ఈ దుస్థితికి వచ్చింది. మీరు ఇచ్చిన హామీ ప్రకారం, మీరు ప్రభుత్వంలో ఉన్న నేపథ్యంలో రైతాంగం బకాయిలు, ఉద్యోగుల విషయంలో మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావుః అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ చక్కగా నడవడానికి ఏమి చేయాలి, ఏవిధంగా నిర్ణయాలు తీసుకోవాలనే ఆలోచనతో చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో 29.4.2015 నాడు ఒక కమిటీ వేయడం జరిగింది. గత సంవత్సరం జాతీయ స్థాయిలో షుగర్ ఇండస్ట్రీ కొలాప్స్ అయిన పరిస్థితుల్లో , కొనుగోలు చేయని పరిస్థితుల్లో, రేటు రాని పరిస్థితుల్లో, ఈ ఫ్యాక్టరీకి షుగర్‌కేన్‌ని సప్లై చేసిన రైతులను ఏరకంగానైనా కాపాడాలనే ఉద్దేశ్యంతో , అసలు ఇది యన్‌డియస్‌యల్ చేయవలసిన బాధ్యత అయినప్పటికీ, ఈప్రభుత్వం రూ.38.76కోట్లు రైతుల బకాయిలు చెల్లించే కార్యక్రమం చేయడం జరిగింది. గతంలో ఎప్పుడూ ఎవరూ చేయని విధంగా, ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీకి షుగర్‌కేన్‌ను సప్లై చేసే రైతులను కాపాడాలనే ఉద్దేశ్యంతో, ఈఫ్యాక్టరీ ఉత్పత్తి చేసే చక్కెరను సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు ద్వారా రాష్ట్ర అవసరాల కోసం కొనుగోలు చేసి ఆ రైతు బకాయిలను తీర్చడం జరిగింది. ఓవరాల్‌గా దీన్ని ఏమి చేయాలనే ఆలోచనతో ఒక కమిటీ ఏర్పాటు చేశాం. ఆ కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాత సరైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ఈ యన్‌డియస్‌యల్ ఆర్థిక పరిస్థితులు బాగా లేవనే ఆలోచనతో డిసెంబర్ 18, 2015న బిఐయఫ్‌ఆర్‌కి రెఫర్ చేయడం జరిగింది. దీన్నీ కాపాడడానికి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుంది. But we are waiting for the report.

అసలు ఈ పరిస్థితి రావడానికి కారణమేమిటి? గత టిడిపి పరిపాలనలో 2001-02లో దీన్ని టేకోవర్ చేసే ప్రయత్నం మొదలుపెట్టే నాటికి ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ కెపాసిటీ 9 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 10 లక్షల మెట్రిక్ టన్నులు ఉండేది. మంచిగా నడుస్తున్న ఫ్యాక్టరీని, ఉద్దేశ్యం ఏమిటో తెలియదు కానీ, దాన్ని టేకోవర్ చేయాలనే ఆలోచనతో ఆరోజున్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా, 2001-02 సంవత్సరం తర్వాత క్రమేపీ కొలాప్స్ అవుతూ క్రషింగ్ కెపాసిటీ రెండు లక్షల నుండి నాలుగు లక్షల మెట్రిక్ టన్నులకు వచ్చింది. మళ్లీ 2006లో పుంజుకొని క్రషింగ్ కెపాసిటీ 11.60 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఒక స్థాయికి వచ్చిన తర్వాత మళ్లీ 2006-07లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం - ఇది సక్రమంగా లేదని భావించి దీని మీద ఒక హౌస్ కమిటీ వేసింది. ప్రభుత్వం టేకప్ చేయాలనే ఆలోచనతో ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత క్రషింగ్ కెపాసిటీ మూడు, నాలుగు లక్షల మెట్రిక్ టన్నులకు పోయింది. చివరికి దీని క్రషింగ్ కెపాసిటీ కేవలం 1.50లక్షల మెట్రిక్ టన్నుల దశకు వచ్చింది.

మొదటి నుంచి కూడా అక్కడి రైతులకు, ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచిగా నడుస్తున్న టైములో దాన్ని చెడగొట్టింది గత ప్రభుత్వాలే. దీన్ని టేకోవర్ చేసే సందర్భంలో యన్‌డియస్‌యల్ 830 మంది ఉద్యోగులను తీసుకోవాలని కండిషన్ ఉంది. కానీ వాళ్లను

ఆ కంపెనీ తీసుకోలేదు. ఆ విషయాన్ని 2004 వరకు ఉన్నటువంటి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయకపోయినా వాళ్లను సపోర్టు చేసుకుంటూ వెళ్లారు. తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు కూడా 2004-13 వరకు వీళ్లు ఉన్న కండిషన్స్‌ను ఫుల్‌ఫిల్ చేయకపోయినా వాళ్లపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆ 830 మంది ఉద్యోగులను తొలగించడం జరిగింది. మంచిగా నడుస్తున్న దాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పింది, దాన్ని చెడగొట్టింది టిడిపి ప్రభుత్వమే. 2004-13వరకు ఆనాడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సరైన దిశలో నిర్ణయాలు తీసుకోని కారణంగా, సుమారుగా ఎనిమిది సంవత్సరాల పాటు ఉద్యోగుల విషయంలో గాని, రైతుల విషయంలో గానీ, క్రషింగ్ కెపాసిటీ పెరగకపోయినా గానీ పట్టించుకోలేదు, సరైన నిర్ణయం తీసుకోలేదు. ఈరోజు నిజాం షుగర్ ఫ్యాక్టరీ కొలాప్స్ కావడానికి కారణం ఆ ప్రభుత్వాలకు దూరదృష్టిలేకపోవడమే. రైతుల పరిస్థితులపై సరైన అవగాహన లేక, ఉద్యోగులకు న్యాయం చేయలేక చివరికి ఈ స్టేజీకి తీసుకురావడం జరిగింది. దీన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు ద్వారా చక్కెర కొనుగోలు చేసి ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బు ఇవ్వడం జరిగింది. దీన్ని రివైవ్ చేయడానికి చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన కమిటీ వేయడం జరిగింది. This issue is under Government's consideration. We are waiting for the report.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, గత ప్రభుత్వాలు చేసిన పాపమని అంటున్నారు, అది అయిపోయింది. మీరు అధికారంలోకి వచ్చి 21నెలలు అయింది. మీరు గత ప్రభుత్వం మీద నెట్టేసి, బిఐయఫ్ఆర్ కి రెఫర్ చేశామంటే ఎలా? ఒకసారి బిఐయఫ్ఆర్‌కి పోయిందంటే, ఎంత పర్ష్యూ చేసినా బాగా డిలే అవుతుంది. 2000సంవత్సరం నుంచి టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమి చేశాయి, హౌస్ కమిటీ రిపోర్టు అమలు కాలేదా? అన్యాయం అయిపోయింది, క్రషింగ్ బ్రహ్మాండంగా ఉన్నపుడు అలా చేశారు, హిడెన్ ఎజెండా ఉంది అన్నారు, ఇవన్నీ బాగానే ఉన్నాయి. మేము అపోజిషన్‌లో ఉన్నాం. రైతుల పట్ల మీకు మాకు ఇంట్రెస్ట్ ఉంది. మూత పడిన పరిశ్రమలను ఏమి చేస్తారో చెప్పండి. బ్రహ్మాండమైన పారిశ్రామిక విధానం తెచ్చిన ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు, ఉద్యోగులు రోడ్డున పడ్డారు. గుడ్డ కాల్చి ముఖాన వేస్తున్నారు. దయచేసి రెమిడియల్ స్టెప్స్ తీసుకోవాలని ఈ గౌరవ సభ ద్వారా అప్పీల్ చేస్తున్నాం. తెలంగాణ మేము ఇచ్చినా, ప్రజల తీర్పుతో మీరు అక్కడ ఉన్నారు. ఇప్పుడు మీరేమి చేస్తున్నారో చెప్పండి. కరవు పరిస్థితులున్నాయి. బిఐయఫ్ఆర్ అంటే ఇక అది అయిపోనట్లే. దయచేసి సీరియస్‌గా తీసుకొని నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి టేకోవర్ చేయండి. బ్లేమ్ గేమ్, షేమ్ గేమ్ ఆపండి. బ్లేమ్ గేముకు బదులు what is the solution అన్నది ఇంపార్టెంట్. దయచేసి స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావుః అధ్యక్షా, సొల్యూషన్ కోసమే కమిటీని వేశాం. రిపోర్టు రాగానే దాన్ని పరిశీలించి చర్యలు తీసుకునే కార్యక్రమం జరుగుతుంది. క్రషింగ్ కెపాసిటీ పూర్తిగా తగ్గిపోయింది. 11 లక్షల మెట్రిక్ టన్నుల క్రషింగ్ కెపాసిటీ ఉంటే నేడు 1.50 లక్షల మెట్రిక్ టన్నులకు వచ్చింది. వయబిలిటీకి కూడా ఇబ్బంది ఉంది. ఈ యూనిట్‌లో క్రషింగ్ చేయకపోయినా ప్రక్కన ఉన్న ఇతర ఇండస్ట్రీస్‌తో మాట్లాడి చెరకు పండించే రైతులకు ఇబ్బంది లేకుండా అక్కడికి డైవర్ట్ చేయడం జరిగింది. కమిటీ రిపోర్టు రాగానే పరిశీలించి, రైతులకు, ఉద్యోగులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. పరిశ్రమలు మూతపడ్డాయని అంటున్నారు. ఆ విధంగా మూతపడ్డ పరిశ్రమలు చాలా ఉన్నాయి, గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. ఐడియల్, ఆజాంజాహీ మిల్స్, ప్రాగాటూల్స్, ఎ.పి.రేయాన్స్, రిపబ్లిక్ ఫోర్జ్, హెచ్‌యంటి, నిజాం షుగర్ ఫ్యాక్టరీ విషయం .. it is under consideration of the Government. కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాత పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ః అధ్యక్షా, మా గౌరవ సభ్యులు సుధాకర్‌రెడ్డిగారు చాలా స్పెసిఫిక్‌గా అడిగారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని టిఆర్‌యస్ మ్యానిఫెస్టోలో చాలా క్లియర్‌గా పెట్టారు. అన్ని విషయాలు పూర్తిగా తెలుసుకున్న

తర్వాతే కదా ఎవరైనా ఏ అంశానైనా ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టేది. మిగతా పరిశ్రమలు కార్మికులకు సంబంధించినవైనా, ఈ పరిశ్రమ మాత్రం పంటలు పండించే రైతులకు సంబంధించింది. మంత్రిగారు ఫిగర్స్‌కు సంబంధించిన విషయంలో కన్‌ఫ్యూజ్ అవుతున్నట్లుగా ఉంది. ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ కెపాసిటీ 11 లక్షల మెట్రిక్ టన్నులని ఒకసారి, 9 లక్షల మెట్రిక్ టన్నులని మరొకసారి చెబుతున్నారు. కాని వాస్తవానికి నిజాం షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ కెపాసిటీ ఎప్పుడూ కూడా అంత లేదు. 2.5 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.5 లక్షల మెట్రిక్ టన్నులు, 4 లక్షల మెట్రిక్ టన్నుల కంటె ఎక్కువ ఎప్పుడూ క్రషింగ్ కాలేదు. కానీ మంత్రిగారు మాట్లాడుతూ 11 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 1.5 లక్షల మెట్రిక్ టన్నులకు క్రషింగ్ కెపాసిటీ పడిపోయిందన్నారు. ఫ్యాక్టరీ మూతపడితే నాలుగైదు సంవత్సరాలు రైతులు చేతులు ముడుచుకొని కూర్చోలేరు కదా, షుగర్‌కేన్‌కి బదులు కాటన్, మేజ్ లేదా ఇతర పంటలు వేసుకోవడానికి మొగ్గు చూపుతారు. షుగర్‌కేన్ ధర రావడం లేదు, ఫ్యాక్టరీ బంద్ అయిపోయింది, అటువంటప్పుడు రైతు నాలుగైదు సంవత్సరాలు వేచి చూస్తూ కూర్చోలేడు.

ఈ ఫ్యాక్టరీకి సంబంధించి చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో వేసిన కమిటీ రిపోర్టు ఇచ్చిందని పేపర్లలో వచ్చింది. ఆ కమిటీ రిపోర్టు ఎప్పుడు వచ్చింది, గవర్నమెంట్ ఉద్దేశ్యం ఏమిటి? పత్రికలలో వచ్చింది కరెక్టా, కాదా? మీ హయాంలో ఇలా జరిగింది, మా హయాంలో ఇది చేశాం అనేది గాకుండా ఇప్పుడు ఏమి చేయబోతున్నారో చెప్పండి. మీ మ్యానిఫెస్టోలో పెట్టారు కదా, దానికి కట్టుబడి ఉండాలి. ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నారు? స్పష్టంగా సమాధానం చెప్పండి. ఐడిపియల్ మూత పడింది, హెచ్‌యంటి, హెచ్‌సియల్ మూత పడిందని అంటున్నారు, దానికి దీనికి ఏమి సంబంధం?

11.20 ఉ. శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, షబ్బీర్ అలీ గారు నిజాం ఫ్యాక్టరీకి అంత క్రష్ చేసే కెపాసిటీ లేదు అన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన లెక్కల ప్రకారం 1990–91వ సంవత్సరంలో 11.49 లక్షల మెట్రిక్ టన్నులు 1991–92లో 11.12 లక్షల మెట్రిక్ టన్నులు, 1994–95లో 9.5లక్షల మెట్రిక్ టన్నులు, 1995–96లో 9.66 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. రైతాంగానికి నష్టం రాకుండా ఉండటం కొరకు ఇతర ఫ్యాక్టరీలతో కో- ఆర్డినేట్ చేసి క్రషింగ్ చేయించడం జరిగింది. పౌర సరఫరాల విభాగం వారే కొను గోలు చేసేటట్టుగా చేసింది. రైతాంగానికి చెల్లించే బకాయి లను కూడా రూ.32 కోట్లు ప్రభుత్వమే చెల్లించడం జరిగింది. దీనిని సరిచేయాలంటే కొంత సమయం పడుతుంది. మంచి ఉద్దేశంతోనే ముఖ్యమంత్రిగారు చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీ వేసారు. కమిటీ రిపోర్ట్ వచ్చిన తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

**ఒప్పంద సిబ్బందిచే గ్రామ పరిపాలన**

ప్రశ్న నెం . 1237(30)

శ్రీ వి. భూపాల్‌రెడ్డి, ఎం. ఎల్.సి.:– గౌరవనీయులైన పంచా యతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమా చారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని అనేక గ్రామ పంచాయతీలలో విధు లను ఇంచార్జ్ కాంట్రాక్ట్ సిబ్బంది నిర్వహిస్తున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) 3 లేదా 4 గ్రామాల విధులను ఒక అధికారికి అప్పగించడం వల్ల గ్రామ పరిపాలన స్తంభించిపోతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక వివ రాలు ఏమిటి; ఎప్పటిలోగా ఈ సమస్యను పరిష్కరించడ మవుతుంది?

గౌరవ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు (శ్రీ కె. తారక రామారావు):– అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. భూపాల్ రెడ్డి: అధ్యక్షా, నేను ఇలాంటి సమా ధానం వస్తుందని అనుకోలేదు. నేను కూడా చాలా సంవత్స రాలుగా పంచాయితీ రాజ్ వ్యవస్థలో మండల ప్రెసిడెంట్‌గా, పంచాయితీ సమితిలో ఒక మెంబర్‌గా, ఆ ప్రాంతంలో సమ స్యలు తెలిసిన వ్యక్తిగా మాట్లాడుతున్నాను. నాకు తెలిసి ఒక్క

మెదక్‌లోనే 10,000 మంది కాంట్రాక్ట్ పనివారు ఉన్నారు. గత 20 సంవత్సరాలుగా నేను అక్కడ పనిచేస్తున్నాను. మొన్న జనరల్ బాడీ మీటింగ్‌కు వెళ్లినప్పుడు వాళ్లని అడిగితే వాళ్లు ఇంకా కాంట్రాక్ట్ మీదనే పనిచేస్తున్నాం, రూ.2,000, రూ.3,000 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. మంత్రిగారిని కోరుతున్నాను వారికి ఎలాంటి సాయం అందజేయ గలుగుతారు? కొంతమందికి రూ.10,000లు, రూ.12,000 సంపాదించే ఉద్యోగాలు దొరుకుతున్నాయి కాని దొరకని వారు అలానే ఉంటున్నారు, వారి నుండి సరైన వివరాలు సేకరించి వారిని పర్మినెంట్ చేస్తే వారు సంతోషిస్తారు, వారు కృతజ్ఞతలు తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నారు, ప్రభుత్వం ఆ పని చేస్తుందని ఆశిస్తున్నాను.

ఒక్కొక్క కార్యదర్శి 5 పంచాయితీలకు కలిపి ఉంటున్నారు. అన్ని పథకాలు వస్తున్నాయి, కాని పాత సర్పంచులే ఇంకా పర్మిషన్స్ ఇస్తున్నారు. కార్యదర్శులను పెడితే మనకు సరైన వివరాలు వస్తాయి, ఆదాయం వస్తుంది, ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుంది. నీటి వ్యవస్థను కూడా అంతగా పట్టించుకోవడం లేదు. పాఠశాలలో కూడా 20 సంవత్సరాలు స్వీపర్స్‌గా పనిచేస్తున్నారు. స్వీపర్స్, అటెండర్స్ ఎప్పటికైనా రెగ్యులర్ అవుతామని ఎదురుచూస్తున్నారు. కొంతమంది రిటైర్ అయిన వాళ్లు కూడా ఉన్నారు. కాబట్టి వారిని కూడా దృష్టిలో పెట్టుకొని, ఏం సాయం చేస్తారని అడుగుతున్నాను?

శ్రీ కె. తారక రామారావుః అధ్యక్షా, కాంట్రాక్ట్ సెక్రటరీస్ ఉన్నారా? అంటే దానికి లేరు అని సమాధానం చెపుతున్నాను. 18 మంది మాత్రమే కాంట్రాక్ట్ సెక్రటరీస్ ఉన్నారు. వారిలో 4,012 మంది ఫుల్ టైం వర్కర్స్ ఉన్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిస్‌లో చాలా పెద్ద మొత్తంలో ఉన్నారు. 2007 వరకు ప్రతి గ్రామానికి ఒక కార్యదర్శి ఉండేవారు. తరువాత విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్‌ని కూడా బదిలీ చేయడం జరిగింది. తరువాత క్లస్టర్ల విధానం వచ్చింది. 8,770 గ్రామ పంచాయితీలు ఉంటే, ఈనాడు 5,080 క్లస్టర్స్ ఉన్నాయి. అందులో 3,700 మంది పంచాయితీ రాజ్ సెక్రటరీస్ పనిచేస్తున్నారు.

ముఖ్యమంత్రి సమక్షంలో ఒకసమీక్షజరిగింది. ప్రస్తుతం ఉన్న 1778 ఖాళీలను పూర్తి చేయాలని, పంచాయితీ కార్యదర్శుల నియామకం జరగాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. స్థానిక సంస్థల బలోపేతానికి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వారు చెప్పిన కాంట్రాక్ట్ పద్ధతిలో చేసే వారిని కూడా గుర్తించి ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ ముఖ్యకార్యదర్శి, పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. వచ్చే సమావేశాల కల్లా ఒక స్పష్టత తీసుకొని వచ్చి సమాధానం ఇస్తామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః సమయాభావం వల్ల మిగతా ప్రశ్నలను వాయిదా వేయడం అయ్యింది.

## 2.ANNOUNCEMENT

A) MR. CHAIRMAN: I have received the following message from the Speaker of Telangana Legislative Assembly that in accordance with the Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Assembly I transmit each of the following Bills as passed by the Telangana Legislative Assembly on 21-03-2016:

1. The Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2016 (L.A. Bill No. 1 of 2016) (As passed by Telangana Legislative Assembly

2. The Telangana Municipalities (Amendment) Bill, 2016 (L.A. Bill No. 2 of 2016) (As passed by Telangana Legislative Assembly)

3. The Telangana Value Added Tax (Second Amendment) Bill, 2015 (L.A. Bill No. 8 of 2016) (As passed by Telangana Legislative Assembly)

4. The Telangana Value Added Tax (Third Amendment) Bill, 2015 (L.A. Bill No. 9 of 2016) (As passed by Telangana Legislative Assembly)

5. The Telangana Value Added Tax (Fourth Amendment) Bill, 2015 (L.A. Bill No. 10 of 2016) (As passed by Telangana Legislative Assembly)

## B. ప్రత్యేక ప్రస్థావన

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః ఈ రోజు ప్రపంచ నీటి దినోత్సవం. దయచేసి మీరు అనుమతి ఇస్తే దానిని

తీర్మానం చేస్తే బాగుంటుంది అనేది నా ఉద్దేశ్యం. అంతేగాని రూల్స్ పర్మిట్ చేయవనే ఉద్దేశంతో నేను చెప్పడం లేదు. నేను మీరు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాను.

జలసంరక్షణ కొరకు దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా నిపుణులు ఇచ్చిన సర్వే ప్రకారం వచ్చే 15 సంవత్సరాలలో 60% మాత్రమే మనకు జలం లభిస్తుంది, 40%కి నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని, పెద్దల సభ ద్వారా, మీ ద్వారా కోరేది ఏమంటే జల సంరక్షణకు ప్రజలను భాగస్వామ్యం చేసి, సామాజిక బాధ్యతలో భాగంగా వీరికి కార్యక్రమాలలో అవగాహన కల్పించాలి.

అనుమతులు ఇచ్చేటప్పుడు, కొన్ని ఇళ్లలో కూడా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలి. మహారాష్ట్రలో నీటిని దుర్వినియోగం చేసే కార్యక్రమాలను బ్యాన్ చేశారు. ఉదాహరణకు వంద రిసార్ట్‌లలో పది వేల నుండి యాభై వేల లీటర్ల వరకు నీటి అవసరం ఉంది. కాబట్టి ప్రభుత్వం ద్వారా నేను కోరుకునేది ఏమంటే నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న పరిస్థితులలో, ప్రభుత్వం ఇలాంటి చట్టాలను మేలుకొలిపి, సాంస్కృతిక, ఆచారాలకు వ్యతిరేకంగా మేము మాట్లాడటం లేదు. పొదుపు చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఒక సంకల్పంతో, ఒక ప్రతిజ్ఞతో అందరం భాగస్వాములై రాష్ట్రప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడతారని ఆశిస్తూ, రానున్న రోజులలో నీటి హక్కు కూడా వచ్చే అవకాశం ఉంది. నీటిని పొందే హక్కు కూడా వస్తుంది కాబట్టి జలాన్ని కాపాడే చర్యలన్నింటిని చేపడతారని ఆశిస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను అధ్యక్షుల వారికి అందజేయడం జరిగింది)

### C. వాయిదా తీర్మాన తిరస్కరణ

మిస్టర్ ఛైర్మన్: షబ్బీర్ ఆలి గారు చేసిన కరీంనగర్ జిల్లా వీణవంకలో మహిళలపై ఘోర అత్యాచారం, వరంగల్ జిల్లాలో ఇద్దరి గిరిజన మహిళల అపహరణ, అత్యాచారం, హత్య వంటి అకృత్యాలు, మహిళలపై దాడులు తెలంగాణ రాష్ట్రంలో పెరిగి పోయాయి. కావున ఈ విషయమై చర్చించాలంటూ వచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

టీ విరామం కొరకు సభను 10 నిమిషాలపాటు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 11.34 a.m. for tea break for ten minutes)

11.40 ఉ. (టీ విరామం అనంతరం సభ 11.55 నిమిషాలకు పునః ప్రారంభమైనది. అధ్యక్ష స్థానంలో గౌరవ డిప్యూటి ఛైర్మన్ ఉన్నారు.)

### III. లఘు చర్చ :

### రాష్ట్రంలోని అనావృష్టి పరిస్థితులపై స్వల్పకాలిక చర్చ

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం- వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్న అనావృష్టి పరిస్థితుల మీద నీటి ఎద్దడిపై, పశుగ్రాస కొరతపై లఘు చర్చ కొనసాగుతోంది. ఈ లఘు చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 22 నెలల్లో ఏమి చేయాలో, long term policies ఏమి తీసుకోవాలో, తొందరగా relief ఇచ్చే చర్యలు తీసుకునే దానిమీద, స్పష్టమైన అవగాహనతో మేము చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని మీ ముందు ఉంచాల్సిన అవసరముంది. ఇవ్వాళ చాలా రాజకీయ అనుభవం ఉన్న ఎల్ఓపి గారు, అలాగే ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని ఎక్కువగా పరిపాలించిన కాంగ్రెస్ సభ్యులు, "ఈ 22 నెలల్లోనే రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యల వలన కరువు వచ్చిందని" మాట్లాడటం చాలా దురదృష్టకరం. ఇవ్వాళ కరువు వచ్చిన తర్వాత అనేక మంది వ్యక్తులు గాని, సంస్థలు గాని, రాజకీయ పక్షాలు గాని ఒకటే చెబుతున్నాయి. "కరువుకు సంబంధించిన చర్యలు సరిగ్గా చేపట్టలేదు, కేంద్రప్రభుత్వం దగ్గర సరిగ్గా represent చేయట్లేదు, సరియైన అంచనాలు వేయలేదు, వేసిన వాళ్లందరినీ convince చేయలేదు కాబట్టి, ఈ కరువును నివారించే విధంగా చర్యలు చేపట్టాలని" చెప్పడం జరిగింది.

ఎల్ఓపిగారు ఈ కరువుకి కారణం ఏమిటని చెబుతూ, "మేము ఉన్నప్పుడు నాగార్జునసాగర్ రెండు పంటలిచ్చేది, నీళ్లు కూడా సమృద్ధిగా ఉండేది, చెట్లు కూడా ఎక్కువగా ఉండేవి" అనే విధంగా చెప్పడం జరిగింది. నాగార్జునసాగర్,

పైన శ్రీశైలం ప్రాజెక్టులు గత 10 సంవత్సరాలుగా రెండు పంటలు ఇస్తున్నాయని ఎల్ఓపిగారు చెప్పారు. అధ్యక్షా, గత 10 సంవత్సరాల నుంచి మనం చూసినట్లయితే, మన ప్రాంతాలైన నల్గొండ, కోదాడ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ మిగతా ప్రాంతాలలో 3 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులు మొదటి పంటకోసం ఆశగా ఎదురు చూసినప్పటికీ రాకపోతే, రెండవ పంట కోసం ప్రతి చేనులో క్రేన్‌లతో మట్టిని తొలగించడం మీరు చూసే ఉంటారు. కారణం గత 2 దశాబ్దాలుగా పరిపాలించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి రావల్సిన నీటికోసం ఎప్పుడైన పట్టించుకున్నారా? కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, పోతిరెడ్డిపాడు ద్వారా అక్రమంగా మొత్తం నీటిని దోచుకుంటే, వారిని ఎప్పుడైనా నిలువరించారా? ఇవ్వాళ రెండు పంటలు కాదు, ఒక్క పంటకు కూడా నీళ్లు రాకపోవడానికి కృష్ణా బేసిన్‌లోని నీళ్లు మనకు రాకపోవడానికి కారణం గత పాలకులు. వారు నాగార్జునసాగర్ కట్టింది మేమే అని చెబుతున్నారు. కానీ ఇవ్వాళ ఆ నాగార్జునసాగర్‌ని ఎండబెట్టింది కూడా ఈ కాంగ్రెస్ పార్టేనని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఎందుకంటే మనకు రావల్సిన నీటి వాటా, నికర జలాల నుండి కాకుండా, మిగతా జలాలని కూడా తీసుకెళతామని చెప్పి, పోతిరెడ్డిపాడు ద్వారా తీసుకెళ్లి, మిగతా వాటిని కృష్ణా బేసిన్‌లో, కృష్ణా నది, ఉపనది మీద అనేక ఆనకట్టలు, బ్యారేజిలు కట్టుకోవడం వల్ల, మనకు రావల్సిన నీళ్లు రాకుండా ఉన్నప్పుడు, గత 10 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కరోజు కూడా మాట్లాడలేదు. అందుకే ఇవ్వాళ కృష్ణా, శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో నీళ్లు రాకపోవడానికి, వచ్చిన నీటిని అక్రమంగా తరలించుకుంటే, ఈ నాగార్జునసాగర్ కట్టిన తర్వాత డెడ్‌స్టోరేజి ఉన్నప్పుడు కూడా మాకు రావల్సిన వాటా ఖచ్చితంగా రావాలని చెప్పి, వాళ్ల పోలీసులు వచ్చినప్పుడు అడ్డుకొని, తెచ్చుకున్న చరిత్ర తెలంగాణ ప్రభుత్వం వచ్చిన ఈ 22 నెలలలోనే జరిగింది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వంలో జరగలేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

12.00 మ.

ఆ నాడు గోదావరి నదిపై అనేక ఆనకట్టలు, బ్యారేజీలు అక్రమంగా నిర్మిస్తూపోతుంటే, వాటిని మీరు నివారించలేకపోయారు. కాంగ్రెస్ పార్టీయే ఆ నాడు మహారాష్ట్రలోను, ఇక్కడ ఉమ్మడి రాష్ట్రంలోను అధికారంలో ఉన్నప్పటికీ ప్రయోజనం లేకపోయింది. అక్రమంగా వాళ్లను ప్రాజెక్టులు కట్టుకోనిచ్చారు. మనకు న్యాయబద్ధంగా రావలసిన వాటాను రాకుండా చేసారు. అందుకే ఈ రోజు శ్రీరాంసాగర్‌లో చుక్క నీళ్లు లేవు. జూరాలలో అదే పరిస్థితి. నిజాం సాగర్ పూర్తిగా ఎండిపోయింది. సింగూర్ ప్రాజెక్టు ఏరియాలో పిల్లలు క్రికెట్ ఆడుతున్నారని నిన్న ఎల్.ఓ.పి.గారు చెప్పారు. వీటన్నిటికీ కారణం మీరా, మేమా? అధికారంలోకి వచ్చిన ఈ ఇరవై రెండు నెలల నుండి మేము చేయవలసిందంతా చేస్తున్నాము. జరిగినదానికి కారణం మీరు మాత్రమే అని మేము ఘంటాపథంగా చెబుతున్నాము.

మనకు వరంగా లభించిన చెరువులను మీ హయాంలో పట్టించుకోలేదు. వాటిని ధ్వంసం చేసింది ఎవరు? వాటికి నిధులు కేటాయించకుండా, అవి అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోకుండా, ఏ నాడూ ఒక తట్టెడు మట్టి కూడా తియ్యకుండా, చెరువులను నిర్వీర్యం చేసారు. కాని మేము అధికారంలోకి రాగానే వాటిని పునరుద్ధరించడానికి పూనుకున్నాము. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులకు ఆనాటి వైభవాన్ని తీసుకువస్తున్నాము. ఇవన్నీ తెలిసి కూడా, ఈ ఇరవై రెండు నెలల కాలంలోనే కరువు వచ్చిందని చెప్పడం దురదృష్టకరం.

అదే విధంగా ఈనాడు మనకు కరువు ఏర్పడడానికి మరో ముఖ్య కారణం అడవుల ధ్వంసం. అడవులు బాగా ఉన్న ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్‌లలోని కొంత ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసాయి. కాని మిగిలిన ప్రాంతాల్లో వర్షాలు కురవలేదు. మనకు 24 శాతం వరకు అడవులు ఉన్నాయని చెప్పుకుంటున్నాము. ఉన్నది అటవీ ప్రాంతమే తప్ప, అడవులు ఎక్కడ ఉన్నాయి అధ్యక్షా? వాటిని రక్షించకుండా, భక్షించింది మాత్రం కాంగ్రెస్ పార్టీ వాళ్లేనని మనవి చేస్తున్నాను. ఈ విధంగా నీటిని ప్రాజెక్టుల ద్వారా రాకుండా చేసినా, చెరువులను నిర్లక్ష్యం చేసినా, అడవులను

పూర్తిగా ధ్వంసం చేసినా అది గత అరవై సంవత్సరాల పాటు కేంద్రంలోగాని, రాష్ట్రంలో గాని, కాంగ్రెస్ చేసిన పాలన వల్లనే. అంతేగాని మా ఇరవై రెండు నెలల్లో వచ్చింది కాదు.

అదే విధంగా కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతూ, ఇతర పార్టీల నుండి మా పార్టీలో చేరడం గురించి వ్యాఖ్య చేసారు. అది కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్య అని ఎల్.ఓ.పి.గారు చెప్పడం, అది ఈ రోజు పేపర్లో కూడా రావడం దురదృష్టకరం. ఈ రోజు మేము తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత అన్ని రాజకీయ పక్షాలను కలుపుకుని పోతున్నాము.

అనేక పార్టీలు ఈ రోజు మాతో కలిసి పోతున్నాయి. కాంగ్రెస్ కావచ్చు, తెలుగుదేశం కావచ్చు, వైఎస్ఆర్ కాంగ్రెస్ కావచ్చు, బిఎస్‌పి కావచ్చు. రాజకీయాలకు అతీతంగా ఎంతోమంది టిఆర్ఎస్ పార్టీతో కలుస్తున్నారు. ఒక సభ్యుడు మూఢ నమ్మకంతో మాట్లాడితే, అది కాంగ్రెస్ పార్టీ విధానంగా ఎల్.ఓ.పి. గారు చెప్పారంటే, అది కాంగ్రెస్ పార్టీ యొక్క దివాళా కోరుతనాన్ని సూచిస్తున్నదని మీ ద్వారా తెలియ జేస్తున్నాను. అంటే అడవులను ధ్వంసం చేసింది వాళ్లు, చెరువులను పాడుచేసింది వాళ్లు, ప్రాజెక్టుల ద్వారా నీళ్లు రాకుండా చేసింది వాళ్లు. కాని వారు మేము అడుగుపెట్టాక ఇలా వచ్చిందనే మూఢనమ్మకంతో మాట్లాడుతున్నారు. మీ పాలన ఏమిటి, మీ పాలసీ ఏమిటి, అసలు మీ విధానం ఏమిటి అని మీ ద్వారా వారిని నేను అడగదలచుకున్నాను. మీరు గత ఆరు దశాబ్దాలుగా చెరువులను పట్టించుకోలేదు. మీరు ధ్వంసం చేసిన చెరువులను మేము పునరుద్ధరించడమే కాకుండా ...

(అంతరాయం)

అధ్యక్షా, వారు చెప్పింది మేము విన్నాము. మేము మాట్లాడేటప్పుడు వారు అడ్డు తగలడం కరెక్టు కాదు. చెరువులను మేము పునరుద్ధరించే ప్రక్రియలో భాగంగా, వరంగల్ జిల్లాలో కడియం శ్రీహరిగారి నియోజక వర్గంలో పాలకుర్తిగాని, స్టేషన్ ఘన్‌పూర్‌గాని, జనగాం గాని, ఎండిపోయిన చెరువులను అన్నిటినీ బాగుచేసుకోవడమే కాకుండా, వందకు పైగా చెరువులకు ఎండాకాలంలో సైతం నీటి వసతి కల్పించాము. ఎంత కష్టమైనా, కరెంటుకి కొరత ఉన్నా, మేము చెప్పిన పనిని చేసి, చూపించాము. పద్నాలుగు ప్రాజెక్టులున్నప్పటికీ, నీళ్లు లేవు. అరవై శాతం బోర్లమీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు. కరవుని దృష్టిలో పెట్టుకుని, ఎంత ఖర్చయినా ఆలోచించకుండా, కరెంటును కొని, రైతన్నలకు అందించి, ఇబ్బంది లేకుండా చేసిన చరిత్ర మాది. చెరువులను నింపుకున్నాము, కరెంటును అవసరమైనంత మేరకు, సమృద్ధిగా ఇచ్చాము.

కరవు రాబోతుందంటే, ప్రజలు తండోపతండాలుగా వలసలు పోతుంటారు. కాని మా పార్టీ అధికారంలోకి వస్తూనే, కరవు వలన ప్రజలు ఇబ్బంది పడకూడదని, వెయ్యి రూపాయల పింఛను ఇస్తున్నాము. కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి, మనిషికి ఆరు కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాము.

నిన్న మన సభ్యులు కర్నె ప్రభాకర్‌గారు మాట్లాడుతూ, ఆ రోజు మనిషికి కూలి రూ.15 ఇచ్చినట్లుగా చెప్పారు. కాని ఈ రోజు ముప్పై ఐదున్నర లక్షల కుటుంబాలను బియ్యం సరఫరా చేయడం గాని, పింఛన్ పథకం ద్వారాగాని ఆదుకోవడం జరుగుతున్నది. అందువల్ల ఈనాడు ఎప్పుడూ లేనంత కరవు, అనావృష్టి ఉన్నప్పటికీ ప్రజలు కడుపు నిండా అన్నం తింటున్నారు. ఈ రోజు నీటి ప్రాజెక్టుల గురించి కూడా ముందు చూపుతో వ్యవహరిస్తున్నాము.

కాబట్టి మాకు ఒక ఐదు సంవత్సరాల సమయం ఇచ్చి, అప్పుడు తప్పుపట్టండి. కాని ఇరవై రెండు నెలల్లోనే కరవు మా వల్లనే వచ్చిందని చెప్పడానికి వారికి నోరెలా వచ్చిందని అడుగుతున్నాను. అలాగే మంచినీటి ఎద్దడి గురించి సభ్యులు మాట్లాడారు. మన ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. దాహం వేసినప్పుడే బావి తవ్వవద్దని. భారతదేశంలోనే అత్యుత్తమ పథకం మిషన్ భగీరథ. వచ్చే రెండు సంవత్సరాలలో ఎంత కరవు ఉన్నా, అనావృష్టి ఉన్నా, ఒక్క ఆడబిడ్డ కూడా మంచినీటి కొరకు బిందె పట్టుకుని, బయటకు రాకూడదనే ఉద్దేశ్యంతో, ఇంటింటికి నల్లా ద్వారా మంచినీటిని అందించే గొప్ప పథకం ఇప్పటికే మొదలుపెట్టడం జరిగింది. పది నియోజక వర్గాలలో ఈ రెండు నెలల్లోనే పూర్తి చేయబోతున్నామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఊర్లలో నీటి ఎద్దడి ఎక్కడెక్కడ ఉన్నా, అక్కడ బోర్లను డీపెనింగ్ చేయడం, లేదా కొత్త బోర్లకు పర్మిషన్ ఇవ్వడం గాని, లేదా ఇతర చోట్ల నుండి నీటిని తెచ్చుకోవడం గాని, ఇటువంటి కార్యక్రమాలకు కలెక్టరుకి రూ.10 కోట్ల చొప్పున శాంక్షన్ చేయడం జరిగింది. అదికాక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సంబంధించిన Constitutuency Development Fund (CDF) ద్వారా, లేదా ముఖ్యమంత్రిగారి ఫండ్ ద్వారా ఎక్కడ అవకాశముంటే అక్కడనుండి నిధులు ఇస్తున్నాము. ఈ నీటి ఎద్దడి సమస్యను చర్చించడం కొరకు మేము లెజిస్లేచర్ పార్టీ మీటింగ్ పెట్టుకున్నామంటే మా చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు.

కొందరు మేము కరవు మండలాలను తక్కువ ప్రకటించామని, కరువు సహాయం తక్కువ మొత్తంలో కోరామని చెబుతున్నారు. మండలాలు ఎన్ని ఉండాలి, ఎన్ని ఉండకూడదు అనే విషయంలో కేంద్రం కొన్ని మార్గదర్శకాలు ఇచ్చింది.

వర్షపాతం గురించి కూడా కొన్ని నిబంధనలు ఉన్నాయి. తెలంగాణ ప్రాంతానికి ఎంత కరవు సహాయం అందాలో అంత మొత్తాన్ని కేంద్రం నుండి పొందే ప్రయత్నం ఈ ప్రభుత్వం తప్పకుండా చేస్తుంది. బిజెపి సభ్యులు రామచంద్రరావు గారు కూడా చెప్పారు కేంద్రం నుండి సహాయం పొందే విషయంలో మేము సహకరిస్తామని. అయ్యా, ఈ విషయంలో మేము కేంద్రానికి ఆరుసార్లు రిప్రజంటేషన్ ఇచ్చినాము. కరవు పరిస్థితి గురించి వారికి వివరించి చెప్పాము. వారు మనకు రూ.790 కోట్లు మంజూరు చేసినప్పటికీ, విడుదల చేసింది మాత్రం రూ.50 కోట్లు మాత్రమే. మా వ్యవసాయ శాఖ మంత్రిగారు, ఇరిగేషన్ శాఖ మంత్రిగారు ఆఖరికి మా ముఖ్యమంత్రిగారు కూడా ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేయడం జరిగింది. అన్ని రాజకీయ పక్షాలు అడుగుతూనే ఉన్నాయి. మేము శాస్త్రీయ పద్ధతిలో కరవు మండలాలను ప్రకటించి, ఎన్నో రిప్రజంటేషన్లు ఇచ్చినప్పటికీ, ఈ రోజుకీ నిధులు విదల్చకుండా, మీ కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుంటే, మీ యొక్క బాధ్యత లేదా? మీరు ఎందుకు అడగడం లేదు. ఈ రోజు ఇక్కడ కన్నీటి తుడుపుగా మాట్లాడ్డం సబబు కాదు.

ఇక్కడ ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారని చెప్పి, మూడువేల కోట్లు కాదు, ఐదు వేల కోట్లు ఇప్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను అధ్యక్షా. జాతీయ పార్టీ అని చెప్పుకుంటున్న వాళ్లు ప్రజల సమస్యల గురించి కాకుండా, రాజకీయం చేసి మాట్లాడ్డం దురదృష్టకరం. ఇన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, మేము ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాము. అంతకుముందున్న ప్రభుత్వాలు ఎప్పుడూ అలాంటిది ఇచ్చి ఎరగవు. మొట్టమొదటిసారిగా మేము వచ్చిన తరువాత రూ.485 కోట్లు విడుదల చేసాము. ఆ నాడు కేవలం ఆంధ్ర ప్రాంతానికే ఈ సబ్సిడీ ఇచ్చినప్పుడు, తెలంగాణ ప్రాంత నాయకులు ఎవరూ నోరు మెదుపలేదు. మేము వచ్చాక ఆ పని చేసాము. ఎర్రమొక్క జొన్న రైతులకు కూడా సహాయం అందజేసాము.

చివరిగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. కరవుగాని, అనావృష్టిగాని ఒకరోజులో వచ్చేది కాదు. కొన్ని దశాబ్ధాలుగా పాలకులు చేసిన అనాలోచిత పనుల వల్ల, వారు పట్టించుకోక పోవడం వల్ల చెరువులు, అడవులు నాశనం కావడం వల్ల, మనకు ఈ దుస్థితి ఏర్పడింది. ఈ రోజు మేము వాటి అభివృద్ధికి పాటుపడుతున్నాము. మంచినీటి కొరతను తీర్చడానికి నిధులు కేటాయించుకున్నాము. మేము కూడా Constiutuency Development Fund ద్వారా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాము. మా ప్రజాప్రతినిధులందరికీ ముఖ్యమంత్రిగారు ఒకటే ఆదేశం ఇచ్చారు. పశుగ్రాసం కొరత గాని, మంచినీటి ఎద్దడి కావచ్చు, రైతులకు అందించే సహాయం కావచ్చు, ఎక్కడికక్కడ మీరు కథానాయకులై, ఆ ప్రాంతంలో ఉండి, వారి కష్టాలు తీర్చవలసిన బాధ్యత మా అందరి మీద ఉందని చెప్పారు.

మీకు కూడా మనసున్నట్లయితే, వాస్తవాలను గ్రహించినట్లయితే, మీరు ఈ ప్రాంత ప్రజల యొక్క శ్రేయోభిలాషులనుకుంటే రాజకీయాలకు పోకుండా, కేంద్రాన్ని సహాయం కొరకు అడగండి, ఈ పరిస్థితిని ఎదుర్కోవడంలో ప్రభుత్వానికి సహకారం అందించండి అని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను. జై తెలంగాణ.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, thank you very much for giving me the opportunity to speak on the short discussion on drought situation in the State of Telangana. Sir, the State of Telangana has received much less rainfall during South-West and North-East Monsoons of 2014-2015. Yet, the Government stated that Gross State Domestic Product (GSDP) is estimated to grow at an impressive rate of 11.7% in the year 2015-2016 i.e. at the current prices as per the advanced estimates despite negative growth in agriculture and allied sectors in the year 2014-15. The GSDP grew by 13.4% at current prices as per the revised estimates. In 2015-2016 the primary sectors comprising Agriculture and allied sector registered a negative growth of 1.5% at constant prices with crop sector showing negative growth of 18.2% due to adverse seasonable conditions.

Sir, what has happened in the past two years, that because of huge deficit in the rainfall, the commodities, various farm sector produce have literally fallen down. The socio-economic outlook clearly mentions that there is a huge deficit in the produces i.e. Pulses (-15%), Food Grains (-13%), Groundnut (-19%), Soya bean (-3%), Oilseeds (-25%), Sugarcane (-9%), Cotton (-14%). Sir, when you see this overall, there is a huge shortfall in the production in the agriculture sector. The production of Food Grains including cereals, millets and pulses have fallen by 33% to 45.5 Lakh tons in current agricultural year as against 72.2 Lakh tons in the year 2014-15.

Oilseeds, Sir, similarly, output has came down by 34% from 4.73 Lakh tons this year to 3.22 Lakh tons from last year. Production of cash crops like Sugarcane I said all have dropped down. So these conditions, which prevailed in the State, the Government of Telangana had sought relief from the Central Government for an assistance of Rs.3065 Crores. After the visit of Central team the High Level Committee chaired by Union Home Minister, sanctioned Rs. 791 Crores from National Disaster Relief Fund for the State of Telangana.

Sir, the Hon'ble Deputy Chief Minister has pointed out in the Statement given to us that out of approved Rs.791 Crores, the Government of India has released only Rs. 56 Crores. This is very sad state of affairs. Now this step-motherly treatment with Telangana is not very good. The people of Telangana specially the farmers, they are in stress and they are in bad state that too not out of the fault of their own. These are all natural conditions and help must have come from the Central Government. The balance amount is yet to be released. Out of 3065 Crores the State Government has asked as assistance and approved amount is Rs.791 Crores is nothing, but still that Rs.791 Crores also has not come. I request the Government through you Sir and my suggestion is, you bring a resolution in both the Houses. We all will support it and send the Resolution to the Central Government, asking for the funds to be released immediately.

Sir, on the other hand, when such a condition is prevails in any of the States, it directly affects the prices of essential commodities, thereby, giving rise to prices on all fronts. This immediately needs to be addressed.

Apart from that, in Urban areas, there is huge shortage of drinking water supply, because of deficit rainfall. There are problems in many areas in various Districts, wherein, you have mentioned that amounts have been allocated. In fact, State Government has allocated more funds for all these things.

There are 231 Mandals which have been declared 'drought affected' and these 231 Mandals mainly Mahaboobnagar, Nalgonda, Nizamabad and Rangareddy are badly affected District. In these districts, under various schemes i.e. supply of drinking water in rural areas, you have allocated Rs.63 Crores and Rs.55 Crores for other Districts viz., Mahaboobnagar, Medak, Nizamabad and Rangareddy Districts. But when we come to the GHMC areas, here obviously, there is no agriculture, so the problem here is 'Drinking Water'. The Ground water has fallen down and so, there is no supply of proper water to many areas. Here, I would like to request the Government through you Sir, as the Hon'ble Minister said, a sum of Rs.40 Crores have been released to Hyderabad Metro Water Supply & Sewerage Board for the implementation of 'Summer Contingency Plan'. Sir, I believe there are 23 constituencies and this amount would be less for this entire summer. I would like to tell the Hon'ble Minister, when he replies that this amount should be enhanced atleast to Rs.100 Crores, so that, because it is a very big city, wherein, lot of issues of drinking water and ground waters are concerned. So, there should be provisions made to give some power bores wherever it is required as you

cannot supply water to small lanes, by-lines and the tankers doesn't go. So, you need to give that type of help and support to the HMWSSB.

Apart from that, the total Rs.3000 Crores and more which has been asked from the Central Government, if this entire amount comes, it will come to the rescue for all these Districts which are badly affected.

12.20
మ.

آپ یہاں پر شہر کے اندر صرف ایک ہزار کروڑ روپے دئے ہیں صاحب۔ کئی ایسی جگہیں ہیں جہاں پر حکومت نے ایک سروے کروایا تھا جہاں پر 2,63,000 گھروں میں آج بھی پانی کا connection نہیں ہے۔ Drinking water taps are not there. So those 2,63,000 houses need to be supplied with water. تو آپ نے مشن بھگی رتھا کو شروع کیا ہے۔ میں چاہوں گا کہ حکومت اس بہترین flagship programme کو GHMC limits میں بھی extend کرے تا کہ حیدرآباد میں بھی ہر گھر کو پینے کا پانی ملے۔ اس سے ہٹ کر جو prices بڑھ رہے ہیں، آپ اس کے لئے کوئی ایسا mechanism رکھئے کہ prices پر control ہو سکے۔ اب اگر اس میں حکومت کو کوئی سبسڈی دینا پڑتا ہے کسی طریقہ سے، کیونکہ غریبوں پر بوجھ، زیادہ burden پڑ رہا ہے، خاص کر جو لوگ یہاں شہر میں رہتے ہیں، اتنے prices بڑھ گئے ہیں کہ روز کی جو چیزیں ہوتی ہیں، vegetables ہیں، دال ہیں، چاول ہے، ان تمام چیزوں کی قیمتیں بہت بڑھ چکی ہیں۔ اس پر کچھ کنٹرول ہونا چاہئے۔ غریب لوگوں کو کچھ مدد ہونا چاہئے تا کہ یہاں پر کچھ relief مل سکے۔ اگر آپ رعیتو بازاروں کے ذریعہ یہ اگر آپ کوئی special markets قائم کریں جو کہ اس temporary phase کے لئے اب problem چل رہا ہے، اس phase کے لئے prices کو، اگر آپ غریبوں کو کم قیمتوں میں essential commodities پہنچانا چاہتے ہیں تو یہ میرے suggestions ہے، باقی میں نے جو مشورے دئے ہیں، میں سمجھتا ہوں کہ حکومت ان تمام چیزوں پر بولے گی اور ہم کو proper reply ملے گا، شکریہ۔ Thank you so much Sir.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి(స్థానిక సంస్థలు – నల్గొండ) ః అధ్యక్షా, ముఖ్యంగా తెలంగాణలో దాదాపు 25.50లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నటువంటి పత్తి, మొక్కజొన్న, సోయాబీన్‌లపై కరవు ఎఫెక్ట్ ఉన్నది. ప్రభుత్వ అంచనాల, నివేదికల ప్రకారం ఇరవై లక్షల మంది రైతులు కరవు మూలంగా బాధపడుతున్నారు.

గౌరవ ముఖ్యమంత్రిగారు వ్యవసాయం మీద ఉన్నటువంటి ప్రేమతోటి, రైతులంటే అభిమానంతో వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేతగా, ఉద్యమకారుడిగా రైతులపట్ల ఒక కమిట్‌మెంట్ ఉన్నవ్యక్తి. అందులో ఏమాత్రం సందేహం లేదు. అలాగే వ్యవసాయ శాఖామాత్యులు వ్యవసాయం మీద పూర్తి అవగాహన ఉన్నటువంటి వ్యక్తి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇద్దరు కీలకమైన వ్యక్తులకు వ్యవసాయం మీద పూర్తి అవగాహన ఉంది. రైతులంటే అభిమానం. రైతు కుటుంబం నుంచి వచ్చినటువంటి బిడ్డగా రైతులను ఆదుకోవాలనే ఆలోచనతో ప్రతి క్షణం చేస్తున్నారు.

ఈరోజు కరవు మండలాలను ప్రకటించే విషయంలో, ఆరోజు నివేదిక ఏదైతే తయారు చేసే సమయంలో వ్యవసాయంలో, నాటు వేసిన పంటలను దృష్టిలో పెట్టుకొని కరవు మండలాల నివేదిక తయారు చేశారు. ఆ తరువాత వర్షాభావ పరిస్థితుల వల్ల మొత్తం పంటలు ఎండిపోయి అవి 230 నుండి దాదాపు 400 మండలాల్లో ఈరోజు కరవు నెలకొన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలుసు. urban areas surroundings పోతే ఉన్నటువంటి 459 మండలాల్లో దాదాపుగా 450 మండలాల్లో కరవు ఉన్న సంగతి గమనిస్తున్నాము. మనం గ్రామాల్లోకి వెళ్లినప్పుడు మంచినీళ్లతో సహా ఇంటిముందు అలుకు చల్లుకునేందుకు నీళ్లు లేవనే ప్రశ్న ఈరోజు ప్రతి వ్యక్తినుండి వింటున్నాము.

అటువంటి పరిస్థితుల్లో మన ప్రభుత్వం నుండి కేంద్రానికి నివేదిక పంపించడం జరిగింది. అందులో భాగంగా దాదాపు రూ.3,000 కోట్లు అడిగితే రూ.732కోట్లు ప్రకటించి రూ.56కోట్లు విడుదల చేయడం జరిగిందని నిన్న గౌరవ మంత్రులు తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం వారు విడుదల చేసినటువంటి నిధులు ఇన్ని కుటుంబాలకు మంచినీటి వ్యవస్థకైతే నేమి, రైతులకు నష్టపరిహారం చెల్లించే విషయంలోనైతే నేమి ఏ మూలకు సరిపోతుంది. కనీసం రైతుల ఆకలి, దప్పికలైనా తీర్చడానికి పని చేస్తాయా?

అరవై ఏండ్ల తరువాత సాధించుకున్న తెలంగాణని కేవలం బంగారు తెలంగాణ అంటున్నాము. పేపర్లల్లో, టివిలల్లో బంగారు తెలంగాణను తీసుకువస్తున్నామని అంటున్నారు. రైతుల కోసం కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని దాదాపు రెండు లక్షల కోట్లతోటి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం

అంటున్నాము. నక్కలగండి, దేవాదుల, శ్రీరామ సాగర్, భక్త రామదాసు అంటున్నాము.

ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి కావాలంటే దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలు కావాలి. రెండు లక్షల కోట్ల రూపాయలు మనం ఖర్చు పెట్టగలిగితే నాకున్న అనుభవం ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి గారు అనుకున్న ప్రాజెక్టులన్ని పూర్తయి దాదాపు కోటి ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం చేయచ్చు. దానిలో అనుమానం ఏమీ లేదు. నేను పూర్తి అవగాహనతో మాట్లాడుతున్నాను. అనుకున్నవి నిర్మించి, అవి కార్యరూపం దాల్చి, ఈ బీడు భూముల్లో నీరు రావాలంటే రెండు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు కావాలి.

ఇప్పుడున్న పరిస్థితుల్లో మనకున్న బడ్జెట్ ప్రకారం ఇప్పటి కాస్ట్ చెబుతున్నాను. 10 సంవత్సరాల్లో ఆ ప్రాజెక్టులన్ని పూర్తయ్యేసరికి రెండు లక్షల యాభైవేల కోట్లు అవుతుంది. పది సంవత్సరాలపాటు మనం ఆగితే ఈ ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేసి తెలంగాణ ప్రాంతానికి త్రాగునీరు అందించాలన్న లక్ష్యం నెరవేరుతుంది. లక్ష్యం మంచిదే ఈ విషయంలో నేను ఏమాత్రం అనుమానం వ్యక్తం చేయడం లేదు.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా, అందరినీ ఒకటే కాడికి కట్టేయడం మంచిది కాదు. గౌరవ సభ్యులు శ్రీ కె. రాజగోపాల్ రెడ్డి గారి ప్రొఫెషనల్ కాంట్రాక్టర్. గౌరవ ముఖ్యమంత్రి గారి కమిట్‌మెంట్ ఈరోజు మిషన్ భగీరథతో మీకు నీరిస్తామంటే అర్థం అయి ఉండవచ్చు. 2019నాటికి ప్రతి ఇంటికి నీరిస్తామంటే చాలామంది నమ్మలేదు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారి కమిట్‌మెంట్, చిత్తశుద్ధి నిధుల కేటాయింపు విషయంలో చూడాలి. ఈరోజు 2019కని మాటిచ్చారు. 2019కంటే ముందే రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఇంటికి షెడ్యూల్ ప్రకారంగా నీరివ్వబోతున్నాము. వాస్తవమే వారన్నది. గతంలో ఒక ప్రాజెక్టు మొదలుపెడితే పరిపాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల, మొదలుపెట్టినటువంటి పనిని పూర్తి చేయాలనే సంకల్పం లేకపోవడం వల్ల వాస్తవంగా ఆలస్యం అవుతుంది. గతంలో శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు జలయజ్ఞం మొదలుపెట్టినప్పుడు రూ.40వేల కోట్లతోటి రాష్ట్రం మొత్తానికి నీరిస్తామని అన్నారు. అది ఆనాడు రూ.1,00,000కోట్లకు పోయింది. ప్రస్తుత ప్రభుత్వం శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో కాళేశ్వరం గానీ, పాలమూరు గానీ, దిండి గానీ అనుకున్న సమయంలోనే, అనుకున్న పద్ధతిలోనే నిధులు కేటాయించి ఇంకొకనెల ముందే రైతాంగానికి నీరందిస్తాము.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: అధ్యక్షా, ఏదైతే

12.30 గం॥ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టామో దాని ద్వారా తెలంగాణ ప్రాంతంలోని ఐదు జిల్లాల రైతాంగానికి 16.5లక్షల ఎకరాల ఆయకట్టుకి నీరు అందించాలని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసిందంటే అది రైతుల పట్ల ప్రేమ లేక కాదు. రైతుల మొత్తం రుణాలను ఒకేసారి మాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతుల పట్ల చిత్తశుద్ధితోనే ఉంది. ఎప్పుడూ కూడా రైతులను అశ్రద్ధ చేయలేదు, నిర్లక్ష్యం చేయలేదు. ముఖ్యమంత్రిగారు ఏవిషయాలను గమనించడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రాజెక్టులను రీడిజైన్ చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకి సంబంధించిన ఎత్తును 152 మీటర్ల నుంచి 148 మీటర్లకి తగ్గించి, మేడిగడ్డ దగ్గర ఇంకొక బ్యారేజీ నిర్మాణం చేస్తున్నారు. ఆనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది, మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, అప్పుడున్న మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఎల్లంపల్లి వరకు గ్రావిటీ ద్వారా నీళ్లు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో, ఒక కాన్ఫిడెన్స్‌తో తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు కడదామని కాలువలు త్రవ్వాం.

అయితే ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించవలసిన బాధ్యత, వారి మీద ఒత్తిడి తీసుకురావలసిన బాధ్యత ఆతర్వాత వచ్చిన ప్రభుత్వాల మీద ఉంటుంది. మీరు చెబుతున్న ఈ ప్రాజెక్టుల మొత్తం ఖర్చు రూ.2లక్షల కోట్లకు ఎలా పెరిగింది?

(అంతరాయం)

మిమ్మల్ని నిందించడం లేదు. మీరు చేసింది మంచి పనే అని చెబుతున్నాను. నేను ఎక్కడా కూడా వాళ్లను

విమర్శించడం లేదు. ప్రాజెక్టుల విషయంలో మీప్రభుత్వం చిత్తశుద్ధితో లేదని గానీ, ముఖ్యమంత్రిగారిని గానీ నేను విమర్శించడం లేదు. రూ.83వేల కోట్లు ప్రాజెక్టుల రీడిజైనింగ్‌కే సరిపోతోంది, రూ.45వేల కోట్లు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అవుతోంది, మిషన్ కాకతీయ, ఇతర ప్రాజెక్టులు మొత్తం కలిస్తే రూ.2లక్షల కోట్లు అవుతోంది. ఏ, ఏ ప్రాజెక్టుకి ఎంత అవుతుందో మీకు కావాలంటే ఐదు నిముషాలలో రాసి ఇస్తాను.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డిగారు ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద మాట్లాడారు. వాటి గురించి మాట్లాడాలనుకుంటే బడ్జెటులో మాట్లాడవచ్చు, లేకపోతే అప్రోప్రియేషన్ బిల్లులో మాట్లాడవచ్చు. కానీ మనం ఈరోజు కరవు విషయం మీద మాట్లాడుతున్నాం. అటువంటపుడు ప్రాజెక్టుల విషయాన్ని ప్రస్తావిస్తూ రూ.2లక్షల కోట్ల వరకు అంచనాలు అవుతున్నాయి, ఎలా చేస్తారని వారు మాట్లాడారు. వాటికి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం. మీరు డీవియేట్ కావడం, దానికి మేము స్పందించి మాట్లాడే ప్రయత్నం చేయడం వల్ల కరవు మీద చర్చ ప్రక్కదారి పడుతోంది. కరవు మీద మాట్లాడండి, సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి రైతుల పట్ల మంచి కమిట్‌మెంట్ ఉంది. ఎన్నో ప్రాజెక్టులు కట్టాలని ఆశిస్తున్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో అవి పూర్తి కావడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఆ లోపల రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని ప్రభుత్వపరంగా ఒక మాట ధైర్యం చెబితే సరిపోతుందా? వాళ్ల కడుపు నిండుతుందా? వాళ్ల అప్పులు తీరుతాయా? వాళ్ల పిల్లల పెళ్లిళ్లు అవుతాయా? తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో దాదాపుగా వెయ్యి మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే మీరు ఏవిధంగా పని చేస్తున్నారో అర్థమవుతోంది. వెంటనే అగ్రికల్చర్ ఎమర్జెన్సీ డిక్లేర్ చేసి, కేంద్ర సహాయం గురించి ఆలోచించకుండా, ఆగకుండా వెంటనే ముఖ్యమంత్రిగారు జిల్లాలలో పర్యటించి, ఎక్కడికక్కడ రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

మీరు లక్షల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు కట్టేంత వరకు రైతుల ఆకలి మంటలు ఆగుతాయా? రైతుల ఆత్మహత్యలు ఆగుతాయా? మిషన్ కాకతీయ క్రింద పోయిన సంవత్సరం మే, జూన్ నాటికి ఎన్ని చెరువులు, కుంటలలో పూడిక తీద్దామనుకున్నారు? ఇప్పటి వరకు ఎంత సాధించారు? నాకున్న నాలెడ్జ్ ప్రకారం మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంటులో ఉన్నంత కరప్షన్ ఎక్కడా లేదు. బినామీ పేర్ల మీద పని చేస్తూ, పూడిక తీయకుండానే దొంగ బిల్లులు తీసుకుంటున్నారు. నామ్‌కేవాస్తే మిషన్ కాకతీయ, వాస్తవానికి అది మొత్తం కమిషన్ కాకతీయ.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, పచ్చకామెర్ల వ్యాధి ఉన్న వారికి లోకమంతా పచ్చగానే కనబడుతుంది. గతంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వాళ్లు, జలయజ్ఞం పేరిట దోచుకొని తిన్న వాళ్లు, మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చి పంచుకొని తిన్న వాళ్లు ... వాళ్లే ఈరోజు ఈవిధంగా మాట్లాడుతుంటే చాలా ఆశ్చర్యంగా ఉంది.

మిషన్ కాకతీయకి సంబంధించి మొత్తం ఆన్‌లైన్ టెండర్లు పిలిచి వాటి ద్వారా అగ్రిమెంటు చేసుకున్నాం. మిషన్ కాకతీయలో టెండర్లు on an average 20% to 22% less కి పోయాయి. మీ ప్రభుత్వంలో ఏనాడైనా జలయజ్ఞంలో టెండర్లు తక్కువకు పోయిన సందర్భాలున్నాయా? ఈరోజు మిషన్ కాకతీయలో అంతా ట్రాన్స్‌పరెంటుగా చేస్తున్నాం, ఆన్‌లైన్ టెండర్లు పిలుస్తున్నాం. గత సంవత్సరం మిషన్ కాకతీయకి సంబంధించి యావరేజ్‌గా 20శాతం నుంచి 22శాతానికి తక్కువగా టెండర్లు కోట్ చేశారంటే దాన్ని బట్టి మా చిత్తశుద్ధి ఏమిటి, మేము ఎంత చక్కగా పని చేస్తున్నామో అర్థమవుతుంది. గౌరవ సభ్యులు అవినీతి, అక్రమాల గురించి మాట్లాడుతున్నారు. ఆ పేటెంట్ మీకే ఉంది. ఆ పేటెంటు మాకు లేదు. అనవసరంగా సభా సమయాన్నీ వృథా చేయకుండా దయచేసి నేరుగా కరవు మీద మాట్లాడి సూచనలు, సలహాలు ఇవ్వండి. ఏరకంగా చేస్తే ప్రజలకు

సహాయం చేయగలమో, ఏవిధంగా ప్రజలను ఆదుకోవాలో సూచించండి, తప్పకుండా ప్రభుత్వం వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, మా సభ్యులు రాజగోపాల్‌రెడ్డిగారు మాట్లాడిన విషయంపై డెప్యూటిసియం గారు పెద్దలు కడియం శ్రీహరి గారు స్పందిస్తూ, గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన జలయజ్ఞం గురించి చెప్పారు. గతంలో కూడా ఇదే విధంగా హౌసింగ్‌లో స్కాములు జరిగాయి, ఇది జరిగింది అది జరిగిందని చాలాసార్లు అన్నారు. మీరు అధికారంలోకి వచ్చి 22మాసాలు అయింది.

22 مہینے ہوگئی آپ کی حکومت آ کر۔22 مہینے میں آپ لوگوں کو کس نے کہا کہ انکوائری مت ڈالو۔ہم welcome کر رہے ہیں، کوئی بھی Contractor ہو، یا جس نے بھی غلط کام کیا، آپ انکوائیری کرو، ان لوگوں پر ایکشن لو، ناچنا نہیں آیا، آنگن تیڑھا، آپ قلم استعمال کر سکتے ہیں، آپ کے ہاتھ میں حکومت ہے، آپ کچھ بھی کر سکتے ہیں۔۔۔

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ యల్‌ఓపిగారు చెప్పినట్లుగా హౌసింగ్ మీద ఇప్పుడు విచారణ జరుగుతోంది. ఇప్పటికే వాళ్ల ప్రభుత్వ హయాంలోనే విచారణ జరిపి అనేక మంది అధికారులపై క్రిమినల్‌కేసులు కూడా పెట్టారు, సస్పెండ్ చేశారు. అది ఈరోజు కంటిన్యూ అవుతోంది. సిబిసిఐడి ఎంక్వైరీ ఫర్‌దర్‌గా జరుగుతోంది. దాని నివేదిక రాగానే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఎవరైతే జలయజ్ఞంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారో వాళ్లంతా ఈరోజు సిబిఐ కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. జైళ్ల పాలు కూడా అయ్యారు. అనేక మంది అధికారులపై, అనేక మంది మంత్రులపై, అనేక మంది ప్రజాప్రతినిధులపై అభియోగాలు వచ్చాయి. వాళ్ల మీద సిబిఐ కేసులు నడుస్తున్నాయి.

సిబిఐ విచారణ కావచ్చు, సిబిసిఐడి విచారణ కావచ్చు, త్వరలోనే వాస్తవాలు వెల్లడి అవుతాయి. ఎవరైతే పొరపాటు చేశారో, ఎవరైతే బాధ్యులుగా ఉన్నారో వాళ్లపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. సంబంధం లేని విషయాల మీద మాట్లాడకుండా కరవు మీద మాట్లాడి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వండి. రాష్ట్రంలో నెలకొన్న కరవును అధిగమించడానికి, ప్రజలకు ఏవిధంగా ధైర్యం చెప్పాలో ఆలోచన చేయండి. అనవసర విషయాల మీద పరస్పరం మాట్లాడడం సబబు కాదు. మీరు ఎక్కడికో వెళ్లిపోతున్నారు, అది సరైనది కాదని రాజగోపాల్‌రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: గౌరవ ఉపముఖ్యమంత్రిగారు చాలా మంచి మాట చెప్పారు. మనందరమూ పాజిటివ్‌గా కన్‌స్ట్రక్టివ్ థింకింగ్ చేద్దాం. మీ సభ్యులు గత కాంగ్రెస్ పాలనను విమర్శించినపుడు అలా వద్దని మీరెందుకు లేచి చెప్పరు? నిన్న మీరు సభలో ఉన్నారా? రాజేశ్వరరెడ్డిగారు ఎలా మాట్లాడారో మీకు తెలుసా? ఉప ముఖ్యమంత్రిగారు మాకు నీతులు చెప్పడం కాదు, వాళ్ల పార్టీ సభ్యులకు కూడా చెప్పమనండి.

నేను మాట్లాడే ప్రతి మాటకి వాళ్లు అడ్డు తగులుతున్నారు. రైతుల గురించి ప్రభుత్వం ఎంతో దూరం ఆలోచించాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం సహాయం చేయకపోతే ఆలస్యమైనా సరే ఈప్రభుత్వం రూ.1.30లక్షల కోట్ల బడ్జెటు పెట్టింది. ఇప్పుడు రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వెంటనే అగ్రికల్చర్ ఎమర్జన్సీ ప్రకటించి, ఒకవెయ్యి కోట్లో, రెండు వేల కోట్లో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు నష్టపరిహారం క్రింద చెల్లించాలి. అది వదిలిపెట్టి ఎప్పుడో కట్టబోతున్న ప్రాజెక్టుల గురించి కాలయాపన చేస్తే రైతులు మిగలరు. అన్నం పెట్టే రైతుల గురించి పట్టించుకోవలసిన బాధ్యత ఈప్రభుత్వం మీద ఉంది.

బంగారు తెలంగాణ కావాలనుకుంటే ఆత్మహత్యల తెలంగాణ అయిపోయింది. ఎక్కడ చూసినా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఇక్కడ మాట్లాడడానికి బదులు ముఖ్యమంత్రి గారి దగ్గరికి పోయి చెప్పండి. ప్రతిపక్ష పార్టీలుగా మేము కూడా వచ్చి చెబుతాం. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనకు అసెంబ్లీ, సెక్రటేరియట్, సియం క్యాంపు ఆఫీసులకు నూతన భవనాల నిర్మాణం అవసరమా? ఒకవైపు రైతులు ప్రాణాలు తీసుకుంటుంటే ఈవిధంగా ఖర్చు చేయడం సమంజసమా? వేల కోట్ల ప్రజాధనం వృథా చేస్తే భావి తరాలు క్షమిస్తాయా? దయచేసి ఆలోచించమని కోరుతున్నాను. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, కరవుపై చర్చ జరుగుతున్నపుడు తాగునీటి సమస్యపై మాట్లాడాలి, పశుగ్రాసం మీద మాట్లాడాలి, వ్యవసాయ కూలీల ఉపాధి గురించి మాట్లాడాలి, కూలీలు వలస పోకుండా ఏవిధంగా నివారించాలో మాట్లాడాలి. వాటికి సంబంధించి రాజగోపాల్‌రెడ్డి గారు ఒక్క సూచన కూడా చేయలేదు, బ్రహ్మాండంగా ఉపన్యాసం చేశారు. దయచేసి సభలో సభ్యులకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని రాష్ట్రానికి, రైతులకు ఉపయోగపడే సూచనలు చేయాలి.

శ్రీ యం. శ్రీనివాసరెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, కరవుపై లఘు చర్చలో పాల్గొనడానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు. కరవు ప్రకృతి వైపరీత్యం అయినప్పటికీ – ఎందుకు వస్తుంది, కారణాలు ఏమిటి? నివారణ చర్యలు ఎలా తీసుకోవాలి, అసలు ఈ కరవుకి కారకులు ఎవరనే విషయాలు మాట్లాడుకోవడం తప్పేమి కాదు. దానిపై విస్తృతంగా చర్చించాలి. కరవుని నివారించాలన్నా, దాని ప్రభావం తగ్గించాలన్నా కొన్ని చర్యలు తప్పకుండా తీసుకోవాలి. ఒకటి – ముందు మన చెరువులు, ప్రాజెక్టులలో సోకింగ్ పిట్స్ కట్టడం, రెండు – తక్కువ నీళ్ల అవసరమయ్యే పంటలను వేసుకోమని రైతులకు బోధించడం.

ఒక పద్ధతి ప్రకారం, సిస్టమేటిక్‌గా తెలంగాణాలో చెరువులను ఏవిధంగా నాశనం చేయాలో గత పాలకులు ఆలోచించినట్లుగా మనకు స్పష్టంగా అర్థమవుతోంది. చెరువులు నాశనం కావడానికి మూడు కారణాలుంటాయి. ఒకటి – సిల్ట్, రెండు – చెరువు తెగిపోయినా, మత్తడి తెగిపోయినా రిపేర్ చేయకపోవడం, మూడు – ఎన్‌క్రోచ్‌మెంట్. చెరువులు దురాక్రమణకి గురయ్యాయనే విషయం మనకి స్పష్టంగా తెలుస్తోంది. హైదరాబాదులో ఎన్నో చెరువులు దురాక్రమణకి గురవుతుంటే గత ప్రభుత్వాలు కళ్లు మూసుకున్నాయా?

1956కి ముందు తెలంగాణ ఒక self-sufficient State. దురదృష్టం ఏమంటే ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకుల పుణ్యమా అని అది deficient State గా మారిపోయింది. అక్కడితో ఆగలేదు. దాని వల్ల chain of reactions వచ్చాయి. కరవు బారిన పడిన గ్రామాల నుంచి ప్రజలు ఇతర ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వలసలు పోవడం జరిగింది. అరబ్ దేశాలకు పోతున్నారా, గుజరాతుకు పోతున్నారా లేక బాంబేకి పోతున్నారా, సిటీలకు వస్తున్నారా అన్నది వేరే విషయం. ఉపాధి లేక కట్టుబట్టలతో సిటీకి రావడం వల్ల నగరాలలో మురికి వాడలు ఎక్కువ కావడం, నిరుద్యోగం ఎక్కువ కావడం జరిగింది.

ఒక సర్వే ప్రకారం తెలంగాణాలో ప్రతి గ్రామం నుంచి పది శాతం మంది ప్రజలు వలసలు వెళ్లారని, ఇది చాలా సీరియస్ విషయమని మీకు తెలియజేస్తున్నాను. ఇంకొక విషయం ఏమంటే – కరవు ప్రభావం వల్ల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఒక సర్వే ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆత్మహత్యలలో 80శాతం తెలంగాణాలోనే జరిగాయి. దీన్ని బట్టి కరవు ప్రభావం తెలంగాణాలో ఎంత సీరియస్‌గా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు.

గోదావరి జలాలకు సంబంధించి ఈమధ్యన మన సియం గారు మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒక చారిత్రాత్మక ఒప్పందం చేసుకోవడం జరిగింది. అది చాలా సంతోషకరం. వివాదాలు లేకుండా, సామరస్యపూర్వకంగా ఒప్పందం చేసుకున్నారు.

యల్ఓపి గారు ఇంతకు ముందు ఒక విషయం చెప్పారు. మా సియం గారు మహారాష్ట్రసియంతో 1975లోనే చర్చలు చేశారు, 2006లో చేశారు, 2013లో చేశారని అన్నారు. అంటే 40సంవత్సరాల పాటు మీరు చర్చలు చేస్తూనే ఉంటారా? ప్రాజెక్టులు ఎప్పుడు కడతారు? రైతులకు నీళ్లు ఇచ్చేది ఎప్పుడు? చిన్నపుడు ఊర్లల్లో ఒక సామెత చెప్పేవారు. సచ్చేదాక సాము చేస్తే యుద్ధానికి పోయేదెపుడు? అని. సాము ఎందుకు చేస్తారు? కొట్లాటకు పోవడానికి, యుద్ధానికి పోవడానికి. మరి సచ్చేదాక సాము చేస్తే ఇక యుద్ధానికి ఎప్పుడు పోతారు? 40సంవత్సరాలు మీచర్చలే కొనసాగాయి, మరి ఎప్పుడు కడతారు ప్రాజెక్టులు?

తెలంగాణ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ఎత్తును 152 మీటర్ల నుంచి 148 మీటర్లకు తీసుకురావడం జరిగింది. నేను ఏమంటున్నానంటే – This is not a reservoir, this is

a project. ప్రాజెక్టులో ఎప్పుడూ ఫ్లోయింగ్ వాటర్ వస్తుంది. ప్రాజెక్టు ఎత్తు తగ్గడం మూలంగా కొన్ని టియంసిల నీరు తగ్గవచ్చు. ఇక్కడ ఫ్లోయింగ్ వాటర్ ఉంటుంది కాబట్టి పెద్ద తేడా ఏమీ ఉండదు. మొన్ననే సియం గారు ఏమి చెప్పారంటే – గత పాలకులకు తెలంగాణాలో ప్రాజెక్టులు కట్టడం ఇష్టం లేదు, కట్టాలనుకున్నా ఎక్కడ అంతర్రాష్ట్ర వివాదాలు వస్తాయో ఆలోచించి అక్కడ కట్టే ప్రయత్నం చేయడం, వివాదాలు రావడం, అది ఆగిపోవడం జరిగిందని చెప్పారు. మన ముఖ్యమంత్రిగారు చాలా సాఫ్ట్‌గా చెప్పారని నేను అనుకుంటున్నాను. గత ప్రభుత్వాలు రీసర్చ్ చేసి ఉండవచ్చు. ఎక్కడ నీళ్లు లేవో అక్కడ ప్రాజెక్టులు కట్టాలి, ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలో అక్కడ నీళ్లు ఉండకూడదు, ఈరెండూ ఉన్నా కరెంటు సౌకర్యం ఉండకూడదని ఆలోచించినట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే తెలంగాణాలో ప్రాజెక్టులన్నింటికీ కరెంటు కావాలి, ఇక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ తప్ప మరొక ప్రత్యామ్నాయం లేదు కాబట్టి. ఆవిధంగా ఆలోచించి వాళ్లు ప్రాజెక్టులు కట్టిన పాపాన పోలేదు. ఉదాహరణకు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు. దీనికి నాలుగు దిక్కుల పూజ చేశారు.

ఎవరైనా ఇళ్లు కట్టుకున్నా, ఏది చేసినా పూజన్నది ఒకసారే చేస్తారు. వీళ్లు మాత్రం నాలుగుసార్లు పూజ చేశారు. వీళ్ల ఉద్దేశ్యం ఏమంటే – తెలంగాణ ప్రజలను మభ్య పెట్టాలని, గవర్నమెంటు ఏదో చేస్తోందనే భావన ప్రజలకు కల్పించాలన్నదే తప్ప మరొకటి లేదు.

12.50 మ. అధ్యక్షా, మిషన్ కాకతీయ గురించి అందరు చాలా గొప్పగా చెప్పారు. అందరు గొప్పగా చెప్పడమే కాకుండా చికాగోలోని ఒక ప్రసిద్ధ యూనివర్సిటీ నుండి రిసెర్చ్ టీం వచ్చి మిషన్ కాకతీయ గురించి చాలా గొప్పగా చెప్పడం జరిగింది. దాని ఉపయోగాలన్నీ మీ అందరికీ తెలుసు. కానీ, మిషన్ కాకతీయను కమీషన్ కాకతీయ అనడం చాలా బాధాకరం.

1956 ముందు గానీ, 2014 వరకు గానీ తెలంగాణ ప్రాంతం మొదటి నుండి సర్‌ప్లస్ రాష్ట్రమే. ఈ సర్‌ప్లస్ నిధులను ఇన్ని రోజులు ఎక్కడ పెట్టుబడి పెట్టారు? ఎందుకంటే 2013 ప్లానింగ్ కమీషన్ వారు తెలంగాణ పది జిల్లాలలో తొమ్మిది జిల్లాలు వెనుకబడిన జిల్లాలని అనౌన్స్ చేసినందుకు సిగ్గుపడాల్సి వచ్చింది. మిగులు రాష్ట్రం అయినా కూడా ఏమి అభివృద్ధి చెందకపోవడం చాలా సిగ్గుచేటు. ఇక్కడ మనం జ్ఞాపకం ఉంచుకోవాల్సిన విషయం ఏమిటంటే, ఒక సర్వే ప్రకారం గత 58సంవత్సరాల్లో మనకు మేజర్‌గా నీళ్లు, నిధులు, నియామకాల్లో నష్టం జరిగింది.

అందులో భాగంగా నీళ్లు, నిధులతోని గత 58 సంవత్సరాల్లో అంచనా ప్రకారం రూ.15 లక్షల కోట్లు తెలంగాణ నుండి ఆంధ్రాకు తరలించడం జరిగింది. అంత పెట్టుబడి పెడితే మన తెలంగాణ ఎంత సుభిక్షంగా ఉండేది. ఈ ప్రభుత్వం చేస్తున్న పనుల్ని సరిగ్గా అర్థం చేసుకోండి. తెలంగాణ రాష్ట్ర సమితి చాలా క్లియర్‌గా చెప్పిన విషయం ఏమిటంటే, రైతు ఋణాలు మాఫీ చేస్తామని అన్నది. కానీ, ఒకటే వాయిదా పద్ధతిలో చెల్లిస్తామని ఎక్కడా చెప్పలేదు. నాకు ఈ అవకాశం కల్పించినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఏ సమయంలో కరవుపై చర్చ జరుగుతుందో మనందరికీ తెలుసు. మామీద వారు ఆరోపణలు, వారిమీద మేము ఆరోపణలు చేసుకోవడం సరికాదు. రక, రకాల పరిస్థితుల్లో చాలా దుర్భరమైన పరిస్థితుల్లో గ్రామాలున్నాయి. త్రాగునీటికి కిలోమీటర్ల దూరం పోతున్నారు. పశుగ్రాసం లేక మూగజీవులు చాలా ఇబ్బందుల్లో ఉన్నాయి. బ్యాంకులు పంట ఋణాల టార్గెట్ ఇవ్వలేదు. బ్యాంకులు ఋణాలివ్వడు. ప్రైవేటులో వడ్డీ ఋణాలు ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మేము ఏమి చేశాము, వారేమి చేశారనేదానికంటే ఒక అర్థవంతమైన చర్చ జరిగితే బాగుంటుంది.

గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు సుదీర్ఘ రాజకీయాల నుండి వచ్చిన వ్యక్తి. ప్రాక్టికల్‌గా క్రిందనుండి వచ్చినటువంటి వ్యక్తి. కాంగ్రెస్ పార్టీ అవినీతికి పేటెంట్ అనే పదం దయచేసి వారు పెద్ద మనసుతో విత్‌డ్రా చేసుకుంటారని నేను కోరుతున్నాను. ఎందుకంటే ఇది పెద్దల సభ. వారు పెద్దల సభలో సభ్యులు. ఒక ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి

ఆధారం ఉంటే గత 10సంవత్సరాల కాలం క్రితం నుండి ప్రభుత్వం ఏ ఎంక్వైరీ చేసినా మాకేమి అభ్యంతరం లేదు. ఏ కాంట్రాక్టర్లు, ఎవరూ, ఏమిటీ, ఇప్పుడున్న పనులు ఎవరు చేస్తున్నారు. నాగార్జున సాగర్ పనులు ఎవరు చేస్తున్నారు? విజిలెన్స్ నివేదికలలో ఏమున్నాయనేది మీకు రికార్డు ఉంటుంది. దయచేసి అన్ని నివేదికలు తీసుకొని సమగ్ర దర్యాప్తు చేయించండి.

ఇప్పుడున్న ఎస్ఎస్ఆర్ రేటు రూ.100/-లు, దీనిని టెండర్ ఫ్రేమ్ చేసిన వారు రూ.200/-లు చేశారు. కానీ, మేము రూ.150/-లకే లెస్‌కిచ్చామని చెప్పే విధానం జరుగుతోంది. టెండర్లలో, అంచనాల్లో ఏముందో నిజంగా సమగ్ర దర్యాప్తు చేయండి. దానిని ప్రక్కన పెడితే కాంగ్రెస్ పార్టీ అవినీతికి పేటెంట్ అనటం మీ అనుభవానికి మంచిది కాదు. రాజకీయ ఆరోపణలు చేసే సమయం తక్కువ ఉంది. ఆ పదం రికార్డులోకి పోయింది. కాబట్టి, నేను గౌరవ ప్రదంగా చెబుతున్నాను. ఇది మంచిది కాదని తెలియజేస్తున్నాను.

ఈరోజు 231 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలు పోయాయి. ఖమ్మంలో అడవులు ఎక్కువ ఉండడం వల్ల వర్షాలు పడ్డాయని చెప్పారు. ఆదిలాబాద్‌లో వర్షాలు పడ్డాయి. హైదరాబాద్‌లో అవసరం లేదు. ఇక్కడ కరువు మండలాలు లేవు. ఈ మూడు జిల్లాలను తొలగించారు. మా జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదు. గతంలో మా జిల్లాలో రెండు పంటలు వచ్చేవి. కానీ, మా జిల్లాలో 2,60,000 ఎకరాలు వమాడు సీజన్‌లో ఎండిపోయాయి. అది కరువు కాదా? మా రైతులు రైతులు కాదా? మా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ సుధాకర్ రెడ్డి ఒక నెల జీతం బుక్యా చెందు అనే ట్రైబల్ రైతు కుటుంబానికి లక్ష రూపాయల పైన ఇచ్చాడు. నిన్నటికి నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి త్రాగునీరు ఇబ్బంది ఉంది, మీరు చర్యలు తీసుకోండి, ఉడతా భక్తిగా కనీసం ఒక గ్రామానికైనా ట్యాంకర్ల నీరు పంపించే కార్యక్రమం ఉంటుందని నా అలవెన్స్‌తో సహా రూ.1.20 లక్షలకు నిన్న కూడా చెక్ ఇచ్చి వచ్చాను.

తెలంగాణ ఇచ్చిన పార్టీగా, బంగారు తెలంగాణ అనే పరిస్థితిలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో గద్వాల్ ప్రాంతం నుంచి (టిఆర్ఎస్ అంటే మీ టిఆర్ఎస్ కాదు దానికి కూడా చెబుతాను) వేలాదిమంది రైతులు మాకు మోన్‌సెంటో విత్తనాల వల్ల నష్టం జరిగింది. మాకు కాంపెన్‌సేషన్ ఇప్పించండని ఈరోజుకి ధర్నాలు చేస్తున్నారు. టిఆర్ఎస్ అంటే, తెలంగాణ రైతు సమితి.

ఆ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం తెలంగాణ రైతు సమితి ఏమి చెబుతుందో ఆ టిఆర్ఎస్ ఏమి చెబుతుందో అర్థం చేసుకోండని చెప్పి ఈ ఉప చర్చ ద్వారా గౌరవ మంత్రి వర్యులు ఆలోచించాలని కోరుతున్నాను. 905.4మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 610.8మిల్లీ మీటర్లు గత సెప్టెంబరు వరకు నమోదైతే 14 నుండి 15శాతం లోటు ఉంది. నిజామాబాద్(-45), మెదక్(-35), రంగారెడ్డి(-27), మహబూబ్‌నగర్(-25) ఈ రకంగా ఉంది. గతంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ పెట్టేది, ఇప్పుడు ఎందుకు పెట్టలేదు. ఖమ్మంలోని మార్కెట్ యార్డులో మిర్చి కొనలేని పరిస్థితి నెలకొనడంతో అక్కడి స్థలం చాలా చిన్నదిగా ఉండడం వల్ల రైతులు కిలోమీటర్ల పొడవునా నిలిచి ఉంటున్నారు.

మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ పెట్టండి, త్రాగునీటికి చర్యలు తీసుకోండి. త్రాగునీరు ప్రకారం రూ.217.24కోట్ల contingency plan ఇటీవల విడుదల చేశారు. ఎలినినో ప్రభావం జూన్ వరకే ఉంటుంది. మీకు ఆ వాతావరణ శాఖ అలర్ట్ చేసింది.

మీ ప్రభుత్వ శాఖలో ఉన్న అధికారులు, మీకు నివేదికలు ఇచ్చినటువంటి వ్యవసాయ శాఖ, త్రాగునీటి శాఖ, ప్రణాళిక శాఖ ఐఎండీలు, మీరు assess చేసినటువంటి కరవు మండలాల్లో, మీరు ఇచ్చినటువంటి రిపోర్టు ఆధారంగా ఎనర్జీకి, త్రాగునీటి పనుల కొరకు రూ.217.24కోట్లలో ఆదిలాబాద్ ప్లాన్ వర్క్ రూ.2.31లక్షలు, నాన్ ప్లాన్ రూ.8.42లక్షలు. కరీంనగర్ రూ.15కోట్లు పైచిలుకు ప్లాన్, రూ.31కోట్లు నాన్‌ప్లాన్. ఖమ్మం రూ.3.00కోట్లు ప్లాన్, రూ.13.00కోట్లు నాన్‌ప్లాన్. ఇవన్నీ ఎప్పుడు కావాలి, ఎప్పుడు నీరు రావాలి. ఎప్పుడు పాత పైపులు మరమ్మత్తులు

చేయాలి. ఇది ఎవరి నిర్లక్ష్యం. ఖచ్చితంగా ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతే. మిషన్ కాకతీయ, వాటర్ గ్రిడ్ లాంటివి దీర్ఘకాలిక ప్రణాళికలు తరువాత, ఇప్పుడు ఎమర్జెన్సీగా కావాల్సినటువంటి అన్నమో రామచంద్రా అనే రైతు, నీరో రామచంద్రా అనే కామన్ మ్యాన్ గురించి ఆలోచించండి.

త్రాగునీటి గురించి ఎవరినడుగుతారు? రాజునడుగుతారా? రాజ్యంలో లేని వారిని అడుగుతారా? ఎవరినడగాలి. ఉపాధి హామీ కూలీ పనులకి రూ.370 కోట్లు ఇవ్వాలి. దాంతో 45రోజుల ఉపాధి పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వలస కూలీలుగా మహబూబ్‌నగర్ నుండి బొంబే పోతున్నారు. ఉపాధి హామీ పనుల దగ్గర టెంట్‌వేసే పరిస్థితి లేదు. ఆసుపత్రిలో నీళ్లు లేవు, బస్‌స్టాండ్‌లో నీళ్లు లేవు, రైల్వే స్టేషన్లో నీళ్లు లేవు. త్రాగునీటికి emergency mechanism చేయండి. అది ప్రభుత్వం బాధ్యత. యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేసినటువంటి రూ.300 కోట్ల కంటే ఎక్కువగా ఉండాలి. గౌరవ ప్రధానమంత్రి రైతు బీమా కార్యక్రమం చేస్తున్నారని గౌరవ సభ్యులు చెప్పారు. కష్టకాలంలో ఉన్నాము, ఇక్కడ ఆదుకోండి. యుపిఏ ప్రభుత్వం రూ.72 కోట్లు రుణమాఫీ చేసింది.

త్రాగునీటి సరఫరాకి క్రాస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కరవు మండలాల పరిస్థితి ఉంది. NDRF, SDRF ద్వారా సంయుక్తంగా పనులు చేయాల్సిన అవసరం ఉంది. ఉపాధి హామీ అమౌంటు పెంచాల్సిన అవసరం ఉంది. కల్తీ విత్తనాలను నిరోధించే కార్యక్రమాలు చేయండి. వాల్టా చట్టం ఉంది. ప్రైవేటు వారు చాలా దోపిడీ చేస్తున్నారు. నీటి వ్యాపారం చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా కొన్ని మంచి సూచనలు చేయాలనే ఉద్దేశ్యంతో, మేము ఉడతాభక్తిగా సహాయపడి మా హక్కుగా సూచనలు చేస్తున్నాను. ప్రభుత్వం మీద బాధ్యత ఎక్కువగా ఉంటుంది.

ప్రతిపక్షాలు చెప్పే విషయాలు వినండి. వ్యవసాయాన్ని ఈరోజు ఎమర్జెన్సీగా డిక్లేర్ చేయాల్సిన అవసరం ఉంది. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ శాంక్షన్ చేయండి. SDF లో వెయ్యి కోట్లు విడుదల చేయండి. అన్నదాతలు సంతోషపడతారు. అలాగే వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖామాత్యులకు ఒక నోట్ కూడా తప్పనిసరిగా పంపిస్తాను. ఖమ్మం జిల్లాను కూడా కరువు జిల్లాగా డిక్లేర్ చేయాల్సిన అవసరం ఉంది. మేము చాలా ఇబ్బందుల్లో ఉన్నాము.

అడవుల్లో పడిన వర్షపాతాన్ని లెక్కేసి ఇది బ్రహ్మాండమైన జిల్లా అని, మూడు పంటలు పండుతుందని, ఖమ్మంలో పంచభక్ష పరమ్మాన్నాలు తింటున్నారనే పరిస్థితి లేదు. త్రాగునీరు, పశుగ్రాసం, ఉపాధి హామీ కూలీలు, పేదవాడు, మధ్యతరగతి వాడు వీటన్నింటిలో ఇబ్బందులున్న నేపథ్యంలో టిఆర్ఎస్ అనేది తెలంగాణ రైతు సమితి చేసే డిమాండు. టిఆర్ఎస్ నిజమైన టిఆర్ఎస్ అయితే, తెలంగాణ రాష్ట్ర సమితిగా మీరు అధికారంలోకి వచ్చారు. తెలంగాణ రైతు సమితి ఆక్రందనని, ఆక్రోశాన్ని వాళ్ల గుండె చప్పుళ్లని వినండి. లేకపోతే రైతులందరు రోడ్ల మీదకు వస్తారు. కాబట్టి కరవు నివారణ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : కరవుపై వ్యవసాయ శాఖామాత్యులు వివరణివ్వండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: ఈ కరవు పైన గౌరవ సభ్యులు మహమ్మద్ ఆలి షబ్బీర్‌గారితో మొదలుపెట్టిన చర్చ కర్నె ప్రభాకర్‌గారు, పూల రవీందర్‌గారు, ఎన్. రామచందర్ రావు గారు, శ్రీమతి ఆకుల లలితగారు, ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ గారు, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, రజ్వీగారు, కె.రాజ గోపాల్‌రెడ్డిగారు, యం. శ్రీనివాస్ రెడ్డిగారు, చివరగా పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు వీరందరూ మాట్లాడినదానికి నా దగ్గర పూర్తి సమాచారం, సమగ్రమైన వివరణలు ఉన్నాయి. కరవు పైన చర్చ జరుగుతుంది. కాబట్టి కరవు ఎలా వచ్చింది? దాని నివారణ చర్యలు ఏమిటి? ఇవన్నీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు కాబట్టి వీటన్నింటి వివరాలను చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

ఏ ప్రభుత్వం గానీ, నాయకులు గానీ కరవు రావాలని కోరుకోరు. ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల కరవు ఏర్పడింది. ఇక్కడ రెండు రకాల రుతుపవనాలు ఉంటాయి. మొదటిది జూన్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు నైరుతీ రుతుపవనాలు, అక్టోబర్ 1 నుండి డిసెంబర్

వరకు ఈశాన్య రుతుపవనాలు ఉంటాయి. ప్రధానంగా ఖరీఫ్ పంట పండేది నైరుతీ రుతుపవనాల వల్ల.

నైరుతీ రుతుపవనాల ప్రభావం వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా జూన్ నుండి సెప్టెంబర్ 30 వరకు 713.6 మిల్లి మీటర్ల వర్షపాతం కురవాల్సి ఉంటే, కురిసింది 610.8 మిల్లి మీటర్లు. సగటున (-14శాతం) వర్షపాతం తక్కువగా కురిసింది. జిల్లాలవారీగా చూస్తే ఆదిలాబాద్ (-18శాతం), నిజామాబాద్ (-45శాతం), కరీంనగర్ (-17శాతం), మెదక్ (-35శాతం), రంగారెడ్డి (-27శాతం), మహబూబ్‌నగర్ (-25శాతం), నల్గొండ (-1శాతం), వరంగల్ (+13శాతం), ఖమ్మం (+12శాతం), హైదరాబాద్ (-11) శాతంగా నమోదయింది.

కరవును ప్రకటించే అంశాలలో ప్రధానమైనటువంటిది వర్షపాతం. ఈ వర్షపాతంలో నాలుగు రకాలు ఉన్నాయి. సాధారణ వర్షపాతం(-19+19శాతం). Deficit Rainfall (-20నుండి-59శాతం), -20 కంటే ఎక్కువ వర్షపాతాన్ని తక్కువ వర్షపాతం పడ్డ ప్రాంతంగా గుర్తిస్తారు. అసలు వర్షపాతం బాగా తక్కువగా ఉన్నది -16 శాతం and above. ఈ విధంగా వర్షపాతాన్ని గుర్తిస్తాము. -20-59శాతంగా ఉన్నప్పుడు ఏదైతే కరవు మండలాలుగా గుర్తించడం జరిగిందో వాటిని జిల్లాల వారీగా, మండలాల వారీగా కరవును నిర్ధారిస్తారు. దీనికి తోడుగా మూడు అంశాలు ఉన్నాయి. రెండవ అంశం ఏమిటంటే, పండేటువంటి పంట 50శాతం కంటే తక్కువగా ఉంటాలి ఆ ప్రాంతంలో. ఉదాహరణకు 1000 ఎకరాల పంట ఉన్నప్పుడు 500 ఎకరాల కన్నా పంట తక్కువ దిగుబడి ఇస్తే దానిని పరిగణనలోనికి తీసుకుంటాము. మూడవ అంశం పండే పంటలో 33 శాతం పంట పాడవడం జరగాలి.

1.10 మ. 21 రోజులు 2.5 మిల్లీ మీటర్ల వర్షపాతం వరుసగా కురవకపోతే single dry spell, రెండవసారి కురవకపోతే double dry spell అనడం జరుగుతుంది. ఈ నాలుగు అంశాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు మొదటి అంశం వర్షపాతం. ఇది (-20) నుంచి (-15) వరకు ఎక్కువగా ఉన్న మండలాలను తప్పనిసరి వర్షపాతంగా పరిగణనలోకి తీసుకుంటారు. మిగతా మూడింటిలో ఏదో ఒకటి కవర్ కావాలి. విత్తనాలు నాటే ప్రాంతం 15 శాతం కంటే తక్కువ ఉండాలి లేదా పంట దిగుబడి 33 శాతం కంటే తక్కువైనా ఉండాలి. నాల్గవది dry spell ప్రాంతాలు. ఈ మూడింటిలో ఏదో ఒకటి కవరైన వర్షపాతం మాత్రం తప్పనిసరిగా ఉంటుంది. ఈ బేస్‌లో ఏ ప్రభుత్వమున్న, ఏ నాయకుడున్న ఈ బేస్‌నే కరవు మండలాలుగా ప్రకటించే అనుమతి ఉంటుంది. అయితే గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేసేది, కాంగ్రెస్ హయంలో ఆనాడున్న పరిస్థితుల్లో కరవు మండలాలను ప్రకటించారు. నేను మిమ్మలి తప్పు పట్టడం లేదు, విమర్శించడం లేదు.

2006-07 సంవత్సరాలలో రంగారెడ్డి జిల్లాలో 5 మండలాలు, మెదక్ 10 మండలాలు, మహబూబ్‌నగర్ 56 మండలాలు, నల్గొండ 32 మండలాలకు కరవు సంభవిస్తే అప్పుడున్నటువంటి ప్రభుత్వం 103 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది.

2012 సంవత్సరంలో మహబూబ్‌నగర్ 5 మండలాలు, నల్గొండ 11 మండలాలు మొత్తం 16 కరవు మండలాలు. 2013 సంవత్సరంలో మెదక్ 1, మహబూబ్‌నగర్ 3, నల్గొండ 2 మొత్తం 6 కరవు మండలాలు. ఆ రోజు అధికారుల బృందాన్ని వేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం కరవు మండలాలను నియమ, నిబంధనలను అనుసరించే ప్రకటించారు. అయితే పెద్దలు సుధాకర్‌రెడ్డిగారు కూడా మంచినీటి విషయంలో ఒక మాట చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ వారు CRF(Calamity Relief Fund) క్రింద రూ.55కోట్లు, Non-CRF క్రింద రూ.217కోట్లు అంటే మొత్తం రూ.272కోట్లు విడుదల చేయడం జరిగింది. గత సంవత్సరం కూడా CRF రూ.63కోట్లు, Non-CRF రూ.200కోట్లు విడుదల చేస్తే అందులో రూ.57కోట్లు ఖర్చు కాకుండా ఉంటే, ఆ రూ.57కోట్లు కలుపుకొని ఈ సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య పరిష్కారం కోసం రూ.329.90కోట్లు అందుబాటులో ఉన్నా కూడా, మంచినీటి సమస్యకు కరవు వచ్చినప్పుడు నిధులు విడుదల కాలేదు.

నేను ఇంతకు ముందు కరవు మండలాలను ప్రకటించిన సందర్భంగా చెబుతున్నాను. అప్పుడున్న ప్రభుత్వ హయంలో తెలంగాణ యావత్తు రూ.32.46కోట్లు, ఇప్పుడు రూ.329కోట్లు అధ్యక్షా. 2012 సంవత్సరంలో 16 మండలాలు కరవు ప్రాంతాలుగా ఉన్నప్పుడు రూ.33కోట్లు ప్రకటించింది. 2013 సంవత్సరంలో రూ.21కోట్లు ప్రకటిస్తే, ఇవ్వాళ మన రాష్ట్రానికి రూ.329కోట్లు అధ్యక్షా. అలాగే రెడ్డిగారు అడిగారు ఇంతకు ముందు,

رضوی صاحب! آپ نے جو پوچھا، municipalities 67 کو release 36.38 crores کئے۔ GHMC کو 40 crores، اس کے ساتھ ساتھ ضرورت پڑی تو سی ایم صاحب کی نظر میں لائیں گے، کم پڑے تو adjust کریں گے۔

ఈ కార్యక్రమాలున్నాయి. ఇవ్వాళ 1,033 గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. 3,108 బోర్లు కిరాయికి తీసుకొని 1,870 గ్రామాలకు మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమం ఇంకా ఆగలేదు.

మంచినీటి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఏ ఏ జిల్లాలు, మండలాలు, గ్రామాలలో మంచినీటి సమస్య వచ్చిన, దానిని తక్షణమే తీర్చడానికి ఈ నిధులు వాడుకోవడం జరుగుతుంది. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఖర్చుపెట్టని విధంగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ రూ.350కోట్లు మొట్టమొదటిగా మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఖర్చు పెట్టడం జరుగుతుంది.

కరవుమండలాలను ప్రకటించడానికి కారణం ఇదే అధ్యక్షా. ఈ బేస్ మీదనే తప్ప, ఇంకా వేరే బేస్ ఏమి లేదు. అది వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడు కాని, మా ప్రభుత్వం ఉన్నప్పుడు కాని. ఇప్పుడు నా దగ్గర అన్ని మండలాల రిపోర్ట్ ఉంది. ఏ మండలంలో, ఏ నెలలో ఎంత వర్షపాతం కురవాలి, అసలు ఎంత కురిసిందనే దానిమీద మొత్తం రిపోర్ట్ ఉంది. వెంటనే ఈ నియమ, నిబంధనలను అనుసరించి 231 మండలాలను ప్రకటించి, దానిమీద రెవిన్యూ డిపార్ట్‌మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వాళ్లు పంటల మీద సర్వే జరిపి, ఎంత మేరకు, ఎంతమంది రైతులకు పంట నష్టం కలిగిందని అంచనా వేయడం జరిగింది. 21,77,819 మంది రైతులకు గాను, 13,52,531 హెక్టార్లలో వివిధ రకాల పంటలు నష్టపోయాయి. దీనికోసం రూ.989.58కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని నేను, ఉప ముఖ్యమంత్రిగారు, ఎల్.పిగారు కలిసి ఢిల్లీకి పోయి రావడం, తర్వాత నేను మళ్లీ వెళ్లి కేంద్రాన్ని అడగడం జరిగింది. మేము రూ.3,064కోట్లకు అడిగితే వారు మాట ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు కంటే ఎక్కువ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నేను శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు హార్టికల్చర్ యూనివర్సిటీస్ శంఖుస్థాపనకు వచ్చే రోజు నేను వాళ్లను రిసీవ్ చేసుకోవడానికి వెళ్లడం జరిగింది. ఆ పెద్దాయన కారులో

نہیں، آپ کو زیادہ دیں گے منسٹر صاحب۔ اس سے پہلے کسی نے بھی نہ دیا ہوگا، اتنا دوں گا۔

కాని చివరికి రెండుసార్లు వెళ్లినప్పటికి కూడా రూ.791 కోట్లు మాత్రమే ప్రకటించారు.

కాని విడుదల చేసింది మాత్రం రూ.56కోట్లు. నిన్న రామచంద్రరావు గారు ఒక మాట అన్నారు. ఈ కరవుకు ప్రభుత్వ బాధ్యత కారణం కాదని చక్కటి మాట చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రూ.791కోట్లలో, ఇన్‌పుట్ సబ్సిడి కొరకు రూ.702కోట్లు, త్రాగునీటికోసం గ్రామీణ ప్రాంతాలలో రూ.72కోట్లు, పట్టణ ప్రాంతాలలో రూ.9.21కోట్లు, మెట్రో వాటర్‌కి రూ.6.43కోట్లు మొత్తం రూ.791కోట్లు. అయినప్పటికి ఈ నిధులు వస్తాయా? రాదా? అని ఎదురుచూడకుండా, ఆల్ రెడీ డ్రింకింగ్ వాటర్ ప్రభుత్వం విడుదల చేసింది. తమ్ముడు రాజగోపాల్‌రెడ్డిగారికి తెలువనిది కాదు, ఏ ప్రభుత్వం కూడా ప్రకృతి వైపరీత్యాలకు నష్ట పరిహారం ఇవ్వదు.

రాబోయే పంటను వేసుకోవడానికి ఇన్‌పుట్ సబ్సిడి పెట్టుబడి క్రింద ఇస్తుంది. రేపు వచ్చే 'మే' మాసంలో ఖరీఫ్ కంటే ముందే కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా, ఇవ్వకపోయినా, ఆలస్యంగా ఇచ్చినా రాష్ట్రప్రభుత్వం రూ.989కోట్లు ఇవ్వాలని లెక్క కట్టిందో, ఆ మొత్తం డబ్బులు రైతులకు చెల్లిస్తామని చెప్పి, మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

ఖచ్చితంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ముందే పిలిపించి, మాకు, అధికారులకు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా, ఇవ్వకపోయినా, ఆలస్యంగా ఇచ్చినా ఖరీఫ్ 2016 కంటే ముందు ఒక రూపాయి కూడా మిగలకుండా వారికందరికి ఖాతాలో జమ చేస్తామని, మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎల్‌ఓపిగారిది, నాది ఒకటే జిల్లా. నిన్న వారు మాట్లాడటం జరిగింది. నేను మొన్న సింగూరులో మిషన్ భగీరథ కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందో చూడడానికి వెళ్లడం జరిగింది. అక్కడ నీళ్లు లేక ఫుట్‌బాల్ ఆడుతున్నారు అధ్యక్షా. దానికి కారణం మంజీర నది మీద నిజాం సాగర్ ప్రాజెక్టు కట్టి, దానిమీద హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ కొరకు సింగూరు ప్రాజెక్టు కట్టారు. అంతటితో ఆగకుండా మహారాష్ట్ర, కర్ణాటకలో ఇదే మంజీర నదిపైన చిన్నవి, పెద్దవి బ్యారేజిలు కలిపి మొత్తం 47 ప్రాజెక్టులు కట్టడం జరిగింది. ఆనాడు ఎవరం ఆపలేదు. మహారాష్ట్ర, కర్ణాటక వాళ్లు ఇష్టం వచ్చినట్లు బ్యారేజిలు కట్టుకుంటూ పోయారు. ఇవ్వాళ నిజాం సాగర్ సింగూరులో ఫుట్‌బాల్ ఆడుకోవడానికి కారణం పైన అసలు డబ్బెంతో తెలుపక పోవడం వల్ల, వాళ్లు ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టారు. ఒక వారం రోజులు ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి వర్షం పడితే గాని, నిజాం సాగర్‌లో నీళ్లు నిండే పరిస్థితి లేదు.

ఎల్‌ఓపిగారు రబీ పంటలు దెబ్బతిన్నాయని చెప్పడం జరిగింది. రబీ పంట 12,53,290 ఎకరాలకు విస్తీర్ణంలో టార్గెట్ ఉంటే, 7,10,720 ఎకరాలలో రబీ పంట వేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలో 23,104 ఎకరాలు సాధారణంగా ఉంది. మిగతా 79 ఎకరాలలో నిజామబాద్, కరీంనగర్, మెదక్ సాధారణంగా ఉంది. మహబూబ్‌నగర్‌లో మొక్కజొన్న పంట కొంత దెబ్బ తిన్నది. నల్గొండలో 6,674 ఎకరాలు దెబ్బ తిన్నది out of 90,000 acres. వరంగల్, ఖమ్మం జిల్లాలో పంటలు సాధారణంగా ఉన్నాయి. ఆదిలాబాద్‌లో సంతృప్తిగా పంట ఉంది. రబీ పంట కూడా మూలాధారం ఉన్న వాళ్లు వేసుకున్నారు. కాబట్టి అక్కడ నష్టశాతం లేదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, కొన్ని జిల్లాలలో పంటలు సాధారణంగా ఉన్నాయని అన్నారు. మీ జిల్లా నా జిల్లా ఒక్కటే. మాచారెడ్డిలోని నా సొంత గ్రామంలో నేను 3 ఎకరాల వరి పంట వేస్తే, బోర్లలో నీరు లేనందువల్ల పూర్తిగా ఎండిపోయింది. అది రబీ క్రిందనే వస్తుంది. నిజామబాద్, రామాయంపేట్ వైపు పోతుంటే నేషనల్ హైవే పక్కనే ఉంది. 2 ½ ఎకరాల విస్తీర్ణంలో వరి వేసి, దాంట్లో 1 ½ ఎకరం నిలిపి వేసి, మిగిలిన ఒక ఎకరంలో మామిడి తోటైనా వేసి ఉన్న కొద్దిపాటి బోర్ల నీళ్లతో కాపాడుకుంటున్నాను.

వీరేమో ఆ జిల్లాలు సాధారణంగా ఉన్నాయని చెబుతున్నారు. నాకున్న సమాచారం ప్రకారం 51 శాతం నాటిన విత్తనాలకు సంబంధించి, ఇప్పుడొచ్చే ఏప్రిల్, మే నెలలో పంట చేతికి రాదు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, రైతులకు కూడా తెలుసు ఈ సంవత్సరం బోర్లలో నీళ్లు అయిపోతాయని అందువల్ల రెండు ఎకరాలు ఉన్నవాళ్లు ఒక్క ఎకరం, నాలుగు ఎకరాలు ఉన్న వాళ్లు రెండు ఎకరాలు ముందుచూపుతోటి మొత్తం విస్తీర్ణంలో తక్కువగా పంటలు వేసుకుంటున్నారు. ఆ విధంగా 12 లక్షల ఎకరాలకు 7 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు వేసుకుంటున్నారు. నాలుగు ఎకరాలు కూడా వేసుకున్న వారున్నారు. రెండు ఎకరాలకు పరిమితమైన వారికి నష్టం లేదు. ఎక్కువ విస్తీర్ణంలో పంట వేసుకున్న వారు నష్ట పోవచ్చు. మా సోదరి ఆకుల లలితగారు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ గురించి అడగడం జరిగింది. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా వచ్చే మే మాసంలోనే విడుదల చేస్తాము. గతంలో 2009 నుండి 2014 సంవత్సరం వరకు తెలంగాణ వ్యాప్తంగా వడగళ్ల వాన పడి, 13లక్షల ఎకరాలలోని పంటకు నష్టం వాటిల్లితే, 5 సంవత్సరాల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు.

టిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2014 నుండి 15 సంవత్సరం వరకు 12,00,064 మంది రైతులకు రూ.480కోట్లు విడుదల చేసి, వారికి ఖాతాలలో వేయడం జరిగింది. ఆ నాడు కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వంలో రఘువీరా రెడ్డిగారు అగ్రికల్చర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు అడగటానికి పోయినప్పుడు... ఏమండి! మీరు అనంతపురం, కడపకు రూ.850కోట్లు తీసుకెళ్లారు, తెలంగాణకు ఎందుకు

ఇస్తలేరని అడిగితే, నాకు తెలువదు ముఖ్యమంత్రిగారిని అడగమన్నాడు. ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లినప్పుడు వారి అపాయింట్‌మెంట్ తీసుకున్నా లోపలికి రానివ్వలేదు. అప్పుడు బయట గేటు దగ్గర కూర్చున్నాం. ఆ సమయంలో హరీష్‌రావుగారు, గంపా గోవర్ధన్‌గారు తలుపు దగ్గర కూర్చొని ఉంటే, వారి తొడల మీద కాలు పెట్టి తొక్కుకుంటూ వెళ్లిపోయాడు.

కేసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ పాత బకాయిలన్నీ విడుదల చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ 2015 సంవత్సరం వడగళ్లవాన చివరి వరకు కూడా ఒక్క రూపాయి బాకీ లేకుండా మొత్తం రూ.480కోట్లు కలుపుకొని, రూ.644కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద విడుదల చేయడం జరిగింది. ఒకటి ఇన్‌పుట్ సబ్సిడీ అయితే, రెండవది రాబోయే రోజులలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి, ఎక్కువ పంట పండించే విధంగా ప్రోత్సహించి, రైతులకు ప్రతి సంవత్సరం రూ.300కోట్ల నుండి రూ.400కోట్ల వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు పెట్టడం జరుగుతుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే, నిధులే కాకుండా 2016-17 సంవత్సరానికి మరొక రూ.1000కోట్లు నాబార్డ్ క్రింద లోన్ తీసుకొని, రైతులకు సబ్సిడి మీద డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చి, కరవు నివారణ చర్యలు చేపడతాం. మొత్తం రూ.1,300కోట్లు ఈ డ్రిప్, స్ప్రింక్లర్ల కోసం ఖర్చు పెట్టడం జరుగుతుంది.

1.30 ము. అలాగే కొందరు గౌరవ సభ్యులు అడిగినట్లు NREGS పథకం క్రింద అదనంగా యాభై రోజుల పనిదినాలను పెంచడం జరిగింది. బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాల క్రింద రూ.165.74 కోట్లు ఇవ్వడం జరిగింది. ఆ డబ్బును పావలా వడ్డీ క్రింద ప్రభుత్వం బ్యాంకుల నుండి తీసుకుని, మొన్ననే వారికి రూ.100 కోట్లు చెల్లించడం జరిగింది. మార్చి నెల చివరినాటికి మిగిలిన రూ.65 కోట్లను కూడా సర్దుబాటు చేయడం జరుగుతుంది. కరవు నివారణ చర్యల్లో భాగంగా స్త్రీ నిధి పథకం క్రింద డ్వాక్రా మహిళలకు రూ. 50,000 ఇచ్చి, గేదెలు కొనుగోలు చేసే విధంగా అవకాశం కల్పించడం జరిగింది. ఒక ఆడబిడ్డకు రెండు గేదెల చొప్పున, మొత్తం రూ. 150 కోట్లు విడుదల చేసి, 12,000 మంది ఆడబిడ్డలకు సహాయం అందించడం జరిగింది.

ఇటీవల నిజామాబాద్ జిల్లా ఎడిషన్‌లో ఒక పేపర్ ఆర్టికల్ వచ్చింది. "అందిన ఋణం, అతివల బలం" అనే పేరు మీద ఈ పథకం గురించి రాయడం జరిగింది. ఎక్కడైతే స్త్రీ నిధి ద్వారా మహిళలకు గేదెలు ఇచ్చారో, వారు పత్రికాముఖంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సంవత్సరం కరవు ఉంది సార్, మేము వలసపోయే పరిస్థితి రాలేదు. పైగా మేము మా పిల్లల పెళ్లిళ్లు కూడా చేసాము. ప్రభుత్వం ఇచ్చిన నాలుగు రూపాయల ఇన్సెంటివ్ వల్ల , గేదెల పాలు అమ్ముకుని, మేము హాయిగా బతుకుతున్నామని వాళ్లు చెప్పారు. నాలుగు రూపాయల ఇన్సెంటివ్ కూడా ఈ సంవత్సరం నుండి రైతులకు అందజేయడం జరుగుతున్నది.

(అంతరాయం)

రైతులు చనిపోవడం అన్నది బాధాకరమే. భారతదేశం అంతటా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అది ఎవరూ హర్షించరు. During combined State from 1998 to 1-6-2014 కాంగ్రెస్ మరియు టిడిపి ప్రభుత్వాల హయాంలో 7,304 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఆనాడు ఎంక్వైరీ చేసి, ఎంతమంది నష్టపరిహారానికి అర్హులు అన్నది లెక్కవేశారు. ఆ లెక్కలో తేలింది ఏమిటంటే 3,900 మంది మాత్రమే అర్హులుగా ప్రకటించారు.

మహారాష్ట్రలో 2001-2012 మధ్య కాలంలో 8,831 మంది రైతులు, కర్నాటకలో 2003-2015 మధ్య కాలంలో 3,180 మంది రైతులు చనిపోయారు. ఆత్మహత్యలు చాలా బాధాకరమే. నిన్న సోదరీమణి లలితగారు ఎంతమంది రైతులకు Ex-gratia ఇచ్చారని అడిగారు. Three-Men Committee Enquiry చేసిన తరువాత, No. of cases found genuine = 462, No. of cases ex-gratia relief paid = 402,

ఒక్కొక్కరికి కొత్త జి.ఓ. ప్రకారం రూ.1.50లక్షలు కాకుండా, రూ.6.00 లక్షల చొప్పున ఇవ్వడం జరిగింది. ఖమ్మం జిల్లాలో 16 cases are under process for payment.

31 cases are rejected. Godown construction గురించి కూడా సోదరీమణి కొన్ని సలహాలు చెప్పారు. ఇంతవరకు రాష్ట్రంలో 4,50,000 M.Tons capacity గల గోడౌన్లు ఉంటే, రైతుల యొక్క పంటను దాచుకోవడానికి గాని, ఎరువులను భద్రపరచుకోవడానికి గాని, మరొక 330 గోడౌన్లు 17,50,000 M.Tons. capacityతో నిర్మాణం చేపట్టాము. మొత్తం కలుపుకుంటే 22,00,000 M.Tons capacity.

ఋణ మాఫీ గురించి కూడా సభ్యులు ప్రస్తావించారు. నేను క్యాబినెట్ సబ్‌కమిటీ ఛైర్మన్‌గా, ఈటల రాజేందర్‌గారు, హరీష్ రావుగారు సమావేశమై, బ్యాంకర్లను పిలిపించాము. రిజర్వు బ్యాంకు ఒప్పుకోలేదు కాబట్టి, మేము రైతులకు నేరుగా చెక్కులు ఇవ్వదలచుకున్నాము. నాలుగు వాయిదాల్లో, post-dated cheques ఇస్తామని వారికి చెప్పాము.

అప్పుడు బ్యాంకర్స్ ఏమన్నారంటే, ఆ విధంగా మీరు ఇచ్చినట్లయితే రైతుకు, బ్యాంకుకు సంబంధం తెగిపోతుంది, మీరు ఇచ్చే 25 శాతం మాకు ఇవ్వండి, మేము వారికి తిరిగి ఋణాలు ఇస్తామని చెప్పారు. వారు ఇంకోటి కూడా చెప్పారు. వడ్డీతో కలిపి, నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్సు ఫిక్స్ చేస్తామని ప్రభుత్వంతో చెప్పారు. దానికి మేము ఒప్పుకున్నాము. అది రూ.70,500 అవుతుంది. మీరు రైతులను రుణం గురించి అడగవద్దు, వడ్డీతో సహా మేమే కడతాము అని మేము వారికి చెప్పాము. రైతు జోలికి పోవద్దని చాలా స్పష్టంగా చెప్పాము. వాళ్లు అందుకు ఒప్పుకున్నారు. ఆ విధంగా ఇప్పటికి మూడు వాయిదాలు చెల్లించడం కూడా జరిగింది.

అయినప్పటికీ సభ్యులు అడుగుతున్నారు కాబట్టి నేను వివరంగా చెప్పదలచుకున్నాను.

ఉదాహరణకు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు ఎల్‌ఓపి గారికి కొంత మొత్తం బాకీ ఉన్నారనుకుందాం. అప్పుడు నేను మన ఎల్‌ఓపి గారికి చెప్పాను, బాకీ విషయం వారిని అడగకండి, వడ్డీతో సహా ఆ డబ్బు చెల్లించే బాధ్యత నాది అని. ఒక అగ్రిమెంటు కూడా చేసాను.

అప్పుడు సుధాకర్ రెడ్డిగారికి ఆ బాకీతో సంబంధం లేదు. ఎల్‌ఓపి గారు నన్ను అడగాలి. రైతుల ఋణాల విషయంలో కూడా సరిగ్గా ఇదే పరిస్థితి. ప్రభుత్వం పూచీ తీసుకున్నప్పటికీ, కొంత మంది బ్యాంకర్సు రైతులను అడుగుతున్నారు బాకీ గురించి. అప్పుడు మేము ఒక మీటింగు పెట్టి, బ్యాంకర్సును గట్టిగా మందలించాము. మీరు వడ్డీతో సహా నాలుగు వాయిదాలు చేశారు, మేము దానిని నిజాయితీగా కడుతున్నాము కదా, రైతులను ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించి, వారిని ఋణ విముక్తులను చేయమని చెప్పాము.

అధ్యక్షా, ఖరీఫ్‌కు గాను 2015లో రూ.12,938 కోట్లు ఇవ్వడం జరిగింది. రబీకి రూ.4,608 కోట్లు రిలీజ్ చేసాము. ఖరీఫ్‌కు రూ.18,000 కోట్లు, రబీకి రూ.9,000 కోట్లు టార్గెట్ పెట్టాము.

Total No.of farmers.. 3,18,000

Amount released Rs.17,500 crores.

కొన్ని చోట్ల వడ్డీ తీసుకోవద్దని చెప్పినా, బ్యాంకర్సు తీసుకున్నారు. ఆ డబ్బును మళ్లీ వాపసు ఇప్పించడం కూడా జరిగింది. బడ్జెట్‌లో మేము వడ్డీ కొరకు రూ.200 కోట్లు కేటాయించడం కూడా జరిగింది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, MRO levelలో monitoring mechanism ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ప్రాక్టికల్‌గా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీరు చెప్పినట్లు ఖచ్చితంగా అమలు జరిగితే సంతోషమే. కాని కావడం లేదు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పినట్లు మా అగ్రికల్చరల్ ఆఫీసర్స్‌కి ఆదేశాలు ఇచ్చాము. ఈ ఖరీఫ్‌లో MRO & Agricultural Officer దగ్గర ఉండి, రైతులకు ఇబ్బంది లేకుండా బ్యాంకులనుండి ఋణం ఇప్పించే విధంగా ఏర్పాటు చేశాము.

ఇదే సందర్భంలో ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. వ్యవసాయ శాఖలో సిబ్బంది కొరత ఉంది. రెండువేల మంది AEOs అవసరముండగా, ప్రస్తుతం 1,112 మంది మాత్రమే ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు వెయ్యి పోస్టులకు శాంక్షన్ ఇచ్చారు. ఇంటర్వ్యూలు జరిగాయి. కోర్టు కేసు వల్ల పెండింగ్‌లో ఉన్నది. త్వరలోనే ఖాళీలు భర్తీ అవుతాయి.

A.O. పోస్టులలో కూడా కొన్ని ఖాళీలున్నాయి. వాటిని కూడా భర్తీ చేస్తున్నాము. వెటర్నరీ అసిస్టెంటు పోస్టులు 482 ఖాళీగా ఉన్నాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ 279 ఖాళీ ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు పై రెండు కెటగిరీలకు మొన్ననే ఆమోదం తెలిపారు. త్వరలో వాటిని భర్తీ చేయడం జరుగుతుంది.

హార్టికల్చర్‌లో కూడా ఒక నియోజక వర్గానికి ఒక Horticulture Officer, ప్రతి మండలానికి Horticuture Extension Officer. వాటి భర్తీ కొరకు కూడా మన ముఖ్యమంత్రి గారు మొన్న కేబినెట్ మీటింగ్‌లో తమ ఆమోదం తెలిపారు. త్వరలో ఖాళీలు భర్తీ చేస్తాము.

ఇక రిలీఫ్ మెజర్స్ విషయానికి వస్తే, 70 శాతం సబ్సిడీ పైన 1,800 M.Tons. fodder seedను 3,60,000 మంది రైతులకు, తొంభై వేల ఎకరాల్లో ఈ విత్తనం వేసుకోవడానికి ఇవ్వడం జరిగింది. దాదాపు మూడున్నర లక్షల M.Tons. గడ్డి తయారయ్యే అవకాశముంది. 50 శాతం సబ్సిడీ పైన గడ్డినరికే మిషన్లు 2,100 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.

పశువులు నీళ్లు తాగడానికి ఇప్పుడు పదివేల తొట్లు ఉన్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మరికొన్ని తొట్లు పంపిణీ చేయడానికి ఆదేశాలు ఇచ్చాము. ఈ విధంగా అనేక రిలీఫ్ మెషర్స్ చేపడుతూ, రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలు అందజేయడం జరుగుతున్నది. Seed Village Programme క్రింద ఈ సంవత్సరం దాదాపు 46,000 మంది రైతులకు foundation seed పంపిణీ చేసి, వారి ద్వారా మంచి సీడ్ తయారుచేయించి, buy back agreement కూడా చేసుకుని, రైతుకు ప్రోత్సాహం అందించాము. ఈ విధంగా అనేక రకాలుగా కరవు నివారణ చర్యలు చేపడుతూ, కరవు మండలాల ప్రకటనకు పేర్కొన్న నిబంధనలు పాటిస్తూ, మంచినీటి సమస్యను ఎదుర్కొంటూ, ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది.

ఇన్స్యూరెన్స్ విషయంలో మనం రెండు సభల్లోనూ ఏకగ్రీవ తీర్మానం చేసి, గత సంవత్సరం మార్చిలో కేంద్రానికి అందజేయడం జరిగింది. గ్రామం మరియు మండలం యూనిట్ అనే పద్ధతి కాకుండా, రైతును యూనిట్‌గా తీసుకోవాలని కోరడం జరిగింది. మొన్న సిక్కింలో వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం జరిగితే నేను హాజరు కావడం జరిగింది. ప్రధాన మంత్రిగారు కూడా ఆ సభకి హాజరైనారు. మా తెలంగాణ జిల్లాలకు వడగళ్ల వాన నష్టం ఎక్కువగా ఉంటుంది, వ్యక్తిగతంగా రైతును యూనిట్‌గా తీసుకోవలసిన అవసరం ఉందని నేను అక్కడ చెప్పడం జరిగింది. వారు దాన్ని పరిశీలిస్తున్నారు. వడగళ్ల వాన వలన నష్టపోయిన రైతులకు వ్యక్తిగతంగా నష్టపరిహారం అందే అవకాశం ఉందని నేను మనవి చేస్తున్నాను.

రైతు సంక్షేమం కొరకు ఎంత డబ్బయినా వెనుకకు పోయేది లేదని ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో కూడా ఎలాంటి అనుమానం అవసరం లేదు. మిషన్ కాకతీయ గురించి సభ్యులు మాట్లాడారు. నేను కూడా ఒక ఇంజనీర్‌నే. కాంగ్రెస్ హయాంలో చెరువుల మరమ్మతు కొరకు, తూము చెడిపోయింది, అలుగు తెగిపోయింది, కాలువ బాగాలేదు ఇటువంటి చిన్నచిన్న పనుల కొరకు సి.ఇ.గారి చుట్టూ, మంత్రిగారి చుట్టూ, కాలి నొప్పిని కూడా లెక్కచేయకుండా, కొన్ని వందల సార్లు తిరిగాను. ఐదు లక్షలు, పది లక్షలు, మండలానికి రెండు చెరువులు అతి కష్టం మీద శాంక్షన్ చేసేవారు.

కానీ, ఈ రోజున పార్టీల పక్షపాతం లేకుండా, ప్రతి మండలంలో, ప్రతి నియోజకవర్గంలో మిషన్‌కాకతీయ పథకం క్రింద 9600 చెరువుల పునరుద్ధరణకు డబ్బులు మంజూరు అయినాయి. అందులో నుండి 8100 చెరువుల పనులు మొదలైనాయి. వాటిలో కూడా 6900 చెరువుల పనులు పూర్తి కావడం కూడా జరిగింది. మార్చి చివరి నాటికి అన్ని పనులు పూర్తవుతాయి. మిషన్‌కాకతీయ పథకంలో భాగంగా, నా నియోజక వర్గంలో అరవై ఐదు చెరువుల కొరకు రూ.35 కోట్ల నిధులు మంజూరు అయినాయి. ఒక్క నిజామాబాద్ జిల్లాకు రూ.270 కోట్లు విడుదలైనాయి. మొత్తం రాష్ట్రానికి రూ.2500 కోట్లు శాంక్షన్ చేయబడ్డాయి.

త్వరలో మిషన్ కాకతీయ -II మొదలు కాబోతున్నది. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని ప్రశంసిస్తున్నారు.

అన్నం తింటుంటే, ఒకటి, రెండు మెతుకులు క్రింద పడకుండా ఉండవు. ఆ ఒక్క మెతుకుని పట్టుకుని కింద పడ్డది అంటే ఎలా? Mission Kakatiya is the best programme అని దేశ విదేశాల వారు మెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం ఎక్కడా కూడా రాజీ పడడం లేదు. మంచినీటి సమస్యగాని, పశుగ్రాసం గాని, రిలీఫ్ వర్క్స్ గాని, input subsidy గాని, ఇలా అనేక కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకు పోతున్నది.

మాన్‌శాంటో విత్తనాల కంపెనీ గురించి అధ్యక్షా, ఇన్ని రోజులనుండి వారి కోరలు ఎవరూ పీకలేకపోయారు. రూ.930 Market rate ఉంటే, వారు రూ.1080 వసూలు చేశారు. గత సంవత్సరం రూ.180 ఉన్న రాయితీని రూ.50కి తగ్గించాము. అప్పుడే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రిగారికి కూడా చెప్పాము, సబ్సిడీ పెంచవద్దని. వారు కూడా పెంచలేదు.

ఈ రోజు కేంద్ర ప్రభుత్వం, మన తెలంగాణ ప్రభుత్వం యాభై రూపాయలు మాత్రమే సబ్సిడీగా ఇవ్వాలని ఏ నిర్ణయమైతే తీసుకుందో, దానిని వారు కూడా అనుసరిస్తూ, నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే సబ్సిడీ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారు.

(అంతరాయం )

నేను కూడా కంపెనీ వాళ్లని పిలిచి మాట్లాడాను. రైతుకు మీరు ఇచ్చిన విత్తనం వల్ల నష్టం జరిగినట్లయితే, అతనికి నష్టపరిహారం మీరే ఇవ్వాలని చెప్పాము. అందుకు వారు ఒప్పుకున్నారు. ఒకవేళ ఇవ్వకపోతే నిబంధనల ప్రకారంగా వారిమీద చర్య తీసుకుంటాము.

కాబట్టి ఈ రోజు ఈ కార్యక్రమాలన్నీ కూడా అమలు చేస్తూ, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెనువెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

1.50 ని. శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: 231 మండలాలకు రెయిన్‌ఫాల్ గురించి మేము ఏం లెక్కలు అడిగి నామో వాటి సమాధానాలు మాకు సంతృప్తికరంగా లేవు. 438 మండలాలలో కరువు ఉంది. ఖమ్మం, ఆదిలాబాద్‌లో కరువు లేదు. ఏదో రెండు మండలాలలో, జిల్లాల వారీగా చూస్తే ఎక్కువ కనిపిస్తుంది కాని అది పద్ధతి కాదు.

(అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి: 231 మండలాలు ప్రకటించడం జరిగింది. 9 మంది సభ్యులతో కూడిన ఒక కమిటీని వేశాము. అటువంటి ప్రకటించని మండలాలు ఉంటే ఆ కమిటీ దృష్టికి తీసుకొని వెళతాం. కమిటీ విచారణ జరిపి నిజంగానే కరువు ఉంటే దానిని పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: నేను మొదటి నుండి అడుగుతున్నాను. మీరు ఇప్పుడు చెబుతున్నారు. 438 మండలాలలో కనీ,వినీ ఎరుగని రీతిలో త్రాగునీరుకి, పశువులకు, శ్రామికులకు కరువు ఉందని, ప్రతి వస్తువు దెబ్బ తిన్నది. 12 లక్షల హెక్టారుల నుండి 7 లక్షల హెక్టార్లకు పంట ఉందని, దానిలో 49% నార్మల్ అంటున్నారు మా లెక్కకు నార్మల్ కాదు. 51% కరువు క్రింద నష్టం జరిగింది. అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా చెప్పింది. ఎందుకంటే తెలంగాణలో 70% ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడ్డారు.

వ్యవసాయం, త్రాగునీరు, పశువుల గురించి ఒక సీనియర్ IAS ఆఫీసర్‌ను, ఒక నోడల్ ఆఫీసర్‌ను, అలాగే ప్రతి జిల్లాకి ఒక సీనియర్ అధికారిని నియమించి పర్యవేక్షణ జరిపించి, వ్యవసాయ రంగాన్ని అత్యవసర సర్వీసుగా ప్రకటిస్తే అక్కడ ఉన్నటువంటి పరిస్థితులలో మార్పులు వస్తాయని మేము చెబుతుంటే ప్రభుత్వం ఆ విషయంలో ఏం మాట్లాడకుండా మిన్నకుండా ఉండిపోయింది. 231 మండలాలలో తప్ప కరువు లేదని ఎలా ప్రకటిస్తారు? దానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ వాకౌట్ చేస్తుంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చెయ్యడం జరిగింది.)

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب! اس میں ایک اور چیز add کرنا تھا جو خاص طور پر urban areas میں ہے۔ اس سے پہلے بھی GHMC limits میں rain harvesting pits کے لئے بہت promote کیا گیا تھا، کافی جگہوں پر rain harvesting pits بھی بنائے گئے تھے۔ اس لئے کہ شہر میں یہ ہے کہ storm water drains رہتے ہیں، جتنا rainfall ہوتا ہے اس کا سارا پانی rain water drains کے ذریعہ چلا جاتا ہے۔ Ground water table کو improve کرنا ہو تو آپ کو جگہ جگہ rain harvesting pits بنانا ہے اور نہ صرف بنانا ہے بلکہ اس کو maintain بھی کرنا ہے۔ کئی جگہ پر پچھلی بار بنے تھے مگر وہ ختم ہو گئے۔ اور دوسری چیز صاحب! بتایا situation ہے، 231 mandals بول رہے ہیں، اور ریاستی حکومت کام آگے کرنے کے لئے جو بھی بجٹ کے details دئے، میں اس کی تفصیل میں نہیں جا رہا ہوں، صرف اتنا بولنا چاہ رہا ہوں کہ آپ کو اس situation سے overcome کرنے کے لئے سی ایم صاحب نے ابھی اس بجٹ میں special fund لگایا، more than 4,000 crores، یہ بہت اچھا کام ہے صاحب۔ اس میں سے کچھ فنڈس allocate کرکے کسانوں کو کچھ راحت دی جا سکتی ہے، اور مرکزی حکومت سے ہم بول رہے تھے کہ 3,000 کروڑ ہماری ریاست کی طرف سے مطالبہ تھا، لیکن 791 کی approve کیا، at least مجھے تو کیسے بھی ریاست کو آنا بول کر اپنی طرف سے ایک resolution کرنا صاحب، unanimous دونوں Houses سے کر کے ایک reminder کی طرح ادھر بھیجے تو وہ funds جلد سے جلد release ہوئے تو کسانوں کو تھوڑی راحت مل سکتی صاحب۔ Thank you so much.

శ్రీ యన్.రామచంద్రరావు: రెండు విషయాలలో స్పష్టత కావాలి. మొదటిది కేంద్రప్రభుత్వం నుండి నిధులు తక్కువ వచ్చాయి అంటున్నారు. 2014-15 కి సంబంధించి కేంద్రం నుండి రూ.791 కోట్లు మంజూరు చెయ్యడం జరిగింది. కరువు విషయంలో రాజకీయం చేయకుండా దాని విషయంలో అందరం కలిసి మాట్లాడుకుంటే మంచిది. త్రాగునీరు, వర్షాల గురించి అక్కడ ఉన్న ప్రజలను చైతన్యవంతులను చేసే విషయంలో చర్యలు తీసుకోవాలి. మా యొక్క ఆలోచన ఏమంటే కరువు పరిస్థితులను తెలుసుకొని, ఈ పరిస్థితిని అదుపులో పెట్టుకొని దాని మీద ఇంకా సహాయచర్యలు తీసుకోవచ్చని భావిస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి కార్యక్రమాలలో ఈ కరవు నివారణ చర్యలను చేపట్టింది. కాంగ్రెస్ హాయంలో త్రాగునీటికి, ఇన్‌పుట్ సబ్సిడీ ఏ విధంగా ఇచ్చారో చెప్పారు. ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం. రైతుల యొక్క అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నది. కరవు నివారణ చర్యలు మంచినీటి సమస్య, ఇన్‌పుట్ సమస్యలు ఉన్నాయి. ఆ డబ్బు రాకముందే మాకు ఆదేశాలు వచ్చాయి. ఎట్టి పరిస్థితిలోను వర్షాకాలం రాకమునుపే, మొదటిపంట ఖరీఫ్ పంట వేసుకునే మునుపే, నష్టపోయిన రైతాంగం అందరికి సబ్సిడీ ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశాలు ఇచ్చారు. ఈ రోజు వాళ్లు చెయ్యలేని పని మేము చేశాము. వచ్చిన 22 నెలలలో మంచినీటి సమస్య, త్రాగునీటి సమస్య, కరెంటు సమస్య, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాము. దేశంలోనే అత్యున్నతమైన ప్రభుత్వం టి.ఆర్.యస్ ప్రభుత్వం. ఇంకా మును ముందు కూడా చాలా కార్యక్రమాలు చేస్తుందని ఆశిస్తున్నాం.

MR. DEPUTY CHAIRMAN: Now, the House is adjourned to meet again on Sunday, the 27th March, 2016 at 10.00 a.m.

(Then the House is adjourned at 1.59 P.M. to meet again at 10 A.M. on Sunday, 27th March, 2016)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**